Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 40 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్,గురువారం 06-02-2025 పేజీలు : 12 వెల : 2/-

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. రిపోర్టర్లుగా అపాయింట్మెంట్ అయిన తర్వాత వారికి లైన్ అకౌంట్ కూడా ఇవ్వబడును. సంప్రదించవలసిన

ఫోన్ నెంబర్ : 9959479375

- షోకాజ్ నోటీసులు జారీ చేయడంపై తీవ్రంగా స్పందించిన మల్లన్న
- కాంగ్రెస్ బీసీల పార్టీ, మా పార్టీని వాడుకొని మీరు పెత్తనం చేస్తారా? అని నిలదీత
- బీసీలకు అన్యాయం జరిగితే సహించేది లేదని హెచ్చరిక

## నోటీసులివ్వడానికి మీరెవరు, మీ అయ్య జాగీరా?: కాంగ్రెస్ నాయకులకు తీన్మార్ మల్లన్న హెచ్చరిక



హైదరాబాద్: "నాకు నోటీసులు ఇవ్వడానికి మీరెవరు, కాంగ్రెస్ పార్టీ మీ అయ్య జాగీరా?" అని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కాంగ్రెస్ నాయకులను హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం తనకు షోకాజ్ నోటీసులు జారీ చేయడంపై ఆయన తీవ్రంగా స్పందించారు. రాహుల్ గాంధీ ఆశయాలతో కాంగ్రెస్ పార్టీని పది కాలాల పాటు కాపాడాలనుకునే వారికి తమతో ఎలాంటి ఇబ్బంది లేదని ఆయన స్పష్టం చేశారు. "నాకు నోటీసులు ఇవ్వడానికి మీ అయ్య జాగీరా? కాంగ్రెస్ పార్టీ బీసీల పార్టీ" అని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ బీసీలదని ఆయన పేర్కొన్నారు. "మా పార్టీని వాడుకొని మీరు పెత్తనం చేస్తారా? ఈ దమ్కీలు, బెదిరింపులు చెల్లవు" అన్నారు. ఇలా చేస్తే

మిగతా 2లో



## 2 తీన్మార్ మల్లన్న మా పార్టీనా, కాదా నిర్ణయించుకోవాలి: సీతక్క ఆగ్రహం

- తీన్మార్ మల్లన్న గెలుపు కోసం చాలా కష్టపడ్డామన్న సీతక్క
- పార్టీలో ఉన్నప్పుడు పార్టీ లైన్‌లో మాట్లాడాలని సూచన
- కుల గణన నివేదికకు నిప్పు పెట్టడం దారుణమన్న మంత్రి

**ఢిల్లీ :** ఢిల్లీలో కేజ్రీవాల్ హ్యాట్రిక్ కొడతారా? లేక పాతికేళ్ల కరువును అధిగమించి బీజేపీ విజయదుందుభి మోగిస్తుందా? దేశమంతా ఆసక్తి రేపుతున్న ఢిల్లీ దంగల్‌లో అత్యంత కీలకఘట్టం మొదలైంది. 70 అసెంబ్లీ సీట్లు ఉన్న ఢిల్లీలో పోలింగ్ ప్రారంభమైంది. ఈ ఎన్నికల్లో ఈసారి దాదాపు కోటి 50 లక్షల మంది ఈసారి తమ ఓటు హక్కును వినియోగించుకోబోతున్నారు. ఢిల్లీలో కేజ్రీవాల్ హ్యాట్రిక్ కొడతారా? లేక పాతికేళ్ల కరువును అధిగమించి బీజేపీ విజయదుందుభి మోగిస్తుందా? దేశమంతా ఆసక్తి రేపుతున్న ఢిల్లీ దంగల్‌లో అత్యంత కీలకఘట్టం మొదలైంది.70 అసెంబ్లీ సీట్లు ఉన్న ఢిల్లీలో పోలింగ్ ప్రారంభమైంది. ప్రధానంగా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, ఆమ్ ఆద్మీ పార్టీ, కాంగ్రెస్ మధ్య త్రిముఖ పోటీ నెలకొంది.

# కేజ్రీవాల్ హ్యాట్రిక్ కొడతారా? బీజేపీకి అవకాశం ఇస్తారా?

- ఢిల్లీ ఓటర్లకు ప్రధాని మోదీ విజ్ఞప్తి
- బీజేపీ, ఆమ్ ఆద్మీ పార్టీ, కాంగ్రెస్ మధ్య త్రిముఖ పోటీ
- ఈసారి ఢిల్లీ ఎన్నికల్లో 699 మంది అభ్యర్థులు బరిలో
- దేశమంతా ఆసక్తి రేపుతున్న ఢిల్లీ దంగల్

ఎన్నికలకు పోలింగ్ ఉదయం 7 గంటలకు ప్రారంభమైంది. సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ కొనసాగనుంది. ఎన్నికల ఫలితాలను ఫిబ్రవరి 8న ప్రకటించనున్నారు. ఈసారి ఢిల్లీ ఎన్నికల్లో 699 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. అదే సమయంలో, ఢిల్లీలోని 70 అసెంబ్లీ స్థానాలకు ఒకే దశలో పోలింగ్ జరుగుతుంది. ఇందుకు గానూ 13 వేల 766 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా, 1.56 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. వాటిలో3వేలకు పోలింగ్ సెంటర్లను సమస్యాత్మకమైవనిగా గుర్తించి అక్కడ భద్రతను కట్టుదిట్టం చేశారు. డ్రోన్లు, సీసీ కెమెరాలతో నిఘాను పెంచారు. ఒకవైపు ఢిల్లీలో ఎన్నికల కోలాహలం కనిపిస్తుంటే, పొద్దున్నే పూజల సందడి కనిపిస్తోంది. బీజేపీ అభ్యర్థి పర్వేష్ వర్మ యమునా ఘాట్ దగ్గర ప్రత్యేక పూజలు చేశారు. మరోవైపు మాజీ మంత్రి మనీష్ సిసోడియా కూడా పూజలు చేశారు. కల్కాజీలోని ఒక ఆలయంలో సిసోడియా పూజలు నిర్వహించారు. ఇక, ఎన్నికల నేపథ్యంలో అయా పోలింగ్ కేంద్రాల్లో మాక్ పోలింగ్ నిర్వహించారు అధికారులు.ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని స్థానాలకు పోలింగ్ నిర్వహించడం జరగుతోంది. ఈ నేపథ్యంలోనే ప్రధాని మోదీ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో ఇలా రాశారు. ఓటర్లందరూ ఈ ప్రజాస్వామ్య ఉత్సవంలో పూర్తి ఉత్సాహంతో పాల్గొని తమ విలువైన

మిగతా 2లో





## రాష్ట్రపతి ముర్ముపై సోనియా గాంధీ వివాదాస్పద వ్యాఖ్యలు.. ప్రివిలేజ్ నోటీసులిచ్చిన బీజేపీ ఎంపీలు..

## మహా కుంభమేళాకు హాజరు కావడం దైవానుగ్రహమే



మహాకుంభ్ నగర్ : ప్రధాని నరేంద్ర మోడీ బుధవారం ప్రయాగ్ రాజ్‌లో త్రివేణి సంగమం వద్ద పుణ్య స్నానం ఆచరించారు. 'మహా కుంభమేళాకు హాజరు కావడం దైవానుగ్రహమే' అని భావిస్తున్నానని ఆయన తెలిపారు. 'భక్తితో ధ్యానంలో నిమగ్నమైనట్లు' ఆయన చెప్పారు. ప్రధాని మోడీ పుణ్య స్నానం ఆచరిస్తున్నప్పుడు చేతిలో రుద్రాక్షమాల పట్టుకున్నారు. ముదురు కాషాయ రంగు జెర్సీ ధరించిన మోడీ మంత్రోచ్చాటన చేస్తూ సూర్యునికి, గంగకు ప్రార్థనలు చేశారు. 'ప్రయాగ్‌రాజ్‌లో మహా కుంభమేళాలో పాల్గొనడం దైవానుగ్రహమే. త్రివేణి సంగమం వద్ద కోట్లాది మందిఇతర భక్తుల వలె పుణ్య స్నానం ఆచరించాను. 'భక్తితో ధ్యానంలో నిమగ్నమయ్యాను' అని మోడీ 'ఎక్స్' పోస్ట్‌లో తెలిపారు. 'గంగా మాత శాంతి, విజ్ఞత, మంచి ఆరోగ్యం, సమరస భావంతో అందరినీ ఆశీర్వదించుగాక' అని మోడీ అన్నారు.ప్రధాని మోడీ త్రివేణి సంగమం వద్దకు అరైల్ ఘాట్ నుంచి ఒక పడవలో చేరుకున్నారు. ఆయన వెంట ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఉన్నారు. మోడీ ఆ ప్రదేశానికి చేరుకునేటప్పుడు నదికి రెండు వైపుల బారులు తీరిన జనసమూహం చేతులు ఊపుతుండగా ఆయన ప్రత్యభివాదం చేశారు. పవిత్ర స్నానం ఆచరించిన తరువాత ప్రధాని మోడీ నదిపై ప్రత్యేకంగ

మిగతా 2లో




## తీన్మార్ మల్లన్నకు కాంగ్రెస్ షోకాజ్ నోటీసు

- కుల గణనపై తీన్మార్ మల్లన్న వ్యాఖ్యల నేపథ్యంలో నోటీసులు
- కుల గణన శాస్త్రీయ పద్ధతిలో జరిగిందన్న మహేశ్ కుమార్ గౌడ్
- పార్టీలో ఎవరు గీత దాటినా క్రమశిక్షణ చర్యలు ఉంటాయన్న టీపీసీసీ చీఫ్

2లో

## నోటీసులపై ఏం చేద్దాం ఆ పది మంది ఎమ్మెల్యేల మల్లగుల్లాలు..

హైదరాబాద్, : పార్టీ ఫిరాయింపులపై సుప్రీంకోర్టు, అసెంబ్లీ కార్యదర్శి ఇచ్చిన నోటీసుల నేపథ్యంలో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి ఫిరాయించిన ఎమ్మెల్యేల ఇవాళ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఇంటిలో భేటి అయ్యారు.. ఈ సమావేశంలో ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. పార్టీ ఫిరాయింపుల వ్యవహారంలో న్యాయపరంగా ఎలా ముందుకు వెళ్లాలనే అంశాలపై వారు ఈ భేటీలో ప్రధానంగా చర్చించారు. అదేవిధంగా తెలంగాణ అసెంబ్లీ సెక్రటరీ, సుప్రీంకోర్టుకు ఇచ్చే సమాధానంపై కూడా చర్చ జరిగింది.ఇక ఎమ్మెల్యేలు అంతా వెంటనే ఢిల్లీకి వెళ్లి అక్కడ సమాలోచనలు చేయాలని యోచిస్తున్నారు. న్యాయపరంగా సుప్రీంకోర్టులో అందరూ కలసి పిటిషన్ వేయాలని కూడా నిర్ణయం తీసుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ సమావేశంలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యే దానం నాగేందర్ తెల్లం వెంకట్రావు, కడియం శ్రీహరి, గూడెం మహిపాల్ రెడ్డి, కాలే యాదయ్య, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, ప్రకాష్ గౌడ్, డాక్టర్ సంజయ్ కుమార్, అరికెపూడి గాంధీ, పోచారం శ్రీనివాస్ రెడ్డిలు పాల్గొన్నారు..కాగా, బీఆర్ఎస్ పార్టీలో గెలిచి కాంగ్రెస్ లోకి వెళ్లిన ఎమ్మెల్యేలకు తెలంగాణ అసెంబ్లీ కార్యదర్శి ఈనెల 4న నోటీసులు జారీ చేశారు. సుప్రీం కోర్టు



ఆదేశాల మేరకు నోటీసులు జారీ చేసిన అసెంబ్లీ సెక్రటరీ.. పార్టీ మార్పు వ్యవహారంపై లిఖిత పూర్వక సమాధానం ఇవ్వాలని కోరారు. స్పీకర్ కార్యాలయం నుంచి నోటీసులు అందుకున్న ఫిరాయింపు ఎమ్మెల్యేలు వివరణ ఇచ్చేందుకు మరికొంత సమయం కావాలని కోరారు.


2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓటమి పాలైన విషయం తెలిసిందే. దీంతో కొందరు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యేల ఫిరాయింపులపై బీఆర్ఎస్ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించింది. హైకోర్టులో అనుకూలంగా తీర్పు రాకపోవడంతో బీఆర్ఎస్ సుప్రీంకోర్టుకు వెళ్లింది. ఈ మేరకు బీఆర్ఎస్ పిటిషన్‌పై విచారణ చేపట్టిన దేశ అత్యున్నత న్యాయస్థానం పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేయాలని స్పీకర్ కార్యాలయాన్ని ఆదేశించింది. సుప్రీంకోర్టు ఆదేశాలతో తెలంగాణ అసెంబ్లీ సెక్రటరీ మంగళవారం ఫిరాయింపు ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేశారు. మీపై అనర్హత వేటు ఎందుకు తీసుకోకూడదో వివరణ ఇవ్వాలని ఆ నోటీస్ లో పేర్కొనడంతో ఎమ్మెల్యేలు అలర్ట్ అయ్యారు.


## ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు.. ఓటు వేసిన రాహుల్ గాంధీ



దేశ రాజధాని ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ కొనసాగుతోంది. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం కాగా.. ఢిల్లీ ప్రజలు ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రాలకు తరలివస్తున్నారు. పలువురు రాజకీయ నాయకులు కూడా తమ ఓటును వినియోగించుకుంటున్నారు. కొద్దిసేపటిక్రితం కాంగ్రెస్ అగ్రనాయకుడు, ఎంపీ రాహుల్ గాంధీ ఓటు వేశారు. నిర్మాణ్ భవన్‌లోని పోలింగ్ కేంద్రంలో రాహుల్ తన ఓటు హక్కు వినియోగించుకున్నారు.ఇక, కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ ఓటు హక్కు వినియోగించుకున్నారు.

# మహా కుంభమేళాకు హాజరు కావడం దైవానుగ్రహమే





~ ఏర్పాటు చేసిన ఒక వేదికపైకి ఎక్కి హారతి సహా పూజాదికాలు నిర్వహించారు. ఆయన పవిత్ర నదులకు పాలు, పూలు సమర్పించారు. ఆయన త్రివేణి సంగమం వద్ద ఒక చీర కూడా సమర్పించారు. ఒక అర్చకుని మార్గదర్శకంలో ప్రధాని మోడీ ఆ ప్రక్రియలు నిర్వర్తించారు. కాగా, ప్రధాని పర్యటన కోసం భద్రతను కట్టుదిట్టం చేశారు. ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు, ఉత్తర ప్రదేశ్ మిల్కీపూర్‌లో ఉప ఎన్నిక జరుగుతున్న రోజు ఆయన పర్యటన చోటు చేసుకున్నది.

ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభ్ సందర్భంగా బుధవారం (ఫిబ్రవరి 5) ప్రధానమంత్రి నరేంద్ర మోదీ త్రివేణి సంగంలో పవిత్ర స్నానం అచరించారు. ఇక్కడ ప్రధాని మోదీ దాదాపు అరగంట పాటు స్నాన అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. మోదీ పర్యటన నేపథ్యంలో ప్రయాగ్‌రాజ్ నగరంతోపాటు కుంభమేళా దగ్గర భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహాకుంభ మేళా ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తోంది. సరిగ్గా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల వేళ.. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొంటున్నారు. ఉత్తర్‌ప్రదేశ్ ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాకు ప్రధాని మోదీ హాజరయ్యారు. %ప్రయాగ్‌రాజ్ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్న ప్రధాని మోదీ అక్కడి నుంచి అరైల్ ఘాట్‌కు వెళ్లారు. అరైల్ ఘాట్ నుంచి బోటులో ప్రయాణించి మహా కుంభమేళా జరుగుతున్న ప్రాంతానికి చేరుకున్నారు. అనంతరం గంగా, యమునా, సరస్వతి త్రివేణి సంగమంలో ప్రధాని మోదీ పుణ్యస్నానం ఆచరించారు. తిరిగి బోటులో ఆ ప్రాంతం నుంచి అరైల్ ఘాట్‌కు చేరుకున్నారు. ఆ తర్వాత అరైల్ ఘాట్ నుంచి ప్రయాగ్‌రాజ్ ఎయిర్‌పోర్టుకు చేరుకుని.. అక్కడి నుంచి తిరిగి ఢిల్లీ బయల్దేరుతారు. మోదీ పర్యటన నేపథ్యంలో ప్రయాగ్‌రాజ్ నగరంతోపాటు కుంభమేళా దగ్గర భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. %ఇక జనవరి 13న ప్రారంభమైన మహాకుంభమేళా ఈ నెల 26న మహా శివరాత్రి రోజున ముగియనుంది. ప్రయాగ్‌రాజ్ మహాకుంభమేళాలో పుణ్యస్నానాలు చేసేందుకు త్రివేణి సంగమానికి పోటెత్తారు భక్తులు. ప్రయాగ్‌రాజ్ ఘాట్లన్నీ భక్తులతో కిటకిటలాడుతున్నాయి. ఇప్పటి వరకు 38కోట్ల మంది కుంభమేళాకు వచ్చినట్లు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం తెలిపింది. సామాన్యులతోపాటు అనేక మంది ప్రముఖులు కూడా ఈ కుంభమేళాకు హాజరవుతున్నారు. అంతకుముందు, ప్రధాని మోదీ 2024 డిసెంబర్ 13న ప్రయాగ్‌రాజ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన రూ.5,500 కోట్ల విలువైన 167 అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. మహా కుంభమేళా ప్రారంభమైన తర్వాత ప్రధాని మోదీ ప్రయాగ్‌రాజ్‌ను సందర్శించడం ఇదే తొలిసారి. అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుకకు ప్రధాని.. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభ్ సందర్భంగా బుధవారం (ఫిబ్రవరి 5) ప్రధానమంత్రి నరేంద్ర మోదీ త్రివేణి సంగంలో పవిత్ర స్నానం అచరించారు. ఇక్కడ ప్రధాని మోదీ దాదాపు అరగంట పాటు స్నాన అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. మోదీ పర్యటన నేపథ్యంలో ప్రయాగ్‌రాజ్ నగరంతోపాటు కుంభమేళా దగ్గర భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. %అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహాకుంభ మేళా ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తోంది. సరిగ్గా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల వేళ.. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొంటున్నారు. ఉత్తర్‌ప్రదేశ్ ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాకు ప్రధాని మోదీ హాజరయ్యారు. %ప్రయాగ్‌రాజ్ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్న ప్రధాని మోదీ అక్కడి నుంచి అరైల్ ఘాట్‌కు వెళ్లారు. అరైల్ ఘాట్ నుంచి బోటులో ప్రయాణించి మహా కుంభమేళా జరుగుతున్న ప్రాంతానికి చేరుకున్నారు. అనంతరం గంగా, యమునా, సరస్వతి త్రివేణి సంగమంలో ప్రధాని మోదీ పుణ్యస్నానం ఆచరించారు. తిరిగి బోటులో ఆ ప్రాంతం నుంచి అరైల్ ఘాట్‌కు చేరుకున్నారు. ఆ తర్వాత అరైల్ ఘాట్ నుంచి ప్రయాగ్‌రాజ్ ఎయిర్‌పోర్టుకు చేరుకుని.. అక్కడి నుంచి తిరిగి ఢిల్లీ బయల్దేరుతారు. మోదీ పర్యటన నేపథ్యంలో ప్రయాగ్‌రాజ్ నగరంతోపాటు కుంభమేళా దగ్గర భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. ఇక జనవరి 13న ప్రారంభమైన మహాకుంభమేళా ఈ నెల 26న మహా శివరాత్రి రోజున ముగియనుంది. ప్రయాగ్‌రాజ్ మహాకుంభమేళాలో పుణ్యస్నానాలు చేసేందుకు త్రివేణి సంగమానికి పోటెత్తారు భక్తులు. ప్రయాగ్‌రాజ్ ఘాట్లన్నీ భక్తులతో కిటకిటలాడుతున్నాయి. ఇప్పటి వరకు 38కోట్ల మంది కుంభమేళాకు వచ్చినట్లు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం తెలిపింది. సామాన్యులతోపాటు అనేక మంది ప్రముఖులు కూడా ఈ కుంభమేళాకు హాజరవుతున్నారు. అంతకుముందు, ప్రధాని మోదీ 2024 డిసెంబర్ 13న ప్రయాగ్‌రాజ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన రూ.5,500 కోట్ల విలువైన 167 అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. మహా కుంభమేళా ప్రారంభమైన తర్వాత ప్రధాని మోదీ ప్రయాగ్‌రాజ్‌ను సందర్శించడం ఇదే తొలిసారి.


# టెట్ ఫలితాలు విడుదల




%తెలంగాణ ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టీజి టెట్ 2024) ఫలితాలు విడుదలయ్యాయి. టెట్ పరీక్షలో 31.21 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఈ మేరకు బుధవారం విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా సచివాలయంలో టెట్ ఫలితాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఇ.వి.నరసింహారెడ్డి, ఎస్‌సిఇఆర్‌టి డైరెక్టర్ రమేష్, అధికారులు పాల్గొన్నారు. రాష్ట్రంలో గత నెల 2 నుంచి 20వ తేదీ వరకు ఆన్‌లైన్ విధానంలో పరీక్షలు నిర్వహించారు. టెట్‌కు మొత్తం 1,35,802 మంది అభ్యర్థులు హాజరు కాగా, 42,384 మంది(31.21 శాతం) ఉత్తీర్ణత సాధించారు. పేపర్ -1 పరీక్షకు 69,476 మంది హాజరుకాగా, 41,327 మంది(59.48 శాతం) ఉత్తీర్ణులయ్యారు. పేపర్ 2కు మ్యాథ్స్, సైన్స్ సబ్జెక్టులకు 69,390 మంది హాజరుకాగా, 23,755 మంది(34.24 శాతం) ఉత్తీర్ణత సాధించగా, సోషల్ స్టడీస్ సబ్జెక్టులో 66,412 హాజరుకాగా, 18,629 మంది(28.05 శాతం) ఉత్తీర్ణత సాధించారు. తెలుగు, హిందీ, ఉర్దూ, కన్నడ, మరాఠీ,తమిళం, సంస్కృతంలో ఎనిమిది సెషన్‌లలో పేపర్ 1 పరీక్ష, 12 సెషన్లలో ఏడు భాషలలో పేపర్ 2 పరీక్ష నిర్వహించారు. ఫలితాలను %https://schooledu.telangana.gov.in % వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయని అధికారులు వివరించారు.

ఉపాధ్యాయ వృత్తిలోకి అడుగుపెట్టాలనుకునేవారికి టెట్ తప్పనిసరి. ఇందులో అర్హత సాధిస్తేనే ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నిర్వహించే డిఎస్‌సి పరీక్ష రాయడానికి అవకాశం ఉంటుంది. టెట్ అర్హత కాలపరిమితి జీవితకాలం ఉంటుంది. పేపర్-1లో ఉత్తీర్ణులైన వారు ఒకటి నుంచి ఐదవ తరగదతి వరకు బోధించే ఎస్‌జిటి పోస్టులకు, పేపర్ -2కు అర్హత సాధించిన అభ్యర్థులు 6 నుంచి 8వ తరగతి వరకు బోధించే స్కూల్ అసిస్టెంట్ ఉద్యోగాలకు అర్హులు. ఉపాధ్యాయు పోస్టుల నియామకాలకు నిర్వహించే డిఎస్‌సి హాజరయ్యేందుకు తప్పనిసరిగా టెట్‌లో అర్హత సాధించాల్సి ఉంటుంది. అలాగే ఉపాధ్యాయ నియామకాల్లో టెట్ మార్కులకు 20 శాతం వెయిటేజీ ఉంటుంది.

# బిసిల వాటా పెరిగింది



హైదరాబాద్:గత గణాంకాల తో పోలిస్తే బీసీ జనాభా శాతం, వారి వాటా పెరిగిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. బీఆర్‌ఎస్ పాలనలో 51.09 శాతంగా నమోదైన బీసీ జనాభా శాతం ఇప్పుడు 56.33శాతానికి పె రిగిందని తెలిపారు. అదేవిధంగా షెడ్యూల్డు తెగలు(ఎస్టీ) జనాభా 9.8శాతం నుంచి 10.45 శాతానికి పెరిగిందని, ఇతర కులాలు(ఓసీ) జ నాభా 21.55 శాతం నుంచి 15.79 శాతానికి తగ్గిందని వివరించారు. అయితే బీసీ జనాభా శాతం తగ్గిందని విపక్షాలు, కొందరు వ్యక్తులు చే స్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని మంత్రి ఉత్త మ్ స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సామాజిక, ఆర్థిక, రాజకీయ కులగణనపై ప్రజానీకం ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని కులగణన సబ్ కమిటీ చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి కోరారు. ఇది శాస్త్రీయమైన సర్వే, ఈ తరహా సర్వే ముందెన్నడూ నిర్వహించలేదు, తప్పుడు గణాంకాలతో విపక్షాలు అసత్య ప్రచారానికి దిగుతున్నారని ఆయన తెలిపారు. బుధవారం శాసనసభ కమిటీ హాల్‌లో సబ్ కమిటీ చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, 'సబ్ కమిటీ మెంబర్ ఎంపీ మల్లు రవి, పీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, విప్‌లు బీర్ల ఐలయ్య, ఆది శ్రీనివాస్, మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య తదితరులతో కలిసి మీడియాతో మాట్లాడారు. అనంతరం శాసనసభ కమిటీ హాల్‌లో కులగణన సర్వేపై శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభాపతి గడ్డం ప్రసాద్ రావులతో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలకు ప్రణాళిక లశాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియ, రాష్ట్ర నోడల్ అధికారి,హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టి లతో కలిసి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సర్వే పూర్తిగా శాస్త్రీయంగా ఉందని, స్వాతంత్ర్య తర్వాత అత్యంత పకడ్బందీగా పారదర్శకంగా సర్వే నిర్వహించినట్లు చెప్పారు. 2011 జనాభా లెక్కల తరువాత క్షేత్ర స్థాయిలో నిర్వహించిన కులగణన ఇదేనని, విపక్షాలు తప్పుడు గణాంకాలతో ప్రజలను తప్పు దోవ పట్టించేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆయన చెప్పారు. ప్రస్తుత సర్వే చట్టబద్ధమైనదని, పూర్తి వివరాలతో తొలి కులాల సర్వేగా మంత్రి ఉత్తమ్ తెలిపారు. వివిధ వర్గాల సామాజిక-ఆర్థిక స్థితిగతులను అంచనా వేసి, సంక్షేమ పథకాలు, విధానాలను రూపొందించడానికి ఈ సర్వే ఉపయోగపడుతుందన్నారు. రాష్ట్రంలో కులగణన సర్వే రెండు దశల్లో జరిగిందని మంత్రి ఉత్తమ్ వివరించారు. సర్వేను ఖచ్చితంగా అమలు చేయడానికి, లక్ష మందికి పైగా శిక్షణ పొందిన సిబ్బందిని నియమించామని, ప్రభుత్వం రాష్ట్రాన్ని 94,261 ఎన్యుమ రేషన్ బ్లాకులుగా విభజించి ప్రతి బ్లాక్ కు సుమారు 150 గృహాలను కవర్ చేసేలా మార్కింగ్ చేశారని వివరించారు. రికార్డు స్థాయిలో 50 రోజుల్లో సర్వే పూర్తయిందని, పట్టణాలు విస్తరించడంతో పాటు వలసలు ఉండడంతో కొత్తగా ఎన్యుమ రేషన్ బ్లాక్స్ ఏర్పాటు చేయ్యాల్సి వచ్చిందని ఆయన వివరించారు. మొదటి దశలో హౌస్ లిస్టింగ్ %-% గృహాలను గుర్తించి నమోదు చేయగా, రెండో దశలో ప్రధాన డేటా జరిగిందని వివరించారు. కులగణన సర్వే పూర్తి అయిన తర్వాత సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ (సీజీజీ) ఆధ్వర్యంలో ఆధునిక సాఫ్ట్‌వేర్ సాయంతో డేటా విశ్లేషణ చేపట్టారని, ఇందుకు 76,000 మంది డేటా ఎంట్రీ ఆపరేటర్లు నియమించి, దాదాపు 36 రోజుల్లో డేటాను డిజిటలైజ్ చేశారని వివరించారు. దోషాలను గుర్తించడానికి ఆటోమేటెడ్ ఎర్రర్ డిటెక్షన్ మెకానిజాన్ని కూడా ఉపయోగించారని మంత్రి ఉత్తమ్ తెలిపారు. విపక్షాలు తమ ఉనికిని చాటుకోవడానికే కులగణన సర్వే నివేదికపై ఆరోపణలు చేస్తున్నాయని రవాణా, బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం చేపట్టిన ఈ సర్వే విపులంగా జరిగింది, ఆరోపణలు చేసే విపక్షాల వద్ద నిజమైన గణాంకాలు లేవు. వారి వాదనలు పూర్తిగా సత్యదూరం అని మంత్రి పొన్నం స్పష్టం చేశారు.

## కేజ్రీవాల్ హ్యాట్రిక్ కొడతారా?
# బీజేపీకి అవకాశం ఇస్తారా?

ఓటును వేయాలని ప్రధాని మోదీ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా, మొదటిసారి ఓటు వేయబోతున్న యువ మిత్రులందరికీ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. 'గుర్తుంచుకోండి %-% మొదట ఓటు, తరువాత రిఫ్రెష్మెంట్!' అంటూ ప్రధాని మోదీ పేర్కొన్నారు. %కల్కాజీ అసెంబ్లీ స్థానం నుండి పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి అల్కా లాంబా పోలింగ్ ప్రారంభమైన వెంటనే తన ఓటు వేశారు. ఆమె తన తండ్రి అమర్‌నాథ్ లాంబాతో కలిసి పోలింగ్ బూత్‌కు చేరుకున్నారు. ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషిపై కల్కాజీ స్థానంలో అల్కా పోటీ చేస్తున్నారు. %హోంమంత్రి అమిత్ షా సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో కీలక కామెంట్ చేశారు. 'ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు వేయబోయే సోదరీమణులు, సోదరులు తప్పుడు వాగ్దానాలు, కలుషితమైన యమున, మద్యం దుకాణాలు, చెడిపోయిన రోడ్లు, మురికి నీటికి ఓటు వేయవద్దని విజ్ఞప్తి చేశారు. ప్రజా సంక్షేమం పట్ల బలమైన ట్రాక్ రికార్డ్, ఢిల్లీ అభివృద్ధి పట్ల స్పష్టమైన దార్శనికత కలిగిన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి పెద్ద సంఖ్యలో ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఒక్క ఓటు ఢిల్లీని ప్రపంచంలోనే అత్యంత అభివృద్ధి చెందిన రాజధానిగా మార్చగలదన్న అమిత్ షా.. మొదట ఓటు వేయండి, తరువాత రిఫ్రెష్మెంట్స్ తీసుకోండని కోరారు.

## నోటీసులివ్వడానికి మీరెవరు, మీ అయ్య జాగీరా?: కాంగ్రెస్ నాయకులకు తీన్మార్ మల్లన్న హెచ్చరిక

బీసీలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఊరుకోరని ఆయన హెచ్చరించారు. బీసీలకు అన్యాయం జరిగితే సహించేది లేదని అన్నారు. కుల గణన నివేదికపై ఎమ్మెల్యేలు మాట్లాడకపోవడానికి వారి సమస్యలు వారికి ఉండవచ్చునని, వారిని ప్రజలే చూసుకుంటారని ఆయన అన్నారు. కుల గణన పూర్తిగా తప్పుల తడకగా ఉందని చెప్పాల్సింది పోయి, పారదర్శకంగా ఉందని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు చెప్పడం దుర్మార్గమని ఆయన అన్నారు. "బీసీ ప్రజలారా, ఇది సమగ్ర కుల సర్వే కాదు. ఇది అగ్ర కుల సర్వే. ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లను కాపాడుకోవడానికి జానారెడ్డి ఆడిన నాటకమే ఈ సర్వే. దీనికి ఎలాంటి ప్రమాణాలు పాటించలేదు" అని ఆయన విమర్శించారు.

## తీన్మార్ మల్లన్న మా పార్టీనా, కాదా నిర్ణయించుకోవాలి: సీతక్క ఆగ్రహం

హైదరాబాద్: సొంత పార్టీ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై తెలంగాణ మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. తీన్మార్ మల్లన్న తమ పార్టీకి చెందిన వారో కాదో ఆయనే నిర్ణయించుకోవాలని ఆమె అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆయన గెలుపు కోసం తాము ఎంతో కష్టపడ్డామని ఆమె పేర్కొన్నారు. పార్టీలో ఉన్నప్పుడు పార్టీ లైన్‌లోనే మాట్లాడాలని సూచించారు. ఆయన ఏదైనా అంశాన్ని లేవనెత్తాలనుకుంటే పార్టీ నిర్వహించే సమావేశాలకు వచ్చి ప్రశ్నించవచ్చునని ఆమె అన్నారు. ఆయనకు ఎలాంటి అనుమానం ఉన్నా వచ్చి నిలదీయవచ్చునన్నారు. కుల గణన నివేదికకు నిప్పు పెట్టడం దారుణమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కుల గణన నివేదిక తప్పుల తడక అని, దానిని తీన్మార్ మల్లన్న కాల్చివేసిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. బీసీలకు న్యాయం చేయాలనే ఆలోచన ప్రభుత్వానికి లేదని ఆయన విమర్శించారు.

ఈ నేపథ్యంలో మంత్రి సీతక్క స్పందించారు. కుల గణనలో తప్పులు జరిగాయని విమర్శలు చేసిన బీఆర్ఎస్ నేతల వ్యాఖ్యలపై కూడా మంత్రి స్పందించారు. తలసాని శ్రీనివాస్ యాదవ్, పద్మారావు కుల గణనలో పాల్గొనలేదన్నారు. సర్వేలో భాగస్వాములు కాని వారికి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. దేశంలోనే తొలిసారి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో కుల గణన చేసిందని, ఇది దేశానికి దిక్సూచి అని ఆమె అన్నారు.

## తీన్మార్ మల్లన్నకు కాంగ్రెస్ షోకాజ్ నోటీసు

కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ బుధవారం పార్టీకి చెందిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు షోకాజ్ నోటీసు జారీ చేసింది. కుల గణన సర్వేను తప్పుబడుతూ అభ్యంతరకరమైన భాషతో విమర్శలు చేయడం, కుల గణన ఫారంను దగ్ధం చేయడంపై వివరణ ఇవ్వాలంటూ ఈ నోటీసుల్లో పేర్కొంది.

కుల గణన శాస్త్రీయ పద్ధతిలో జరిగింది: మహేశ్ కుమార్ గౌడ్

కుల గణన శాస్త్రీయ పద్ధతిలోనే జరిగిందని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. తెలంగాణలో 56 శాతానికి పైగా బీసీలు ఉన్నారని ఆయన తెలిపారు. బీసీ సంఘాలను బీఆర్ఎస్ నేతలు తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. బీసీ సంఘాల నేతలు రాజకీయ నాయకుల ట్రాప్‌లో పడవద్దని విజ్ఞప్తి చేశారు. పార్టీలో ఎవరైనా సరే గీత దాటితే క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. మా పార్టీకి చెందిన ఎమ్మెల్సీ అయినా, ఎంపీ అయినా గీత దాటితే క్రమశిక్షణ చర్యలు ఉంటాయన్నారు. క్రమశిక్షణ తప్పితే ఏం చేయాలో కమిటీ చూసుకుంటుందని ఆయన అన్నారు. రేపు కాంగ్రెస్ పార్టీ సమావేశం ఉందని, అందులో అన్ని అంశాలు మాట్లాడుతామన్నారు. కుల గణన, ఎస్సీ వర్గీకరణతో బీసీ, ఎస్సీల దశాబ్దాల కల సాకారమైందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రివర్గం చొరవతో ఈ రెండు సాధ్యమయ్యాయన్నారు. స్వాతంత్రానంతరం బీసీ కుల గణన చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. బీహార్ వంటి రాష్ట్రాలు కుల గణన చేపట్టినా కార్యరూపం దాల్చలేదని విమర్శించారు. కుల గణనపై ప్రతిపక్షాలు విమర్శలు చేయడానికి బదులు సూచనలు, సలహాలు ఇస్తే బాగుంటుందన్నారు.

## రాష్ట్రపతి ముర్ముపై సోనియా గాంధీ వివాదాస్పద వ్యాఖ్యలు.. ప్రివిలేజ్ నోటీసులిచ్చిన బీజేపీ ఎంపీలు..

బడ్జెట్ సమావేశాలు వాడీవేడిగా కొనసాగుతున్నాయి.. అధికార, విపక్షపార్టీల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి.. అయితే.. పార్లమెంట్ బడ్జెట్ 2025 సమావేశాల్లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగం తర్వాత కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి.. ఈ వ్యాఖ్యలపై జాతీయ రాజకీయాలు మళ్లీ వేడెక్కాయి.

బడ్జెట్ సమావేశాలు వాడీవేడిగా కొనసాగుతున్నాయి.. అధికార, విపక్షపార్టీల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి.. అయితే.. పార్లమెంట్ బడ్జెట్ 2025 సమావేశాల్లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగం తర్వాత కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి.. ఈ వ్యాఖ్యలపై జాతీయ రాజకీయాలు మళ్లీ వేడెక్కాయి. బీజేపీ సహా ఎన్డీఏ పార్టీలు సోనియా గాంధీని తీవ్రంగా విమర్శిస్తున్నాయి. సోనియా గాంధీ చేసిన వ్యాఖ్యలపై 21 మంది బిజెపి ఎంపీలు పార్లమెంటులో ప్రివిలేజ్ నోటీసు ఇచ్చారు. ఈ సంఘటన తర్వాత, రాష్ట్రపతి గిరిజన వర్గానికి చెందినవారు కాబట్టి ఆమెను కాంగ్రెస్ సహించలేకపోతోందన్న ఆరోపణలు వస్తున్నాయి. దేశంలోని అత్యున్నత పదవిలో ఒక సాధారణ, పేదచ గిరిజన మహిళను సహించడంలో, గౌరవించడంలో కాంగ్రెస్ ఉన్నత వర్గాలకు అసౌకర్యంగా ఉందని బిజెపి, ఇతర ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలు విమర్శిస్తున్నాయి.. అయితే, కాంగ్రెస్ దీనిని బిజెపి కుట్రగా అభివర్ణించింది. వాస్తవానికి బడ్జెట్ సమావేశాలు.. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రసంగంతో ప్రారంభమయ్యాయి.. రాష్ట్రపతి ముర్ము ప్రసంగంపై సోనియా గాంధీ మీడియా వేదికగా స్పందిస్తూ..“ రాష్ట్రపతి చివరి నాటికి చాలా అలసిపోయారు.. ఆమె మాట్లాడలేకపోయారు.. పూర్ ఉమెన్” అంటూ పేర్కొన్నార. సోనియా గాంధీ చేసిన ఈ వ్యాఖ్యల తర్వాత గందరగోళం చెలరేగింది. అవమానకరమైన వ్యాఖ్యలుగా అభివర్ణించిన రాష్ట్రపతి భవన్‌సోనియా గాంధీ ప్రకటన తర్వాత, రాష్ట్రపతి భవన్ ఒక పత్రికా ప్రకటన విడుదల చేసింది.. సోనియా గాంధీ ఆ వ్యాఖ్యలను అవమానకరమైనదిగా, రాష్ట్రపతి పదవి గౌరవానికి హాని కలిగించేదిగా అభివర్ణించింది. సత్యం కంటే గొప్పది ఏదీ లేదని రాష్ట్రపతి భవన్ పేర్కొంది.. రాష్ట్రపతి ఏ సమయంలోనూ అలసిపోయినట్లు కనిపించలేదు. నిజానికి, ఆమె తన ప్రసంగంలో చేసినట్లుగా, అణగారిన వర్గాలు, మహిళలు, రైతుల కోసం మాట్లాడటంలో ఎప్పుడూ అలసిపోమని ఆమె నమ్ముతారు.. ఈ నాయకులకు హిందీ వంటి భారతీయ భాషల జాతీయాలు, ఉపన్యాసాలు తెలియకపోవచ్చు.. అందువల్ల వారు తప్పుడు అభిప్రాయాన్ని ఏర్పరచుకున్నారని రాష్ట్రపతి కార్యాలయం విశ్వసిస్తోంది. ఏదేమైనా, ఇలాంటి వ్యాఖ్యలు చెడు అభిరుచి గలవి.. దురదృష్టకరం, పూర్తిగా ఆమోదయోగ్యం కానివి.. అంటూ పేర్కొంది. కాంగ్రెస్ రాజకుటుంబం రాష్ట్రపతిని అవమానించేలా వ్యవహరించిందని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. గిరిజనుల గురించి కాంగ్రెస్ ఏమనుకుంటుందో మరోసారి చూపించింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్మును పూర్ ఉమెన్ (పేద మహిళ) అని పిలిచి సోనియా గాంధీ గిరిజనులను అవమానించారు.. అంటూ మోదీ పేర్కొన్నారు. జూలై 2024లో.. లోక్‌సభలో కాంగ్రెస్ ఎంపీ అధిర్ రంజన్ చౌదరి రాష్ట్రపతి ద్రౌపది ముర్మును రాష్ట్రపత్ని అంటూ సంబోధించారు. ఆమెను 'రాష్ట్రపత్ని' అని సంబోధించినప్పుడు సభ లోపల, వెలుపల తీవ్ర గందరగోళం చెలరేగింది. ఆ సమయంలో కూడా, ముర్ము గిరిజన సమాజం నుంచి వచ్చారని అందుకే కాంగ్రెస్ ఆమెను ఉద్దేశపూర్వకంగా అవమానిస్తోందని బిజెపి ఆరోపించింది.

సత్యమేవ జయతే

గురువారం 06 ఫిబ్రవరి 2025

# విజయ విగ్నేశ్వర ఆలయంలో రోజారమణి ఆధ్వర్యంలో అన్నదానం పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగాసీతారాములు



**సత్యమేవ జయతే- కొత్తగూడెం** కొత్తగూడెం సమంత కుంబ్ 2025 శుభ సందర్భముగా శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి వారి వస్తున్న శుభ సందర్భంలో జీయర్ భక్తురాలు రోజా రమణి కొత్తగూడెంలోని విజయ విగ్నేశ్వర ఆలయంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తాటిపల్లి శంకర్ బాబు, కోనేరు చిన్ని, కొదుమూరి శ్రీనివాస్ రావు, అయితా ప్రకాష్, పల్లపోతు వాసు, అనూప్ ఖండేల్ వాల్, సంక శ్రీనివాస్, గునపాటి ఆనంద్, జీవీ, నగేష్, మరియు విజయ విగ్నేశ్వర దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మానవతావాది, పద్మవిభూషణ్ గ్రహీత, అగాఖాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఆగా ఖాన్ గారి మరణం పట్ల ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సంతాపం



**సత్యమేవ జయతే- హైదరాబాద్** మానవతావాది, పద్మవిభూషణ్ గ్రహీత, అగాఖాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఆగా ఖాన్ గారి మరణం పట్ల ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి గారు సంతాపం ప్రకటించారు. ఇస్మాయిలీ ముస్లింల వారసుడిగా ఆధ్యాత్మిక గురువుగా నియమితులైన కరీం అల్-హుస్సేనీ ఆగా ఖాన్ %×ు% గారి మరణం మానవాళికి తీరని లోటు అని ముఖ్యమంత్రి గారు అన్నారు.

◈గొప్ప మానవతావాదిగా ఆయన ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపును అందుకున్నారని అన్నారు. ఆగాఖాన్ నెట్ వర్క్ ద్వారా వివిధ దేశాల్లో ఆస్పత్రులు, విద్యా, సాంస్కృతిక సంస్థలను నెలకొల్పి మానవాళికి తన సేవలను అందించారని గుర్తు చేశారు. పేదరిక నిర్మూలన, వారసత్వ సంపద పరిరక్షణకు, వైద్య సేవలు, విద్యా రంగంలో ఆయన అందించిన సేవలు మరిచిపోలేనివని, హైదరాబాద్ కేంద్రంగా ఆగా ఖాన్ సంస్థలు నిర్వహిస్తున్న కార్యక్రమాలు ఎంతో గొప్పవని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు.

◈ఆయన జీవితాంతం మానవ జాతి గౌరవం పెంచే ఉన్నత విలువలను ఆచరించారని కొనియాడారు. వారి వారసులకు, కుటుంబసభ్యులకు, అనుచరులకు ముఖ్యమంత్రి గారు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# పోలీస్ వారి సమయం వృద్ధ చేసిన వ్యక్తి రిమాండ్



**సత్యమేవ జయతే- అల్లాదుర్గం** అల్లదుర్గం వెంకట్రావు పేట గ్రామానికి చెందిన బాచుపల్లి అంజయ్య సన్నాఫ్ లక్ష్మయ్య అనే వ్యక్తి మంగళ వారం నడు రాత్రి సమయంలో మద్యం మత్తులో అకారణంగా డయల్ 100 కు ఫోన్ చేసి పోలీసు వారి సమయం వృధా చేయడమే కాకుండా అక్కడికి వెళ్లిన పోలీస్ కానిస్టేబుల్ నవీన్ కాంత్ పై దురుసుగా ప్రవర్తించి డ్యూటీలో ఆటంకపరిచి బల ప్రయోగంతో డ్యూటీలో అడ్డుకున్నాడు ఈ సంఘటనపై నవీన్ కాంత్ కానిస్టేబుల్ ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి జ్యుడీషియల్ కష్టానికి అంజయ్యను తరలించారు




**సత్యమేవ జయతే వికారాబాద్ టౌన్ .** వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండల కేంద్రంలో భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో రైతు దీక్ష చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథి మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా రెడ్డి ఆమె రైతులతో ముఖాముఖి మాట్లాడారు ప్రభుత్వ తీరును తప్పు పట్టారు అని బుధవారం ఆమె అన్నారు ధర్నా కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ యువ నాయకుడు కార్తిక్ రెడ్డి . పాల్గొన్నారు

# మహిళల అండర్ -19 ప్రపంచ కప్‌లో 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్'గా నిలిచిన త్రిషకి కోటి రూపాయల నజరానా





## -తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి

**సత్యమేవ జయతే- హైదరాబాద్** టీమ్ ఇండియా విజయంలో కీలకపాత్ర పోషించిన గొంగడి త్రిష గారికి ప్రోత్సాహకంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి గారు కోటి రూపాయలు నజరానా ప్రకటించారు. మలేషియాలో జరిగిన మహిళ అండర్ -19 ప్రపంచ కప్‌లో అద్భుతంగా రాణించిన త్రిషను ముఖ్యమంత్రి గారు అభినందించారు. కుటుంబ సభ్యులతో కలిసి గొంగడి త్రిష జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి గారిని మర్యాద పూర్వకంగా కలిశారు. భవిష్యత్తులో భారతదేశం తరఫున మరింతగా రాణించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు ఆకాంక్షించారు. త్రిషకు కోటి రూపాయల బహుమతిని ప్రకటించిన ముఖ్యమంత్రి గారు అలాగే, అండర్ -19 ప్రపంచ కప్ టీం సభ్యురాలు, తెలంగాణకు చెందిన ధృతి కేసరికి 10 లక్షల రూపాయలు, టీం హెడ్ కోచ్ నౌషీన్ అల్ ఖదీర్ గారికి, ట్రైనర్ షాలిని గారికి 10 లక్షల చొప్పున బహుమతిని ప్రకటించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన త్రిష గారు కలిసిన సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి గారు, పలువురు లోక్‌సభ సభ్యులు, ఎమ్మెల్యేలు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి గారు, తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేనా రెడ్డి గారితో పాటు ఇతర ప్రముఖులు ఉన్నారు.



# ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న మటన్ వ్యాపారస్తుడు

ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న మటన్ వ్యాపారస్తుడు ఆందోల్ మండలం నేరడిగుంట ఎక్స్ రోడ్డులో ఒక మటన్ వ్యాపారి ప్రజల కండ్లు కప్పి మేక మాంసం అని చెప్పి గొర్రె మాంసం అమ్ముతున్నాడు అందులో రోగాలు ఉన్న గొర్రెలు,సచ్చిపోయిన గొర్రెల మాంసం అమ్ముతూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నాడు. విషయం తెలుసుకున్న నేరడిగుంట యువజన నాయకుడు అందరి హృదయాల్లో సోషల్ వర్కర్ గా పేరు సంపాదించుకున్న మిద్దెల శ్రీదర్ రెడ్డి ఈరోజు ఉదయం తనిఖీ చేసి మటన్ వ్యాపారి బండారం బయటపెట్టి ఎంతోమంది ప్రాణాలను కాపాడాడు.గ్రామానికి మణిహారంగా ఉన్న మన నేరడిగుంట గ్రామంలోని ఎక్స్ రోడ్డులో ఇలాంటి సంఘటలు జరుగకుండా మంచి పేరు తేవడానికి కృషి చేయాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.దయచేసి నిద్ర మత్తులో ఉన్న అధికారులు కాసులకు ఆశపడకుండా ఇలాంటి ఘటనలు జరగకుండా చూసుకోవాలని లేనిపక్షంలో ప్రజాగ్రహానికి గురికావాల్సి వస్తుందని ప్రజలు హెచ్చరించారు.ఇలాంటి స్వచ్ఛంద కార్యక్రమంలు చేస్తూ ఎప్పుడు ఎక్కడ అన్యాయం జరిగినా అక్కడ ప్రత్యక్షం అయ్యి మంచి పనులు చేస్తున్న సోషల్ వర్కర్ శ్రీదర్ రెడ్డిని గ్రామ ప్రజలు అభినందిస్తున్నారు.

# ప్రత్యేక అధికారుల పాలనలో పేరుకపోతున్న పారిశుధ్యం

### తీవ్ర ఇబ్బందులు పడుతున్న గ్రామీణ ప్రజలు

### ఫిర్యాదు చేసిన పట్టించుకోని అధికారులు

### రోగాల బారిన పడుతున్న గ్రామీణ ప్రజలు

**సత్యమేవ జయతే పుల్కల్ ప్రతినిధి**గ్రామాలలో సర్పంచ్ల పాలన ముగియడంతో అట్టి స్థానాలలో ప్రత్యేక అధికారులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నియమించింది అయినప్పటికీ మండలంలోని ఆయా గ్రామాలలో మురుగునీరు ఏరులై పారుతుంది అట్టి మురికి కాలువలు శుభ్రపరచడంలో ప్రత్యేక అధికారులు పూర్తిగా విఫలం చెందాలన్న ఆరోపణలు గుప్పుమంటున్నాయి మురికి కాలువలు నిండి అట్టి నీటిపై దోమలు స్వేర విహారం చేయడంతో పలు గ్రామాల ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారు ఇట్టి విషయాన్ని పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన ఏ ఒక్క అధికారి స్పందించకపోవడంతో గ్రామీణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు పరిస్థితి ఇలాగే ఉంటే తమ ఆరోగ్యాలు పాడైపోయే ప్రమాదం ఉందని ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర



ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గ్రామాలలో నెలకొన్న పారిశుద్ధ్యన్ని తొలగించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు

## యూత్ ఫర్ సేవా సభ్యులు విద్యార్థులకు బ్యాగులు పంపిణీ



**సత్యమేవ జయతే బిమనూర్** విద్యార్థులకు విద్య సామాగ్రి పంపిణీ చేయడం అభినందనీయమని డవ్వార్ పాఠశాల హెడ్ మాస్టర్ మధుసూదన్ రెడ్డి, ఉపాధ్యాయులు సర్దార్, విఠల్ రెడ్డి అన్నారు. బుధవారం %చీు ణూూూ% , సాఫ్ట్వేర్ సంస్థ డైరెక్టర్ తిప్పరాజు సహకారంతో యూత్ ఫర్ సేవా సభ్యులు చంద్రశేఖర్ ఆచార్య అందించిన విద్య సామాగ్రిని అంమనూర్: విద్యార్థులకు బ్యాగులు పంపిణీ విద్యార్థులకు విద్య సామాగ్రి పంపిణీ చేయడం అభినందనీయమని డవ్వార్ పాఠశాల హెడ్ మాస్టర్ మధుసూదన్ రెడ్డి, ఉపాధ్యాయులు సర్దార్, విఠల్ రెడ్డి అన్నారు. బుధవారం %ణూూూ%, సాఫ్ట్వేర్ సంస్థ డైరెక్టర్ తిప్పరాజు సహకారంతో యూత్ ఫర్ సేవా సభ్యులు చంద్రశేఖర్ ఆచార్య అందించిన విద్య సామాగ్రిని అంబేద్కర్ సంఘం సభ్యులు అందజేశారు. ప్రభుత్వ బడుల్లో దాతల సహకారం అవసరమన్నారు. శిరోమణి, రమేష్, శ్రీనివాస్, ఎవన్, దావిద్ పాల్గొన్నారు.బేద్కర్ సంఘం సభ్యులు అందజేశారు. ప్రభుత్వ బడుల్లో దాతల సహకారం అవసరమన్నారు. శిరోమణి, రమేష్, శ్రీనివాస్, ఎవన్, దావిద్ పాల్గొన్నారు.

# బడుగు బలహీవర్గాల కు న్యాయం చేసే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ.




వికారాబాద్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీ అర్ధ సుధాకర్ రెడ్డి... సత్యమేవ జయతే. వికారాబాద్ టౌన్. టిపిసిసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు అసెంబ్లీ లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టినందుకు సమగ్ర కుల గణన సర్వే బిల్లు పెట్టినందుకు వికారాబాద్ లో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి పాలఅభిషేకం జరిగింది. అసెంబ్లీ స్పీకర్ కు ధన్యవాదలు తెలిపారు ఈ కార్ర్యమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ. మాజి మార్కెట్ చైర్మన్ రామచంద్ర రెడ్డి వికారాబాద్ టౌన్ ఎస్సీ సెల్ బక్క యాదగిరి నాయకులు జంగయ్య కిండొద్ది అంజయ్య బుచ్చయ్య ముతర్ షరీఫ్ రెడ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు

# కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి మొండి చేయి.

**-రాష్ట్రాల హక్కులను లాక్కునే**

**చర్యలు బడ్జెట్లో పెట్టిన బిజెపి.**

**కార్పోరేటీకరణ, ప్రైవేటీకరణ**

**కోసం బాటలు వేస్తున్న బీజేపీ**





**సత్యమేవ జయతే న్యూస్/నర్సాపూర్** %ాఖీ×% మెదక్ జిల్లా కార్యదర్శి అజయ్ కుమార్ మాట్లాడుతూ. కేంద్రం ప్రవేశ పెట్టిన బడ్జెట్లో దేశ విద్యారంగానికి మోదీ ప్రభుత్వం మొండి చేయి చూపింది. విద్యను మరింత కార్పోరేట్, ప్రైవేటు రంగానికి ధారదత్తం చేయడానికి బడ్జెట్లో చర్యలు తీసుకుంది. %+ఞా%లో 0.5% మరియు విద్యా రంగానికి ప్రతిపాదించిన బడ్జెట్ కంటే బడ్జెట్లో 2% తక్కువ కేటాయింపులతో, ప్రభుత్వం ఇచ్చిన "100 శాతం మంచి నాణ్యమైన పాఠశాల విద్య" మరియు "సమ్మిళిత వృద్ధి" అనే దాని వాగ్దానం విఫలమైంది. పి.ఎం.-పోషన్ పథకం (మధ్యాహ్న భోజన పథకం కూడా అత్యంత తక్కువ నిధులు కేటాయించిన దానిలో ఉంది) గతం కంటే విద్యారంగానికి బడ్జెట్ కేటాయింపులో నామమాత్రంగా రూ. 0.2% పెరిగింది. 1,2467.39 కోట్ల నుండి రూ. 1,2500 కోట్లు మాత్రమే విద్యారంగానికి నిధులు పెరిగాయి. ఈ నిధులు యే మాత్రం విద్యా అభివృద్ధి కోసం సరిపోవు. జూన్ 2024 లో వచ్చిన పోషన్ ట్రాకర్ డేటా ప్రకారం, భారతదేశంలో 17 శాతం (2.7 కోట్ల మంది పిల్లలు) తక్కువ బరువుతో, 36 శాతం మంది మందగించి, 6 శాతం మంది ఎలాంటి అవకాశం అందకుండా వృధాగా ఉన్నారని వెల్లడించింది, ఈ లెక్కన ప్రస్తుతం కేటాయించిన కేటాయింపులు ఒక పిల్లవాడికి 5 పైసల మాత్రమే పెరిగాయి. సాక్ష్యం అంగన్‌వాడీ పథకానికి కూడా ఇదే విధమైన తగ్గింపులు బడ్జెట్లో ఉన్నాయి. -ఈరోజు విద్యార్థులలో భారతదేశం ఎదుర్కొంటున్న తీవ్రమైన పోషకాహార లోపం సమస్యల పట్ల నిర్లక్ష్యానికి ఈ కేటాయింపులు అద్దం పడుతున్నాయి.ఇప్పటికే పాఠశాల విద్యకు దేశంలో నిధుల కొరత తీవ్రంగా వేధిస్తుంది.ఈ నేపథ్యంలో, పాఠశాల విద్యకు రూ. 73,008 కోట్ల నుంచి రూ. 78,572 కోట్లకు నిధుల కేటాయింపు చేశారు. నిధులు 500 కోట్లు పెంచిన సవరించిన అంచనాలలో తగ్గించకుండా చర్యలు తీసుకోవాలిప్రైవేటు రంగంలో పరిశోధకులు కోసం ఈ బడ్జెట్లో కేటాయింపులు పెరిగాయి.2024లో సైన్స్ అండ్ టెక్నాలజీ రంగంలో అభివృద్ధి కోసం 2024 బడ్జెట్లో ప్రకటించిన ప్రైవేట్ రంగ ఆధారిత పరిశోధన, అభివృద్ధి మరియు ఆవిష్కరణ చొరవ కోసం ప్రభుత్వం రూ. 20,000 కోట్లు కేటాయించింది, అదే సమయంలో ప్రభుత్వ పథకాలు రూ. 355 కోట్ల నుండి 7.89% పడిపోయాయి. కానీ రూ 327 కోట్లు ప్రైవేట్ సంస్థలకు మూలధనం ఇస్తూ వారి మార్కెట్ అవసరాలకు కేటాయింపులు ఉన్నాయి. ఈ రంగంలో సామాజిక రంగం సమస్యలు పై పరిశోధనలకు అవకాశం లేదు. ఇదొక ప్రమాదకర ధోరణి. సామాజిక రంగాన్ని విస్మరించి శాస్త్రీయ సాంకేతిక ఆవిష్కరణల పెరుగుతున్న ధోరణిని ఈ బడ్జెట్లో కనిపిస్తుంది.ఉన్నత విద్య కోసం 2025-26 బడ్జెట్ కేటాయింపులు నామమాత్రంగా రూ. 47619.77 కోట్ల నుండి రూ. 50077.95 కోట్లకు కేవలం 5% పెరుగుదలను చూపుతాయి, కానీ ఇది 5.22% ద్రవ్యోల్బణం రేటును లెక్కించినప్పుడు ఎటువంటి మార్పును చూపించదు. వాస్తవానికి, ఈ సంవత్సరం బడ్జెట్‌లో ఉన్నత విద్య వాటా 1% కంటే తక్కువగా ఉంది.కానీ వ్యయాన్ని చూసినప్పుడు అంచనాలు మరింత మసకబారుతున్నాయి.బడ్జెట్లో 10 కోట్ల నుండి 50 కోట్లకు బడ్జెట్ కేటాయింపులు పెరిగాయి. కానీ పెరిగినవి( ఐకెఎస్) "ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్స్" పేరుతో జ్ఞాన వేద విద్య పేరుతో తెలియని వేద విజ్ఞాన ఆవిష్కరణ పేరుతో తీవ్రమైన విద్యా వ్యయాలను తగ్గించడాన్ని మనం చూస్తున్నాము. ఐకెఎస్ పేరుతో దీనికి అధిక నిధులు కేటాయింపులు చేశారు.ఇలా ఆరెస్సెస్ భావాజాలానికి అనుగుణంగా వేద విద్య పేరుతో తీసుకున్న ఈచర్యలు చాలా ఖచ్చితంగా ఒక సైద్ధాంతిక ఎత్తుగడ, నకిలీ సైన్స్ మరియు సంఘ్ సంస్కరణలు ,వక్రీకరించిన చరిత్ర యొక్క సంస్కృతీ సంస్కరణల వైపు. ప్రపంచ స్థాయి ఇన్‌స్టిట్యూషన్స్ స్కీమ్, "స్థలమైన ప్రపంచ స్థాయి విద్యా మరియు పరిశోధన సౌకర్యాలను" ప్రోత్సహించే లక్ష్యంతో రూ. 1800 కోట్లు నుండి రూ. 475.12 కోట్లు ఉన్నత విద్యలో చేరిన 43 మిలియన్లకు పైగా విద్యార్థుల భవిష్యత్తును పణంగా పెట్టి ఒక దేశాన్ని వక్రీకరించిన పురాతన కాలం నాటి దృక్పథంలో రూపొందించాలనే ప్రభుత్వ లక్ష్యం స్పష్టంగా లేదు. ఈ విషయంలో అభివృద్ధి చెందిన దేశాలతో సమానంగా ఉండటం అసాధ్యమయ్యే స్థాయిలో భారతదేశం ఇప్పటివరకు సాధించిన విద్యావేత్తల మరియు పరిశోధనలలో పురోగతిని బలహీనపరచడానికి ప్రయత్నిస్తుంది.ఐఐటీలకు అదనపు మౌలిక సదుపాయాల కల్పన హామీ మూలధన వ్యయంలో 7% కోత విధించినది. ఇది బూటకానికి పరాకాష్ట. 2024-25లో 11.06 కోట్లు నుండి 10.27 కోట్లు వరకు. 2025-26లో. కేవలం ఐఐటీలు, ఐఐఎంలు మాత్రమే కాకుండా అన్ని ఇతర కేంద్రీయ విశ్వవిద్యాలయాల్లో మౌలిక సదుపాయాలు నాసిరకంగా ఉన్న నేపథ్యంలో వాటి అభివృద్ధి కోసం చర్యలు ఆర్థిక మంత్రి ప్రసంగంలో ఎలాంటి ప్రస్తావన కనిపించలేదు. 2023-24తో పోలిస్తే %ఖ+జ%కి నిధుల కేటాయింపుహా47% తక్కువగా ఉన్నందున, సెంట్రల్ యూనివర్శిటీలకు వచ్చే మొత్తం గ్రాంట్లలో 3% కంటే ఎక్కువ %ఎజుఖీూ% లోన్‌ల అసలు మరియు వడ్డీ కింద చెల్లించబడుతుంది. ఐఐటీలు, ఐఐఎస్ఈఆర్‌లు మరియు ఐఐఎంలకు గ్రాంట్ల విషయంలో కూడా ఈ పరిస్థితి భిన్నంగా లేదు. సెంట్రల్ యూనివర్శిటీలకు 2024-25లో 372 కోట్ల నుండి 2025-26లో 462 కోట్లకు పెరిగిన %ఎజుఖీూ% లోన్‌ల వాటా ప్రభుత్వ నిధులతో కూడిన విశ్వవిద్యాలయాలలోకి ప్రైవేట్ మూలధనం యెక్క పెరుగుతున్న ప్రవాహాన్ని గుర్తించింది, ఈ సంస్థల స్వయంప్రతిపత్తికి రాజీ పడే ప్రమాదం ఉంది. దేశంలో ఉన్నత విద్యను అభివృద్ధి చేయకపోవడంతో విద్యార్థులు అమెరికా, ఆస్ట్రేలియా, జార్జియా, చైనా, యు.కె. లాంటి దేశాలు వలసలు పోతున్నారు. దీని గురించి కనీస ప్రస్థావన బడ్జెట్లో లేదు. దేశంలో ఎన్.ఈ.పి. అమలు చేయాలంటే (4,82,100 కోట్లు) నిధులు అవసరం అని అంచనా వేసిన బిజెపి ఈ రకమైన నిధులు ఇవ్వలేదు. విద్యావేత్తలు, మేధావులు గత అనేక సంవత్సరాలు నుండి కోరుతున్నట్లు జి.డి.పి.లో 6% నిధులు కేటాయింపు కూడా లేదు. ఎన్ ఇ.పి.తో, ప్రభుత్వం విద్యను సరుకుగా మార్చడానికి తన చర్యలతో వేగవంతం చేస్తోంది, ఇది సమాజంలోని సంపన్న వర్గాలకు మరింత అందుబాటులో ఉండేలా చేస్తుంది, అదే సమయంలో అట్టడుగు నేపథ్యాల నుండి విద్యార్థులకు నిధులు సమకూర్చే విద్య నుండి మినహాయించే వాతావరణాన్ని ప్రోత్సహిస్తుంది. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ఇచ్చిన హామీలైన జిల్లాకో నవోదయ విద్యాలయం, సైనిక పాఠశాలలు, ఏకలవ్య పాఠశాల, ములుగు ట్రైబల్ యూనివర్శిటికి నిధులు కేటాయింపు లాంటి వాటికి చోటులేదు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అజయ్ కుమార్ ఎస్ఎఫ్ఐ నర్సాపూర్ మండల అధ్యక్షులు అర్జున్ సందీప్ తదితరులు పాల్గొన్నారు

## టెట్ అర్హతతో రైల్వేలో టీచర్ ఉద్యోగాలు!



హైదరాబాద్:ఫిబ్రవరి 05రైల్వే శాఖలోని ఆర్ఆర్బీ మినిస్టీరియల్, ఐసోలేటెడ్ కేటగిరీ పోస్టులకు దరఖాస్తు గడువు రేపటితో ముగు స్తుండటంతో తాజాగా కీలక ప్రకటన జారీ చేసింది.

ఈ క్రమంలో రైల్వే రిక్రూట్ మెంట్ బోర్డు (%==దీ%) దరఖా స్తు గడువు పెంపొందిస్తూ తాజా ప్రకటన జారీ చేసింది మేరకు దరఖాస్తు గడువు ఫిబ్రవరి 16, 2025వ తేదీ వరకు పొడిగించింది. దీంతో ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకోని అభ్యర్థులకు మరో అవకాశం కల్పించింది..

చివరి నిమిషం వరకు వేచి చూడకుండా వెంటనే దరఖాస్తు చేసుకోవాలని ఆర్ఆర్బీ అభ్యర్థులకు సూచించింది. ఈ నోటిఫికే షన్ ద్వారా పోస్ట్ గ్రాడ్యు యేట్ టీచర్లు, సైంటిఫిక్ సూపర్‌వైజర్, ట్రెయిన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్లు, చీఫ్ లా అసిస్టెంట్, పబ్లిక్ ప్రాసిక్యూటర్, ఫిజికల్ ట్రైనింగ్ ఇన్‌స్ట్రక్టర్, జూనియర్ ట్రాన్స్‌లేటర్, లైబ్రేరియన్, ప్రైమరీ రైల్వే టీచర్, అసిస్టెంట్ టీచర్ తదితర పోస్టులు మొత్తం 1036 వరకు భర్తీ చేయనున్నారు.

అర్హత గల అభ్యర్థులు ఫిబ్రవరి 16, 2025వ తేదీ రాత్రి 11.59 గంటలలోగా దరఖాస్తు చేసుకోవాలి.

పోస్టుల వివరాలు
పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్ పోస్టుల సంఖ్య : 187
సైంటిఫిక్ సూపర్‌వైజర్ పోస్టుల సంఖ్య: 03
ట్రెయిన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్లు పోస్టుల సంఖ్య: 338
చీఫ్ లా అసిస్టెంట్ పోస్టుల సంఖ్య: 54
పబ్లిక్ ప్రాసిక్యూటర్ పోస్టుల సంఖ్య: 20
ఫిజికల్ ట్రైనింగ్ ఇన్‌స్ట్రక్టర్ పోస్టుల సంఖ్య: 18
సైంటిఫిక్ అసిస్టెంట్/ ట్రైనింగ్ పోస్టుల సంఖ్య: 02
జూనియర్ ట్రాన్స్‌లేటర్ పోస్టుల సంఖ్య: 130
సీనియర్ పబ్లిసిటీ ఇన్‌స్పెక్టర్ పోస్టుల సంఖ్య: 03
స్టాఫ్ అండ్ వెల్ఫేర్ ఇన్‌స్పెక్టర్ పోస్టుల సంఖ్య: 59
మ్యూజిక్ టీచర్ పోస్టుల సంఖ్య: 10
ప్రైమరీ రైల్వే టీచర్ పోస్టుల సంఖ్య: 03
లైబ్రేరియన్ పోస్టుల సంఖ్య: 188
అసిస్టెంట్ టీచర్ పోస్టుల సంఖ్య: 02

## ఈనెల 8 ,9వ తేదీన జరగబోయే పరిశుద్ధ సిలువ గుట్ట జాతర మహెూత్సవానికి తెలంగాణ రాష్ట్ర టిజీఐఐసీ చైర్మన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి గారిని జాతర ఆహ్వాన పత్రిక ఇచ్చి జాతరకు రావాలని కోరిన గంగారం గ్రామ సేవకులు,



**సత్యమేవ జయతే- సంగారెడ్డి** సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం గంగారం టేకులపల్లి మధ్యలో ఉన్నటువంటి ఎత్తైన కొండపైన ఈ నెల 8,9వ తేదీన జరగబోయే పరిశుద్ధ శిలువకుంట జాతర మహెూత్సవానికి తెలంగాణ రాష్ట్ర టిజీఐఐసీ చైర్మన్ నిర్మల జయప్రకాష్ రెడ్డి గారిని గంగారం గ్రామ జాతర కమిటీ సంఘ పెద్దలు జాతర భావన పత్రిక ఇచ్చి జాతరకు రావాలని ఆమెను కోరారు. ఈ కార్యక్రమంలో గంగారం గ్రామ సంఘ పెద్దలు వనపర్తి భాస్కర్, వనపర్తి కిరణ్ కుమార్, ఇ. రవి, రమేష్ లు, అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ఆత్మ కమిటీ చైర్మన్ వై ప్రభు, సంగారెడ్డి జిల్లా సీనియర్ నాయకులు చిలకమర్రి నరసింహులు, కాంగ్రెస్ పార్టీ గంగారం గ్రామ అధ్యక్షుడు గోపాల్ యాదవ్, కొండాపూర్ మండలం కాంగ్రెస్ పార్టీ భోజనం అధ్యక్షుడు అశోక్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు మండల సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వేలమంది పోలీసుల పహారాల్లో డంపింగ్ యార్డ్ పనుల ప్రారంభం...

**రాత్రికి రాత్రి పోలీసులతో గ్రామాల ప్రజలను ఎక్కడికక్కడ నిర్బంధం.....**

**బిఆర్ఎస్ బిజెపి నాయకులను రాత్రి 12 గంటలకే ముందస్తు అరెస్టులు....**

**గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలో మాకొద్దు ఈ డంపింగ్ యార్డ్ అంటూ నాయకుల నిరసన వ్యక్తం...**

**నల్లవల్లి తదితర గ్రామాలలో పోలీసుల నిర్బంధం 144 సెక్షన్ అమలు...**








**సత్యమేవ జయతే - గుమ్మడిదల**వేలాదిమంది పోలీసు బనగాల పహారాలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు పనులను బుధవారం రాత్రి నుండి ప్రారంభించారు గుమ్మడిదల మండలం నల్లవల్లి పంచాయతీ పరిధిలోని పారానగర్ భూముల్లో ఈ దంపు యార్డ్ ఏర్పాట్లు చేయడంతో అటవీ ప్రాంతంలో ఉన్నటువంటి వన్యప్రాణులతో పాటు వ్యవసాయ ఆధారిత గ్రామాలు కలుషితమవుతాయని గత సుమారు ఐదు సంవత్సరాల నుండి ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయినప్పటికీ గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం పాలకులు నిలిపివేయగా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మళ్లీ డంపింగ్ యార్డ్ పనులను ప్రారంభించడం సబబు కాదని ఆయా గ్రామాల రైతు సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు వెంటనే డంపింగ్ యార్డ్ ఏర్పాటు పనులను నిలిపివేసి వ్యవసాయ ఆధారిత ప్రాంతాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని హెచ్చరించారు ఈ సందర్భంగా గుమ్మడిదల బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్ కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి లతోపాటు పలువురు నాయకులు గతంలో ప్రస్తుత జిల్లా మంత్రి దామోదర్ రాజనర్సిమను కలిసి వినతి పత్రాలు ఇచ్చినప్పుడు సాధ్యమైనంతపూర్తికి వ్యవసాయ ఆధారిత ప్రాంతాన్ని కాపాడుకుంటామని హామీ ఇచ్చి గుమ్మడిదల ప్రజలను మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్ మాట్లాడుతూ రాంకీ సంస్థ వాళ్ళ నుండి ఎంత కమిషన్లు తీసుకున్నావు మంత్రి రాజనర్సింహ గుమ్మడిదల ప్రజలకు సమాధానం చెప్పాలని హెచ్చరించారు మీకు మీ కుటుంబానికి గుమ్మడిదల ప్రజల ఉసురు తగిలి నాశనమై పోతారని ఆగ్రహం వ్యక్తం చేశారు వెంటనే గుమ్మడిదల వ్యవసాయ ఆధారిత ప్రాంతం నుండి హైదరాబాదుకు పాలు పెరుగు కూరగాయలు వివిధ రకాల పంటలు పండించి హైదరాబాద్ ప్రజలను బతికిస్తున్నామని ఇలాంటి రైతు పంట పొలాల వద్ద హైదరాబాద్ చెత్త తీసుకువచ్చి మా అటవీ ప్రాంతం అంతా కలుషితం చేయడం సబబు కాదని ఆవేదన వ్యక్తం చేశారు ఇట్టి విషయంలో గుమ్మడిదల బస్ స్టాప్ పరిధిలో మా ప్రాంతంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయొద్దు అంటూ నిరసనకు దిగిన బీఆర్ఎస్ బిజెపి తదితర నాయకులను అరెస్టులు చేయడం సబబు కాదన్నారు నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి నల్లవల్లి గ్రామ ప్రజలను పరామర్శించడానికి వచ్చి వారిని పరామర్శించిన అనంతరం ఉన్నత న్యాయస్థానం స్టేటస్కో ఆదేశాలను ప్రభుత్వ పోలీసు యంత్రాంగం బే ఖాదర్ చేస్తున్నారని పోలీసులపై మండిపడ్డారు ప్రశాంతంగా ఉన్న గ్రామాలలో హైదరాబాద్ చెత్తను తీసుకువచ్చి అటవీ ప్రాంతం కలుషితం చేయడం సబబు కాదని వాటి నుండి వెలువడిన వ్యర్థాలు నర్సాపూర్ రాయరావ్ చెరువులోకి వచ్చి దాని కింది ఆయకట్టు వ్యవసాయ ఆధారిత ప్రాంతం మొత్తం కుప్పకూలి పోతుందని హెచ్చరించారు పోలీసు ఉన్నతాధికారులతో మాట్లాడుతుండగా ప్రస్తుతం గ్రామంలో 144 సెక్షన్ అమల్లో ఉందంటూ ఏమైనా మాట్లాడాలంటే జిల్లా ఉన్నతాధికారులను కలిసి మాట్లాడండి అని చెప్పినప్పటికీ వినకపోవడంతో వెంటనే తనను కూడా అరెస్టు చేశారు ఇదిలా ఉండగా గ్రామంలో పోలీసు యంత్రాంగం తిరుగుతూ గ్రామం అంతా 144 సెక్షన్ అమల్లో ఉండడంతో ఎక్కడ కూడా ప్రజలు గ్రామస్తులు గుమ్మిగుడి నిలబడద్దని హెచ్చరికలు జారీ చేయడం మళ్ళీ గత నక్సలిజం వాతావరణాన్ని తలపించే విధంగా తయారైందని గ్రామస్తులంతా ఆందోళన చెందుతున్నారు వెంటనే సంబంధిత రాష్ట్ర ప్రభుత్వ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని ఈ డంపింగ్ యార్డ్ ను వెంటనే నిలిపివేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరుతూ మహిళలు రైతులు భారీ సంఖ్యలో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అర్ధరాత్రి నుండి డంపింగ్ యార్డ్ ఏర్పాటు పనులను పరిశీలిస్తున్న జిహెచ్ఎంసి అధికారులు అడిషనల్ కమిషనర్ రఘు ప్రసాద్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి తోపాటు పోలీస్ వివిధ ఉన్నత స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు

## 540 వా ఉర్సె షరీఫ్ (ఊర్స్)



**సత్యమేవ జయతే కొండాపూర్**కొండాపూర్ మండలం అలియాబాద్ గ్రామంలో మూడు రోజుల నుండి (540 వా షరీఫ్ )ఊర్స్ ఉత్సవాలు సర్పంచ్ ఫయాం ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమైన సందర్భంగా సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారి తనయుడు చింతా సాయినాథ్ గారు పురుషుల పాల్గొని అల్లాహ్ కు ప్రత్యేక పూజలు చేసి ఆశీర్వచనాలు పొందినారు. ఇట్టి ఉర్సు కార్యక్రమం లో మండల నాయకులు,మ్యాకం విటల్, గోవర్ధన్ రెడ్డి, నసిరుద్దీన్, గ్రామ ఉపసర్పంచ్, పోచయ్య, గ్రామస్తులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## బడుగు బలహీవర్గాల కు న్యాయం చేసే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ



. వికారాబాద్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీ అర్థ సుధాకర్ రెడ్డి... సత్యమేవ జయతే. వికారాబాద్ టౌన్. టిపిసిసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు అసెంబ్లీ లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టినందుకు సమగ్ర కుల గణన సర్వే బిల్లు పెట్టినందుకు వికారాబాద్ లో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి పాలఅభిషేకం జరిగింది. అసెంబ్లీ స్పీకర్ కు ధన్యవాదలు తెలిపారు ఈ కార్ర్యమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ. మాజి మార్కెట్ చైర్మన్ రామచంద్ర రెడ్డి వికారాబాద్ టౌన్ ఎస్సీ సెల్ బక్క యాదగిరి నాయకులు జంగయ్య కిండొద్ది అంజయ్య బుచ్చయ్య ముతర్ షరీఫ్ రెడ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు

## నర్సాపూర్ పట్టణ బంధు ను విజయవంతం చేయండి



**సత్యమేవ జయతే న్యూస్ /నర్సాపూర్** నర్సాపూర్ పట్టణంలో ప్రతి షాపు ను తిరిగి రేపటి బందును విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన నాయకులు ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ అశోక్ గౌడ్ గారు మాజీ కౌన్సిలర్ లు గోడ రాజేందర్ పంబాల రామచందర్ సంఘసాని సురేష్ పంబాల బిక్షపతి బాల్రెడ్డి ఆంజనేయులు గౌడ్ సిపిఐ జిల్లా కార్యదర్శి కాలే క్ రమణారావు సత్యం గౌడ్ అంజి గౌడ్ జ్ఞానేశ్వర్, రాకేష్ జాన్ రత్నం వేణుగోపాల్ కొత్త శీను నరేందర్ శ్రీకాంత్ ఫైజాన్, సైఫ్ అలీ ఆంజనేయులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

## సిర్పూర్ నియోజకవర్గం మహిళా సాధికారత కార్యక్రమం



**సత్యమేవ జయతే – సిర్పూర్ కాగజ్ నగర్**

సిర్పూర్ కాగజ్ నగర్ : సిర్పూర్ నియోజకవర్గం మహిళా సాధికారత కార్యక్రమంలో భాగంగా నేడు కౌటాల మండల్ కన్నెపల్లి మరియు బోధంపల్లి గ్రామాలలో మహిళలతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.

స్వయం ఉపాధి మరియు వస్తువుల తయారీపై శిక్షణ కార్యక్రమం గురించి మహిళలకు వివరించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మహిళా కో కన్వీనర్ చినర్కర్ కమల, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు కాశిపాక రాజు, కౌటాల మండల అధ్యక్షులు నాగపురే బందు పటేల్, నాయకులు రామటెంకి నవీన్, మహిళా నాయకులు తాండ్ర వరలక్ష్మి అక్క, పెరిక లావణ్య, మరియు సోషల్ మీడియా సభ్యులు దొబ్బల మంగేష్ పాల్గొన్నారు.

## కులగణన సర్వే తప్పుడు తడకలు కాకి లెక్కలు..

**- ఇచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీలకు రిజర్వేషన్ లు కల్పించాలి....**

**- జోగులాంబ గద్వాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు**

**- బాసు హనుమంతు నాయుడు**



**సత్యమేవ జయతే జోగులాంబ గద్వాల్** జోగులాంబ గద్వాల్ : రాష్ట్ర ప్రభుత్వం జరిపించిన కులగణన సర్వే తప్పులతడకగా,కాకి లెక్కలతో అశాస్త్రీయంగా ఉందని బాసు హనుమంతు నాయుడు అన్నారు.... కులగణన సర్వే పై బుధవారం వారు మీడియా కు ఓ ప్రకటనను విడుదల చేశారు.... ం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పదేళ్లలో తెలంగాణ జనాభా కేవలం 2లక్షలు మాత్రమే పెరిగిందని ఈ ద్వారా పేర్కొనడం విడ్డూరంగా ఉందని బాసు హనుమంతు నాయుడు వ్యాఖ్యానించారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 2014లో జరిపించిన ఎస్ కే ఎస్ ప్రకారం బీసీలు (ముస్లింలలోని బీసీలు కాకుండా) 52% అని నిర్ధారణ కాగా,అదిప్పుడు 46%శాతమేనని ప్రభుత్వం వెల్లడించడం,6% తగ్గించి చూపడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు.బీసీల జనాభాను తగ్గించి చూపడమే కాక,ఈ తప్పులతడక సర్వే నివేదికను మంత్రిమండలి ఆమోదించడం,చట్టసభల్లో ప్రవేశపెట్టి ప్రజలకు తప్పుడు సమాచారమిచ్చి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడం తీవ్ర అభ్యంతరకరమన్నారు.రాజ్యాధికారంలో బీసీలను భాగస్వాములను చేయాలన్న చిత్తశుద్ధి అధికార పార్టీలో పూర్తిగా లోపించిందని హనుమంతు నాయుడు మండిపడ్డారు.కామారెడ్డి డిక్లరేషన్ ను అమలు చేసే ఉద్దేశం ఈ ప్రభుత్వానికి ఏ కోశానా కూడా లేదనేది ఈ అశాస్త్రీయ కులగణన సర్వేతో తేటతెల్లమయ్యిందన్నారు.బీసీల పట్ల కాంగ్రెస్ పాలకులకు చాలా చులకన భావం నెలకొందని చెప్పడానికి మంత్రిమండలి కూర్పే ఒక ప్రబల నిదర్శనమని అన్నారు.బీసీలలో అత్యధిక సంఖ్యలో ఉన్న మున్నూరుకాపు,యాదవ్, ముదిరాజ్,కుర్మలకు మంత్రివర్గంలో చోటివ్వకపోవడం,రాజ్యాధికారంలో న్యాయమైన వాటా దక్కకపోవడం శోచనీయమని ఆవేదన వ్యక్తంచేశారు.కులగణన సర్వేలో చోటుచేసుకున్న తప్పులను వెంటనే సరిదిద్దాలని,ఇచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% రిజర్వేషన్స్ కల్పించాలని,కేబినెట్ విస్తరణలో నలుగురు బీసీలకు స్థానం కల్పించాలని కాంగ్రెస్ పార్టీని డిమాండ్ చేశారు.అన్ని రంగాలలో తీవ్ర అన్యాయానికి గురవుతున్న బీసీలను బీఆర్ఎస్ మరింత సంఘటితపరుస్తూ న్యాయమైన హక్కులు,వాటా కోసం నిరంతరం పోరాడుతుందని బాసు హనుమంతు నాయుడు స్పష్టం చేశారు.

## తెలంగాణ రాష్ట్ర బిజెపి కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమానికి వెళ్తున్న భేరి రామచందర్ యాదవ్ ని అడ్డుకున్న పోలీసులు



**సత్యమేవ జయతే – హైదరాబాద్** హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రం 33 జిల్లాల్లో యాదవులకు ఒక్క అధ్యక్ష పదవి కూడా ఇవ్వకుండా అన్యాయం చేసిన బిజెపి కార్యాలయం ముందు యాదవుల బీసీ సంఘాల ధర్నా.

బీసీ కులాల బీసీ సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ మరియు యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు పాములేటి యాదవ్ ఆధ్వర్యంలోధర్నా చేస్తుండగా పోలీసులు అడ్డుకోవడం జరిగింది. యాదవ నాయకులు అభిమానులు కార్యకర్తలు ధర్నా చేస్తుండగా పోలీసులు అడ్డుకొని వెలగొట్టడం చెల్లాచెదురు చేయడం ఆ తర్వాత పోలీసుల చేతికి చిక్కిన యాదవ హక్కుల పోరాట సమితి ఉపాధ్యక్షులు పాములేటి యాదవ్ తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ మరియు సపోర్టుగా వచ్చిన బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ను బిజెపి ఆఫీసు వద్ద అరెస్ట్ చేసి కొద్ది సేపటి తర్వాత వదిలివేయడం జరిగింది. మేకల రాములు తెలంగాణ రాష్ట్ర యాదవ హక్కుల పోరాట సమితి అధ్యక్షుల పిలుపు మేరకు ఈరోజు బేరి రామచంద్ర యాదవ్ పాములేటి యాదవ్ ఆర్కే సాయన్న బీసీ ఫెడరేషన్ నాయకులు కార్యకర్తలు ధర్నాలో పాల్గొనడం పోలీసులు అడ్డుకోవడం చెల్లా చెదురు చేయడం జరిగింది యాదవులకు అన్యాయం జరిగిందని 33 జిల్లాల్లో ఒక్క అధ్యక్ష పదవి కూడా ఇవ్వలేదని కేంద్ర పార్టీ కార్యాలయంలో కూడా కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో ఒక్క ముఖ్యమైన పదవి కూడా ఇవ్వలేదని పోలీసులకు తెలియజేస్తూ వాగ్ వివాదానికి దిగారు అక్కడి నుంచి పోలీసులు పంపి వేసిన తర్వాత మోజంజాయి మార్కెట్ వద్ద బైఠాయించి గేటు వద్ద ఈ సందర్భంగా బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ ముఖ్యంగా బిజెపి పార్టీ బీసీ ముఖ్యమంత్రి అని నినాదం చేస్తూనే బీసీలకు ముఖ్యంగా యాదవులకు అన్యాయం చేయడం సహించరానిదని చెప్పడం జరిగింది ముఖ్యమైన పదవుల్లో ఏ ఒక్క యాదవ కులానికి 33 జిల్లాల్లో కూడా ఒక్క అధ్యక్ష పదవి కూడా ఇవ్వని బిజెపి పార్టీని గుణపాఠం చెప్తామని రాష్ట్రంలో యాదవుల సత్తా ఏమిటో చూపిస్తామని బేరీ రామచందర్ యాదవ్ తెలియజేశారు పాములేటి యాదవ్ గారు మాట్లాడుతూ యాదవులకు అన్యాయం చేస్తే ధర్నాలు చేయడమే కాకుండా మేము రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేసి యాదవుల హక్కులను మేము సాధించుకుంటామని అన్యాయం జరిగితే సహించేది లేదు మేము న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామని యాదవ కుల నాయకులకు సంఘాలకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచందర్ గారికి సపోర్టుగా బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు సాయన్న మాట్లాడుతూ బీసీలకు న్యాయం జరిగే వరకూ పోరాటం ఆగదని కాంగ్రెస్ పార్టీ కూడా 42% కామారెడ్డి డిక్లరేషన్లు రిజర్వేషన్ ఇస్తామని ఇప్పుడు మాట మార్చి మా పార్టీ వాళ్లకు బీసీలకు 42 శాతం సీట్లు ఇస్తామని అనడం సోచనియంఈ అన్యాయాన్ని మేము సహించం బిజెపి పార్టీలో అగ్రవర్ణాలకు పెద్దపీట వేస్తూ కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ రాష్ట్ర వ్యాప్తంగా కార్యవర్గాలు ఏర్పాటు చేయడంలో యాదవులకి కాకుండా ప్రతి బీసీలకు ఒక్కరికి అన్యాయం జరిగిందని న్యాయం జరిగే వరకు బీసీల పోరాటం ఆగదని బీసీల సత్తా ఏంటో మీరు కళ్లారా చూస్తారని స్థానిక ఎన్నికల్లో మీ పార్టీ వాళ్ళను ఓడించడమే ఏకైక లక్ష్యంగా ముందుకు పోతామని తెలియజేశారు ఈ విధంగా ధర్నా కార్యక్రమం రసాభాసగా చేసిన పోలీస్ డిపార్ట్మెంట్ ఒక గ్రూపు వారిని యాదవ సంఘం హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు రాములు మిగతా నాయకులను అరెస్ట్ చేసి బండ్లగూడ పోలీస్ స్టేషన్కు తరలించడం హక్కుల కోసం పోరాటం చేస్తే బీసీలకు ఇంత అన్యాయం చేస్తారా...అని ప్రశ్నించడం జరిగింది.

## ధరణి, మీ సేవలో పెండింగ్ దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలి: సంగారెడ్డి జిల్లా కలెక్టర్

**హెచ్ఎండిఏ పరిధిలో 675 చెరువుల మ్యాపులు సిద్ధం చేయాలి.**

**ఫిర్యాదులు రాకుండా సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలి.**



**సత్యమేవ జయతే –సంగారెడ్డి** ధరణి, మీసేవ లో పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి అనే జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ అధికారులు, ఇరిగేషన్ అధికారులు, సర్వే ల్యాండ్ రికార్డు అధికారుల తో జిల్లాకలెక్టర్ క్రాంతి వల్లూరు సమీక్ష సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. అధికారులు ప్రజలకు అందుబాటులో వుండాలి , ప్రజలకు ఇబ్బందులు కలిగించవద్దని , ప్రజల నుండి ఎటువంటి ఫిర్యాదులు తన వద్దకు రాకూడదని అన్నారు. అధికారుల పనితీరుపై నిరంతరం నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్క అధికారి పని తీరు ఫీడ్బ్యాక్ తన వద్ద ఉన్నట్లు తెలిపారు. ధరణి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. అన్ని మాడ్యుల్స్ లో దాఖలైన ధరణి దరఖాస్తులను పెండింగ్ ఉంచకుండా వెంటనే పరిష్కరించేందుకు చొరవ చూపాలి అన్నారు. సక్సేషన్, పెండింగ్ మ్యూ టేషన్ వంటి దరఖాస్తులను అవసరమైన రికార్డులు క్షుణ్ణంగా పరిశీలించి ఆర్డీవో స్థాయిలో పూర్తిగా పరిశీలించిన తరువాత నే కలెక్టరేట్ కు పంపించాలి. రెవెన్యూ అధికారులతో, మీసేవ సంబంధించిన ఆన్లైన్ సమస్యలపై ఇప్పటివరకు పరిష్కరించిన దరఖాస్తుల వివరాలు , పెండింగ్ వివరాలు ఆరా తీశారు. పెండింగ్ ఉన్న దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని అధికారులకు సూచించారు. , మీసేవ దరఖాస్తులు, కుల ,ఆదాయ ధ్రువీకరణ పత్రాలు జారీ చేయడం అలసత్వం వహించకుండా నిర్ణీత వ్యవధిలో

అందించాలని ఆదేశించారు .చెరువులు ఆక్రమణకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ , రెవెన్యూ ,సర్వే ల్యాండ్ రికార్డు అధికారులను ఆదేశించారు . హెచ్ఎండిఏ పరిధిలో 675 చెరువుల కు సంబంధించిన డిజిటల మ్యాపులు సిద్ధం చేయాలన్నారు . ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు, చంద్రశేఖర్ , మాధురి , ఏ డి సర్వే ల్యాండ్ అధికారి అవినాష్ నాయక్ , ఆర్డీఓ రవీంధర్ రెడ్డి , ఈ ఈ ఇరిగేషన్, తహసీల్దార్లు , కలెక్టరేట్ సెక్షన్ అధికారులు పాల్గొన్నారు.

## చందాపూర్ నుండి జప్తిలింగరెడ్డిపల్లి వరకు స్వంత నిధులతో కటుకల్వ పూడిక తీత పనులు





### -జప్తిలింగారెడ్డిపల్లి చెరువులోకి నీటి విడుదల చేసిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి



**సత్యమేవ జయతే –దుబ్బాక** కూడ వెల్లి వాగు చందాపూర్ నుండి జప్తి లింగారెడ్డి పల్లి గ్రామ తుంగ చెరువులోకి వెళ్లే కట్టు కాలువ గత మూడు సంవత్సరాల నుండి సరైన నిర్వహణ లేక గండ్లు పడి కాలువలో పిచ్చి మొక్కలు లేచి నీరు రాకుండా పోయింది ఇట్టి విషయాన్ని గ్రామ ప్రజలు గ్రామ కాంగ్రెస్ నాయకులు దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించి జెసిబి ని పంపించి గండ్లు పూడ్చి కాలువలోని మట్టి పిచ్చి మొక్కలు గత మూడు రోజుల నుంచి తొలగింపజేసి బుధవారం కూడవెల్లి వాగు నుండి కట్టుకలువలోకి నీరు విడుదల చేయడం జరిగింది, ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తామని తదనుగుణంగా మల్లన్న సాగర్ నుండి కూడవెల్లి వాగులోకి నీటిని విడుదల చేయించడం జరిగిందని అదేవిధంగా జప్తి లింగారెడ్డిపల్లి గ్రామ చెరువులోకి కూడ వెల్లి వాగు నుండి నీటిని విడుదల చేయడం జరిగిందని తెలిపారు ఇట్టి కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గాంధారి లతా నరేందర్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి మాజీ సర్పంచ్ చిలువేరు రామ్ రెడ్డి.జిల్లా నాయకులు నిరంజన్ రెడ్డి.చందా సత్తయ్య. చందనేని యాదయ్య.భూపాల్ రెడ్డి.ఇందిరమ్మ కమిటీ సభ్యులు చంద్రయ్య.కనకయ్య. తిరుమల్.కొండల్ రెడ్డి. రాజిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి జగనాథరెడ్డి.మల్లయ్య. తదితరులు పాల్గొన్నారు



**సత్యమేవ జయతే –మంచిర్యాల** మంచిర్యాల శాసన సభ్యులు శ్రీ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి కొక్కిరాల సురేఖ గారి ఆదేశానుసారం..కుల సర్వేని నిన్న అసెంబ్లీలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆమోదించిన సందర్భంగా ఈరోజు మంచిర్యాల పట్టణంలోని లక్ష్మీ టాకీస్ వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు పాలాభిషేకం చేసి టపాకాయలు కాల్చి, మిఠాయిలు పంపిణీ చేసిన సంబరాలు చేసుకున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు..ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, మహిళా నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు, విద్యార్థి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

సత్యమేవ జయతే



# వర్గీకరణ ఎవరికి వ్యతిరేకం కాదు



## ఉద్యమానికి నాయకత్వం వహించిన మందకృష్ణ మాదిగ కి అభినందనలు

**సత్యమేవ జయతే ఉమ్మడి వరంగల్ జిల్లా**షెడ్యూల్ కులాల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించడంతోపాటు షెడ్యూల్ కులాలను ఏ.బీ.సీ కేటగిరీలుగా రిజర్వేషన్లు అమలు చేస్తామని ప్రకటించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మాదిగ మాదిగ ఉపకులాల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగఫలాలు, రిజర్వేషన్లు జనాభా దామాషా ప్రకారం అమలు కావాలని అన్ని వర్గాలకు అందాలని గత 30 సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో దండోరా ఉద్యమం జరిగిందని తెలిపారు. దండోరా ఉద్యమానికి అన్ని రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలతో పాటు సమాజమంతా కూడా సంఘీభావం తెలిపిందని అన్నారు. గత 30 సంవత్సరాలుగా అన్ని ప్రభుత్వాలు, రాజకీయ పార్టీలు మద్దతు తెలిపినా కొన్ని న్యాయపరమైన సమస్యల వల్ల వర్గీకరణ కాలేదని వెల్లడించారు. 2024 ఆగస్టు ఒకటో తేదీన సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పు ఇచ్చిందని, ఏడుగురు న్యాయమూర్తులతో కూడిన ధర్మశానం రాజ్యాంగానికి లోబడి వర్గీకరణ చేపట్టవచ్చని వెల్లడించిందని తెలిపారు. తీర్పు వెలువడిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి కేబినెట్ సబ్ కమిటీని వేసి, దీనిపై ప్రజాభిప్రాయాన్ని సేకరించడానికి ఏకసభ్య కమిషన్ వేశారని అన్నారు. ఏకసభ్య కమిషన్ కేబినెట్ సబ్ కమిటీకి అందజేసిన నివేదికను సబ్ కమిటీ ఆమోదించి అసెంబ్లీలో ప్రవేశపెట్టడం జరిగిందని పేర్కొన్నారు. అసెంబ్లీలో అన్ని రాజకీయ పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించడమే కాకుండా ఎస్సీ వర్గీకరణకు పూర్తి మద్దతు తెలిపారని అన్నారు. 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటానికి ఫలితం లభించిందని, మాదిగ మాదిగ ఉపకులాల కల సాకారమైందని ఆనందం వ్యక్తం చేశారు. షెడ్యూల్ కులాల వర్గీకరణ ఎవరికి వ్యతిరేకం కాదని, షెడ్యూల్ కులాల్లో ఉన్న అందరం కూడా అన్నదమ్ములమేనని స్పష్టం చేశారు. షెడ్యూల్ కులాలలో ఉన్న అసమానతులను సరిచేయడమే వర్గీకరణ యొక్క ముఖ్య ఉద్దేశమని వివరించారు. చేవెళ్ల సభలో ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే షెడ్యూల్ కులాలకు 18 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని ప్రకటించారని కాబట్టి జనాభా ప్రాతిపదికన తక్షణమే షెడ్యూల్ కులాల రిజర్వేషన్లను 15% నుండి 18 శాతానికి పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇది మాకు రాజ్యాంగం కల్పించిన హక్కు అని ఎవరో బిక్ష పెట్టాల్సిన అవసరం మాకు లేదని స్పష్టం చేశారు. మా హక్కును మాత్రమే మేము అడుగుతున్నామని జనాభా ప్రకారం రిజర్వేషన్లు పెంచి ఏమాత్రం కాలయాపన లేకుండా తక్షణమే అమలుకు కార్యాచరణ రూపొందించాలని ప్రభుత్వాన్ని కోరారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా ఏ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రాని సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు వచ్చి వర్గీకరణను అమలు చేసే ప్రణాళికను రూపొందించడం సంతోషించదగిన విషయమని తెలిపారు. దేశంలో సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎవరైతే వెనుకబడి ఉన్నారో, అనేక దశాబ్దాలుగా అణిచివేయబడి ఉన్నారో, గ్రామాలలో అంటరానితనాన్ని అనుభవిస్తున్నారో, అవమానాలు భరిస్తున్నారో వాళ్లందరికీ జీవితంపై భరోసా కల్పించేందుకు రాజ్యాంగంలో విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లు కల్పించి సమానత్వాన్ని సాధించే దిశగా రిజర్వేషన్లు పొందుపరచడం జరిగిందని వెల్లడించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మనందరికీ ఆరాధ్య దైవమని అన్నారు. రాజ్యాంగం ద్వారా రిజర్వేషన్లు సంక్రమించడం ద్వారానే ఈరోజు దళితుల జీవితాల్లో వెలుగులను నిండాయని తెలిపారు. 30 ఏళ్ల పాటు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో దండోరా ఉద్యమానికి నాయకత్వం వహించి అనేక రకాల ఒడిదుడుకులను ఎదుర్కొని వర్గీకరణ సాధించేంతవరకు ఉద్యమానికి నాయకత్వం వహించిన మందకృష్ణ మాదిగ కి అభినందనలు తెలియజేశారు. 30 సంవత్సరాల మా పోరాటానికి, సుప్రీంకోర్టు తీర్పును శిరసావహిస్తూ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి ని బలపరుస్తూ...
# వి. నరేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా...





**సత్యమేవ జయతే**-కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల, సిరిసిల్ల జిల్లా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో...కరీంనగర్ ఇ.ఎన్ గార్డెన్స్ లో ఏర్పాటు చేసినటువంటి ఆత్మీయ సమ్మేళనం లోఎమ్మెల్సీఅభ్యర్థి శ్రీ వి. నరేందర్ రెడ్డి గారితో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నతెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ జక్కిడి శివ చరణ్ రెడ్డి గారు.... అడుగడుగునా ఘన స్వాగతం పలికిన యువజన కాంగ్రెస్ నాయకులు...ఈ సందర్భంగా జక్కిడి శివ చరణ్ రెడ్డి గారు మాట్లాడుతూ... విద్యావంతుడు ఉపాధ్యాయుడు ఎన్నో విద్యా సంస్థలు ఏర్పాటు చేసి ఎంతో మందికి గొప్ప భవిష్యత్తును మంచి విద్యను అందిస్తూ...ఎంతో మంది విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసిన వ్యక్తి, %మీాజ% అభ్యర్థి వి. నరేందర్ రెడ్డి గారి గెలుపును యువజన కాంగ్రెస్ నాయకులు ప్రతిష్టాత్మకంగా తీసుకొని యువజన కాంగ్రెస్ నాయకులంతా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని కోరారు...ఈ ఎమ్మెల్సీ ఎన్నిక యువజన కాంగ్రెస్ భుజాల వేసుకొని అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించి రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారికి బహుమతిగా ఇస్తామని జక్కిడి శివచరణ్ రెడ్డి గారు తెలపడం జరిగింది... ఈ కార్యక్రమం లో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిలు, రాష్ట్ర కార్యదర్శులు ఉమ్మడి కరీంనగర్ జిల్లా నియోజకవర్గ మరియు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మరియు పూర్తి కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు....







## మళ్లీ మాకు అన్యాయం



హైదరాబాద్/పంజాగుట్ట : ప్రభుత్వం ప్రతిపాదించిన ఎస్సి వర్గీకరణ రిజర్వేషన్ల వాటాల్లో మాదిగలకు అన్యాయం జ రిగిందని ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆరోపించారు. వర్గీకరణ లో తమకున్యాయంగా 11శాతందక్కాల్సిన వా టా 9 శాతంగా నిర్ణయించడం సరికాదని అ న్నారు. జనాభా పంరంగా కాని, వెనకబాటుపరంగా కాని ఎలా చూసినా మాదిగలకు 11 శా తం రిజర్వేషన్లు దక్కాలని ఆయనన్నారు. ప్ర భుత్వం దీనిపై దృష్టి సారించి రిజర్వేషన్ల పంపిణీలోని లోపాలను సరిద్దిద్ది ముందుకు వెళ్లాలని ఆయన సూచించారు. ఎస్సి వర్గీకరణకు రాష్ట్ర అసెంబ్లీ ఆమోదం తెలిపిన నేపథ్యంలో మందకృష్ణ బుధవారం హైదరాబాద్ లో మీడియాతో మాట్లాడారు. ఏ ప్రాతిపదిక తీసుకున్నా మాదిగలకు 11 శాతం రిజర్వేషన్లు రావాలి. కాని ప్ర భుత్వం ప్రతిపాదించిన దాంట్లో తమకు 9 శా తమే దక్కుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. 15 లక్షలు ఉన్న మాదిగలకు 5 శాతం రిజర్వేషన్లు ఇస్తే 32 లక్షలకు పైగా ఉన్న మాదిగలకు 11 శాతం రావాల్సిందేనని అన్నారు.

వర్గీకరణలో మాలలు కుట్రకు పాల్పడ్డారని, మాదిగలకు రిజర్వేషన్లు తగ్గడానికి వివేక్ కారణమని మందకృష్ణ మాదిగ ఆరోపించారు. మాదిగల హక్కులను కాపాడాల్సిన మంత్రి దామోదర రాజనర్సింహ ఏ మాత్రం పట్టించుకోలేదని విమర్శించారు. రాజనర్సింహా మాదిగలకు ప్రతినిధి ఏమాత్రం కాజాలరని, ఆయనను మంత్రివర్గం నుంచి తొలగించి మంత్రివర్గ విస్తరణలో ఇద్దరు మాదిగలను మంత్రివర్గంలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్సి వర్గీకరణకు సంబంధించి తమిళనాడు, పంజాబ్, హర్యానా రాష్ట్రాల్లో పరిశీలించారని ఆయా రాష్ట్రాల్లో ఎస్సి రిజర్వేషన్లను రెండు గ్రూపులుగానే వర్గీకరించారని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలోనూ మాదిగ, మాలలను రెండు గ్రూపులుగా విభజించాలని ఆలా కాని పక్షంలో నాలుగు గ్రూపులుగా వర్గీకరించాలని మ ందకృష్ణ డిమాండ్ చేశారు. వర్గీకరణకు షమీమ్ అఖ్తర్ కమిషన్ సిఫార్సు చేయడం, రిజర్వేషన్ల వర్గీకరణకు అనుకూలంగా ప్రభుత్వం నిర్ణం తీసుకోవడాన్ని స్వాగతించిన మండకృష్ణ, క్రిమిలేయర్‌కు కమిషన్ చేసిన సిఫార్సును ప్రభుత్వం
తిరస్కరించిందని, అదేవిధంగా న్యాయంగా మాదిగలకు రావాల్సిన 11 శాతం రిజర్వేషన్లు కల్పించడంలోనూ ప్రభుత్వం లోపాలను సవరించుకోవాలని కోరారు. ఈనెల 7న ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో నిర్వహించ తలపెట్టిన 'లక్ష డప్పులు, వెయ్యి గొంతులు' కార్యక్రమం వాయిదా వేస్తున్నట్లు మందకృష్ణ మాదిగ ప్రకటించారు. ఆ కార్యక్రమం 15 రోజుల్లోగా నిర్వహిస్తామని తేదీ, స్థలాన్ని తర్వాత ప్రకటిస్తామని ఆయన చెప్పారు. ఇది సాంస్కృతిక కార్యక్రమమని రిజర్వేషన్ల వర్గీకరణతో దీనికి సంబంధం లేదని అయినా ప్రభుత్వం అనుమతివ్వలేదని ఆయనన్నారు.

## బిసిలకు కాంగ్రెస్ వెన్నుపోటు

### కులగణనలో బిసి జనాభా తగ్గించి చూపారు బిఆర్ఎస్ సర్వేలో 1.85కోట్ల మంది బిసిలు ఉంటే..ఈ సర్వేలో 1.64లక్షలకు తగ్గించారు లక్షలాది మంది వివరాలు సేకరించకుండానే కులగణన సక్సెస్ అని పార్లమెంట్‌లో అబద్ధం చెబుతారా? బిసిలకు 42శాతం రిజర్వేషన్లు ఇచ్చే ఉద్దేశం కాంగ్రెస్‌కు లేదు ఇక ఏ ఎన్నికల్లోనూ కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మరు రాహుల్‌గాంధీకి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ లేఖ



హైదరాబాద్ : తెలంగాణలో కులగణన స ర్వేను కాంగ్రెస్ సర్కారు విజయవంతంగా పూర్తి చేసిందని రాహుల్ గాంధీ లోక్‌సభలో పేర్కొనడం పార్లమెంటును త ప్పుదోవ పట్టించడమేనని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెం ట్ కెటిఆర్ మండిపడ్డారు. పదేళ్ల క్రితం అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో బిసిల సంఖ్య 1 కోటి 85 లక్షలుగా తేలిందని, రాష్ట్ర జనాభాలో ఇది 51 శాతంగా వచ్చిందని గుర్తుచేశారు. ఇక మైనారిటీల్లో ఉన్న బిసిలను కూడా కలిపితే బిసిల సంఖ్య ఏకంగా 61 శాతానికి చేరిందని స్పష్టం చేశారు. అలాంటిది పదేళ్ల తరువాత కాం గ్రెస్ సర్కారు కులగణన సర్వేలో బిసిల జనాభా 1 కోటి 64 లక్షలకు ఎలా తగ్గిందని, 46 శాతానికి ఎలా పడిపోయిందో చెప్పాలని రాహుల్ గాంధీని కెటిఆర్ సూటిగా ప్రశ్నించారు.ఈ మేరకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి బుధవారం బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ లేఖ రాశారు. గత దశాబ్దకాలంలో బలహీన వర్గాల జనాభా తగ్గినట్టు చూపిన ఈ తప్పుడు లెక్కలను ఎవరూ నమ్మే పరిస్థితుల్లో లేరని అన్నారు. అసమగ్రంగా జరిగిన సర్వే పూర్తయి పోయినట్టు సాక్షాత్తూ దేశ అత్యున్నత చట్టసభలో రాహుల్ పేర్కొనడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని కెటిఆర్ లేఖలో పేర్కొన్నారు. అసెంబ్లీ సమావేశాల సాక్షిగా.. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు చట్టబద్ధంగా 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే ఉద్దేశం కాంగ్రెస్ పార్టీకి లేనే లేదని తేలిపోయిందని ఆరోపించారు.
కామారెడ్డి బిసి డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీని తుంగలో తొక్కి, చివరికి కాంగ్రెస్ పార్టీపరంగా మాత్రమే సీట్లు ఇస్తామని చేతులెత్తేయడం మోసం కాకపోతే మరేంటని రాహుల్ గాంధీని కెటిఆర్ నిలదీశారు. కాంగ్రెస్ చేసిన ఈ ద్రోహాన్ని చూస్తూ ఊరుకోవడానికి తెలంగాణలోని బిసి సమాజం సిద్ధంగా లేదని స్పష్టం చేశారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోపే బిసి రిజర్వేషన్లు పెంచుతామని మీరు ఇచ్చిన మాటను ఏడాది టైమ్‌లోనే మంటగలిపి బిసిల గొంతు కోశారని రాహుల్‌గాంధీని ఉద్దేశిస్తూ వ్యాఖ్యానించారు. ఎన్నికల్లో లబ్ది పొందడమే ఏకైక లక్ష్యంగా అబద్ధాలు ప్రచారం చేసి డిక్లరేషన్‌లకు ఘోరీ కట్టిన పాపం కాంగ్రెస్‌ను వెంటాడటం ఖాయమని కెటిఆర్ తేల్చిచెప్పారు. తెలంగాణలో అమలు చేయని హామీలను, ఇక్కడి ప్రజలకు అందిస్తున్నట్టు ఎలా ప్రచారం చేసుకుంటారని రాహుల్ గాంధీని టిటిఆర్ నిలదీశారు. ఈ కులగణన సర్వేను కూడా ఇతర రాష్ట్రాల్లో వాడుకోవాలనే ఎత్తుగడలో భాగంగానే పార్లమెంట్‌లో దీని ప్రస్థావన తెచ్చారని మండిపడ్డారు.కులగణనలో దొర్లిన దారుణమైన తప్పులను సవరించాల్సిన బాధ్యతను మరిచి బంతిని కేంద్రం పరిధిలోకి నెట్టి చేతులు దులుపుకోవాలని చూస్తే సహించే ప్రసక్తే లేదని కెటిఆర్ హెచ్చరించారు. తెలంగాణలోని బిసి సంఘాల నేతలు ఏకంగా కులగణన నివేదికను చించివేసి నిరసన తెలిపారని, రాష్ట్ర ప్రభుత్వం చేసిన కులగణన అంతా తప్పుల తడక అని చెప్పడానికి ఇంతకన్నా ఉదాహరణ ఇంకేం కావాలని స్పష్టం చేశారు.ఈ సర్వేతో బిసిలకు న్యాయం జరగకపోగా కాంగ్రెస్ సర్కారు తీవ్రమైన అన్యాయం చేసిందని దుయ్యబట్టారు. పదేళ్లలో అగ్రవర్ణాల జనాభా పెరిగి.. బిసిల జనాభా తగ్గడం.. ఎలా సాధ్యమో చెప్పగలరా అని రాహుల్ గాంధీని ప్రశ్నించారు.వెనకబడిన వర్గాల భవిష్యత్తును నిర్దేశించే కీలకమైన కోటాను తప్పుల కుప్పగా తయారుచేయడం, కాంగ్రెస్ పార్టీకి బిసిల పట్ల ఉన్న నిలువెత్తు నిర్లక్ష్యానికి అద్దం పడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కులగణనలో చూపిన ఈ తప్పుడు లెక్కల వల్ల రానున్న రోజుల్లో ఉద్యోగ, రాజకీయ అవకాశాలు కోల్పోయే ప్రమాదం పొంచి ఉందని బిసి బిడ్డలు ఆందోళన వ్యక్తం చేస్తుంటే, వాస్తవాలు తెలుసుకోకుండా రాహుల్ గాంధీ మాట్లాడటం దారుణమన్నారు. తెలంగాణలో బిసిలకు తీవ్ర అన్యాయం చేసే ఈ ఫెయిల్యూర్ మోడల్‌ను దేశవ్యాప్తంగా అమలు చేయాలని రాహుల్ కోరడం మరో విడ్డూరం అని వ్యాఖ్యానించారు.

సత్యమేవ జయతే



## భారత రక్షణ బడ్జెట్: చైనా, పాకిస్తాన్‌లతో

# పోల్చినప్పుడు ఎక్కడున్నాం



**ఢిల్లీ:** స్టాక్‌హోమ్ ఇంటర్నేషనల్ పీస్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ (ఎస్ఐపీఆర్ఐ) తాజా నివేదిక ప్రకారం రక్షణ రంగానికి అత్యధికంగా ఖర్చు చేసే దేశాలలో భారతదేశం నాలుగో స్థానంలో ఉంది.

గత ఐదేళ్లలో ప్రపంచంలోనే అత్యధికంగా సైనిక పరికరాలను కొనుగోలు చేసిన దేశం భారత్. ఇటీవల పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్ కూడా రక్షణ రంగానికి ఇస్తున్న ప్రాధాన్యాన్ని వెల్లడించింది. 2024-25 సంవత్సరానికి గాను భారత పార్లమెంటులో సమర్పించిన రూ. 48 లక్షల కోట్ల బడ్జెట్‌లో, రక్షణ రంగానికి అత్యధికంగా రూ. 6 లక్షల 22 వేల కోట్ల రూపాయలు, అంటే సుమారు 13 శాతం కేటాయించారు. గత ఏడాది మాదిరిగానే ఈ ఆర్థిక సంవత్సర బడ్జెట్‌లోనూ చైనా, పాకిస్తాన్‌లను దృష్టిలో ఉంచుకుని రక్షణ రంగ కేటాయింపులు చేసినట్లు విశ్లేషకులు చెప్తున్నారు. పొరుగు దేశాలను దృష్టిలో ఉంచుకునే భారతదేశం తన మిలటరీ ఆధునికీకరణకు ప్రాధాన్యం ఇస్తోందని జర్నలిస్ట్ ప్రతీక్ ముకానే అన్నారు. 2024లో రూ. 6 లక్షల కోట్ల భారత రక్షణ బడ్జెట్‌తో పోలిస్తే చైనా ఇదే ఏడాదిలో రక్షణ రంగానికి సుమారు రూ. 19 లక్షల కోట్లు (భారతీయ కరెన్సీలో పోల్చాం) కేటాయించింది.

అదే సమయంలో భారత్ రక్షణ బడ్జెట్, పాకిస్తాన్ కంటే దాదాపు పది రెట్లు ఎక్కువ ఉంది. రక్షణ బడ్జెట్‌ను ఎలా ఉపయోగిస్తారనేది ఆ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో వెల్లడించారు. రక్షణ బడ్జెట్‌లో లక్ష 72 వేల కోట్ల రూపాయల మూలధన పెట్టుబడి సాయుధ బలగాల సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి ఉపయోగపడుతుందని ఆయన రాశారు. "గత బడ్జెట్‌లో సరిహద్దు రోడ్ల కోసం కేటాయించిన మొత్తాన్ని 30 శాతం పెంచడం సంతోషంగా ఉంది. బోర్డర్స్ రోడ్ ఆర్గనైజేషన్ (బీఆర్ఓ)కు 6500 కోట్ల రూపాయలు కేటాయించడం వల్ల మన సరిహద్దుల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపడతాయి" అని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ సమాచార సంస్థ ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ప్రకారం, రక్షణ దళాల ఆధునికీకరణకు భారతదేశం ప్రాధాన్యం ఇస్తోంది. ఇందుకోసం 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఖర్చుచేసిన వాస్తవ వ్యయం కంటే క్యాపిటల్ హెడ్ పద్దు కింద బడ్జెట్‌లో 20.33 శాతం ఎక్కువ కేటాయించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి కేటాయించిన అదనపు నిధులు ప్రస్తుత, తదుపరి ఆర్థిక సంవత్సరాల్లో ప్రధాన కొనుగోళ్లలో అంతరాన్ని తగ్గించడానికి ఉద్దేశించారు.

ఆధునిక సాంకేతికత, మారణాయుధాలు, యుద్ధ విమానాలు, ఓడలు, జలాంతర్గాములు, ప్లాట్‌ఫామ్‌లు, పైలట్‌లెస్ ఎయిర్‌క్రాఫ్ట్‌లు, డ్రోన్‌లు, ప్రత్యేక వాహనాలను సాయుధ దళాలకు అందించడం దీని లక్ష్యం. పాకిస్తాన్, చైనాలను దృష్టిలో ఉంచుకుని దేశ రక్షణ బడ్జెట్‌ను పెంచడం వల్ల సైనిక ఆధునికీకరణ జరుగుతుందనే సాధారణ జనాభిప్రాయం ఉన్నప్పటికీ భారత రక్షణ బడ్జెట్ ఇప్పటికీ తగినంత లేదని విశ్లేషకులు అంటున్నారు. రక్షణ రంగ నిపుణుడు రాహుల్ బేడీతో బీబీసీ ఉర్దూ మాట్లాడినప్పుడు ఆయన.. ద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి తీసుకుంటే గత ఏడాదితో పోలిస్తే ఈసారి రక్షణ బడ్జెట్ దాదాపు 5 శాతం పెరగడం పెద్ద విషయం కాదన్నారు. "ఇంకా చెప్పాలంటే ఈ పెరుగుదల 4.79 శాతం మాత్రమే" అన్నారు రాహుల్ బేడీ. రక్షణ బడ్జెట్‌లో ప్రధానంగా రెండు భాగాలు ఉన్నాయని.. ఒకటి రెవెన్యూ కాగా రెండోది కేపిటల్ అని రాహుల్ వివరించారు. "ఆహారం, రవాణా, సైన్యం జీతాలు మొదలైనవి రెవెన్యూ కిందకు వస్తాయి. బడ్జెట్‌లో మూడింట రెండు వంతుల ఖర్చులు దీని కిందే ఉన్నాయి. అయితే పెన్షన్‌ల కోసం ప్రత్యేక ఏర్పాటు ఉంది" అని రాహుల్ తెలిపారు. సైన్యాన్ని ఆధునికీకరించడానికి, రక్షణ పరికరాల కొనుగోలుకు, దిగుమతులకు మొత్తంగా మూడింట ఒక వంతు కంటే కొంచెం ఎక్కువ కేటాయింపులు చేశారని ఆయన వివరించారు. సైన్యం ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా ఇది పెద్ద మొత్తమేమీ కాదనేది ఆయన అభిప్రాయం.

భారత్‌లో ఇప్పటికీ 60 శాతం మిలటరీ పరికరాలు సోవియట్ రష్యా కాలం నాటివని, వాటి నిర్వహణకు చాలా ఖర్చవుతుందని రాహుల్ బేడీ తెలిపారు. గత 20 ఏళ్లుగా దీనిపై భయాలున్నా, యుక్రెయిన్‌పై రష్యా దాడి తరువాత, అవి వినియోగానికి అనుకూలమా కాదా అనే ఆందోళన మరింత పెరిగింది. యుక్రెయిన్‌తో యుద్ధంలో రష్యన్ ఆయుధాలు అంత ప్రభావం చూపకపోవడమే దానికి కారణం. పొరుగు దేశాలైన చైనా, పాకిస్తాన్‌లతో పోలిస్తే మన రక్షణ బడ్జెట్ ఎలా ఉందని బీబీసీ రాహుల్‌ను ప్రశ్నించింది. దీనిపై స్పందిస్తూ ఆయన, చైనా రక్షణ బడ్జెట్ విలువ భారతీయ కరెన్సీ ప్రకారం లెక్కేస్తే 19 లక్షల కోట్ల రూపాయల కంటే ఎక్కువగా ఉందని, ఇది భారత్ రక్షణ బడ్జెట్ 6 లక్షల కోట్ల రూపాయలతో పోల్చినప్పుడు చాలా ఎక్కువని.. చైనా ఏటా తన రక్షణ బడ్జెట్ పెంచుకుంటూ పోతోందని అన్నారు. 'పాకిస్తాన్ రక్షణ బడ్జెట్ సుమారు 59 వేల కోట్ల రూపాయలు. కానీ అణ్వాయుధాలపై తమ బడ్జెట్ కేటాయింపులను ఆ దేశం బయటికి చెప్పదు. అందువల్ల, దీనిపై వ్యాఖ్యానించలేం. కానీ ఇటీవలి పాకిస్తాన్ రక్షణ బడ్జెట్ చూస్తే గత ఆరేళ్లలో రెండోసారి ఎక్కువ మొత్తం కేటాయించినట్లు అర్థమవుతోంది' అన్నారాయన. చైనా, పాకిస్తాన్‌లను దృష్టిలో ఉంచుకుని భారత్ తన బడ్జెట్‌ను రూపొందించింది అనడానికి తాజా బడ్జెట్‌లో కొన్ని సూచనలు ఉన్నాయని, బీఆర్ఓ కేటాయింపులు దీనికి ఉదాహరణ అని ఆయన చెప్పారు. బీఆర్‌వోకు కేటాయించిన మొత్తాన్ని సరిహద్దు ప్రాంతాలలో రోడ్ల మరమ్మతులు, ఇతర అంశాలపై ఖర్చు చేస్తారు. దీని వల్ల సరిహద్దు భద్రత పెరిగి, మారుమూల ప్రాంతాలకు చేరుకోవడం సులభం అవుతుంది. బడ్జెట్‌లో ఆధునికీకరణకు పెద్ద పీట వేయడం వల్ల రక్షణ సామర్థ్యం పెరుగుతుందని, ఇది సైనిక సామగ్రిని తయారు చేసే స్థానిక పరిశ్రమలకు ప్రోత్సాహాన్ని ఇస్తుందని రాహుల్ బేడీ చెప్పారు. "భారతదేశానికి ఆధునిక ఆయుధాలు చాలా అవసరం. పాత పరికరాలను కొత్త వాటితో భర్తీ చేయడానికి చాలా డబ్బు అవసరం" అని తెలిపారు. ప్రస్తుతం భారత్‌లో దాదాపు 13 లక్షల మంది సైనికులు ఉన్నారని, ప్రభుత్వం వారి సంఖ్యను ఎనిమిది లక్షలకు తగ్గించే యోచనలో ఉందని రాహుల్ బేడీ తెలిపారు. "ఈ నిర్ణయం సైనికుల జీతాలు, ఇతర ఖర్చులను తగ్గిస్తుంది. అలా మిగిలే మొత్తాన్ని రక్షణ రంగంలోనే మరెక్కడైనా పెట్టుబడి పెట్టవచ్చు" ఐదు లక్షల మంది సైనికులను తగ్గిస్తే పెన్షన్, జీతాలు, వైద్యం, ఇతర సదుపాయాల ఖర్చు తగ్గుతుందని బేడీ అన్నారు. భారత్‌కు చైనా, పాకిస్తాన్‌లతో సుదీర్ఘమైన సరిహద్దు ఉందని, అందులో ఎక్కువ భాగం కొండలు, దుర్గమ ప్రాంతాలే" అని రాహుల్ బేడీ అన్నారు. ప్రస్తుతం ఉన్న సాంకేతిక పరిజ్ఞానంతో క్లిష్టమైన ఆ సరిహద్దులను పర్యవేక్షించడం భారత సైన్యానికి అంత సులభం కాదు. "సైనికులు అక్కడ ఉండాల్సిన అవసరం ఉంది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం చాలా అభివృద్ధి చెందింది. కానీ దానిని పొందడానికి చాలా డబ్బు అవసరం" అని తెలిపారు.

# పాము కాటేసే ముందు హెచ్చరిస్తుందా, అలాంటప్పుడు ఏం చేయాలి?

పాములు కాటు వేసేముందు మనల్ని హెచ్చరిస్తాయా? ఆ హెచ్చరికను మనం అర్థం చేసుకుంటే, పాము కాటు బారిన పడకుండా తప్పించుకోవచ్చా? అనే విషయాలు తెలుసుకోవాలని చాలామంది ప్రయత్నిస్తుంటారు. ద"మనం పాములను చూసి భయపడాల్సిన పనిలేదు. ఎందుకంటే పాములకే మనం అంటే భయం" అని అంటున్నారు పాముల సంరక్షకులు ధర్మేంద్ర త్రివేదీ. గుజరాత్‌కు చెందిన ధర్మేంద్ర త్రివేదీ 38 ఏళ్లుగా జనావాసాల్లోకి వచ్చిన పాములను పట్టుకుని, సురక్షితంగా వాటిని అటవీ ప్రాంతాల్లో విడిచిపెట్టే బాధ్యతను నిర్వర్తిస్తున్నారు. పాముల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కృషి చేస్తున్నారు. పాముల ప్రవర్తన గురించి తెలుసుకుంటే, వాటి కాటుకు గురయ్యే ప్రమాదం నుంచి మనం తప్పించుకోవచ్చని ఆయన అంటున్నారు. "విషం అనేది పాములకు వేటాడే ఆయుధం. దీని ద్వారానే అవి ఆహారాన్ని సంపాదించుకుంటాయి. అందుకే విషాన్ని చాలా జాగ్రత్తగా వాడతాయి. తప్పించుకోవడానికి దారేదీ కనిపించని పరిస్థితుల్లోనే పాము మనిషిని కాటు వేస్తుంది. పాము ఎదురైనప్పుడు ఏ మాత్రం భయం లేకుండా కదలకుండా ఉండిపోతే, అదే మీ నుంచి దూరంగా వెళ్లిపోతుంది" అని అన్నారు. భారతదేశంలో పాముకాటు ప్రమాదాలు వర్షాకాలంలో, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోనే ఎక్కువగా చోటుచేసుకుంటున్నాయి. సమయానికి చికిత్స అందకపోతే మరణం సంభవించే ప్రమాదమే ఎక్కువగా ఉంటుంది. "పాములు శీతాకాలం మొత్తం నిద్రాణస్థితిలోనే ఉంటాయి. వేసవి కాలంలో బయటకు వస్తాయి. ఆ సమయంలోనే గుడ్లు పెడతాయి. వర్షాకాల సమయంలో గుడ్ల నుంచి పాము పిల్లలు బయటకు వస్తాయి. ఈ సమయంలో మళ్లీ శీతాకాలంలో తాము జీవించడానికి అవసరమైన ఆహారం కోసం పాములు వేట మొదలుపెడతాయి. కప్పలు, ఎలుకలు, కీటకాలు వంటివి ఆహారంగా తీసుకుంటూ అంతటా చురుగ్గా సంచరిస్తుంటాయి. అందుకే వర్షాకాలంలో ఎక్కువగా జనావాసాల్లోకి వస్తుంటాయి" అని త్రివేదీ అన్నారు. పాముకాటు ఘటనలు పట్టణ ప్రాంతాలకన్నా పల్లెటూళ్లలో ఎక్కువగా జరుగుతుంటాయని జైపూర్‌కు చెందిన స్నేక్ క్యాచర్ వివేక్ శర్మ అన్నారు. పాముల ప్రవర్తనపై తాను చేసిన అధ్యయనాల గురించి ఆయన వివరించారు. "ఇళ్లలో వెలుతురు తక్కువగా ఉన్న గదుల్లోనే ఈ పాము కాటు ప్రమాదాలు సంభవించినట్లు గుర్తించాం. అంటే స్టోరేజ్ రూం, కిచెన్, బెడ్ రూం..ఇలా వెలుతురు తక్కువగా ఉన్న గదులతోపాటు, ఎక్కడైతే వాటికి ఆహారం దొరుకుతుందో ఆ గదుల్లోకి వెళతాయి. సాధారణంగా పాములు ఒక గది నుంచి మరో గదికి వెళ్లడం మీకు కనిపించదు. ఎందుకంటే పాములు చీకటి ప్రదేశాల్లోనే దాక్కుంటాయి, వెలుగులో ఉండటానికి ఇష్టపడవు" అన్నారు. మన దేశంలో ప్రధానంగా నాలుగు రకాలైన విషపూరితపాములు ఉన్నాయి. అవి..కట్ల పాము (ఇండియన్ క్రైయిట్): దేశంలోని విషపూరిత పాముల్లో ఇదే ప్రధానమైనది. ఈ పాము జాతిలో కూడా కొన్ని ఉపజాతులు ఉన్నాయి. మనదేశంలో దీనిని కట్లపాము అని పిలుస్తుంటారు. పగటిపూట బెరుకుగా కనిపించే ఈ పాము, రాత్రిపూట మాత్రం చాలా దూకుడుగా దాడి చేస్తుంది. ఈ పాము విషం నాడీ వ్యవస్థపై తీవ్ర ప్రభావాన్ని చూపుతుంది.

**నాగు పాము (ఇండియన్ కోబ్రా):** నాగు పాము భారత ఉపఖండమంతటా కనిపిస్తుంది. దీనిని ఏసియన్ కోబ్రా అని కూడా పిల్చిస్తారు. నలుపు, బూడిద రంగుల్లో ఇవి కనిపిస్తాయి. చీకట్లో ఎక్కువగా దాడి చేస్తుంది. ఈ పాము విషం నాడీ వ్యవస్థపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుంది. మన దేశంలో ఈ పాములను పూజించే సాంప్రదాయం ఉంది. రక్త పింజర (రసెల్స్ వైపర్): ఇది మామూలుగా దూకుడు స్వభావం కలది. ఇండియా, దక్షిణాసియా అంతటా విస్తరించి ఉంది. ఎలుకలను ఆహారంగా తీసుకుంటుంది. అందువల్ల గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మానవ ఆవాసాల వద్ద తరచుగా కనిపిస్తుంటుంది. ఈ పాము కాటు వల్ల అంతర్గత రక్త స్రావం ఎక్కువై ప్రాణాపాయం సంభవిస్తుంది.

**చిన్నపింజర (సా స్కేల్డ్ వైపర్ ):** ఈ పాములు దేశంలోని అన్ని ప్రాంతాల్లోనూ కనిపిస్తాయి. పరిమాణంలో చిన్నగానే కనిపించినా విషపూరితమైనవి. దీనిని లిటిల్ ఇండియన్ వైపర్ అని కూడా పిలుస్తారు. ఈ పాము విషం శరీరంలో అంతర్గత రక్తస్రావాన్ని కలిగిస్తుంది. ఒక్క కట్లపాము మినహా మిగిలిన పాములన్నీ కాటు వేసే ముందు హెచ్చరిస్తాయని నిపుణులు చెప్తున్నారు. "కట్లపాము ఎప్పుడు కాటువేస్తుందో చెప్పలేం. మిగిలిన పాములు మాత్రం కాటు వేసే ముందు గట్టిగా శ్వాస పీల్చుకుంటూ 'స్స్ స్స్..' అని శబ్దం చేస్తాయి. శరీరాన్ని నేలపై బలంగా కదిలిస్తూ శబ్దం చేయడం వంటివి చేస్తాయి. పాముల ప్రవర్తనను నిశితంగా గమనించగలిగితే పాము కాటు నుంచి తప్పించుకోవచ్చు" అని ధర్మేంద్ర త్రివేది అన్నారు. 'కట్లపాము విషయానికి వస్తే, రాత్రి వేళల్లో చురుగ్గా ఉంటుంది. రాత్రి నుంచి ఉదయం వరకు ఆహారం కోసం వేటాడుతుంది.

అందుకే రాత్రి సమయంలో ఎక్కువగా ఈ పాము కాటు ప్రమాదాలు చోటచేసుకుంటాయి. మిగిలిన పాములు పంట పొలాలు, నిర్మాణ ప్రదేశాలలో కనిపిస్తాయి. అవి బూడిద, గోధుమ రంగుల్లో ఉంటాయి కాబట్టి, ఈ ప్రదేశాల్లో సులభంగా దాక్కొని ఆహారం కోసం వేటాడతాయి" అని ఆయన అన్నారు. దేశంలోని ప్రధాన నాలుగు విషపూరిత పాముల్లో కట్లపాము, నాగుపాము విషం నాడీ వ్యవస్థపై ప్రభావం చూపిస్తుంది. ఈ పాముల విషాన్ని న్యూరోటాక్సిక్ గా పిలుస్తాం. వైపర్ జాతికి చెందిన రక్తపింజర, చిన్నపింజర పాములు కరిస్తే, వాటి విషం నేరుగా రక్తంలో కలిసిపోయి, అంతర్గత రక్తస్రావానికి దారి తీస్తుంది. ఈ విషాన్ని హెమటోటాక్సిక్ అని పిలుస్తాం" అని వివరించారు. "న్యూరోటాక్సిక్ నేరుగా నాడి వ్యవస్థపై ప్రభావం చూపిస్తుంది. దీనివలన పక్షవాతం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు వంటి లక్షణాలు కనిపిస్తాయి. హెమటోటాక్సిక్ నేరుగా రక్తంలో కలిసిపోయి, అంతర్గత రక్తస్రావానికి దారి తీస్తుంది. పాము కాటుకు గురైన 15-20 నిముషాల నుంచి విషం ప్రభావం శరీరంలో కనిపించడం మొదలవుతుంది. 30-45 నిముషాల సమయంలో విషం శరీరమంతా వ్యాపిస్తుంది. విషపూరిత లక్షణాలు కనిపించడానికి సుమారు రెండు నుంచి రెండున్నర గంటల సమయం పడుతుంది. 4-6 గంటల్లో తీవ్రత గరిష్టస్థాయికి చేరుకుంటుంది. పాము కాటు వేసిన భాగంలో మాత్రమే నొప్పి తీవ్రంగా ఉంటుంది. అయితే, పాము కాటు వేస్తే, లక్షణాలు వెంటనే కనిపించవు" అని అన్నారు. "పాము కోరలు ఇంజెక్షన్ లాంటివి. ఇంజెక్షన్ ను ఎలాగైతే నేరుగా కండరంలోకి, లేదా నరంలోకి, లేదంటే చర్మపు పొరల మధ్యన ఇస్తారో, అలాగే పాము విషం కూడా శరీరంలోకి మూడు విధాలుగానే ప్రవేశిస్తుంది. పాము కాటుకు గురైన వెంటనే ఏమాత్రం ఆలస్యం చేయకుండా ప్రభుత్వ ఆసుపత్రికి, సంబంధిత డాక్టర్ దగ్గరకు వెళ్లి వెంటనే చికిత్స తీసుకోవాలి. అంతేకాని మంత్రాలతో విషాన్ని తీసేస్తామని ప్రచారం చేసుకునే బాబాల దగ్గరకు వెళ్లకూడదు" అన్నారు. "నన్ను పాము కరిచిన పది నిముషాల్లోపే నేను ఆసుపత్రిలో చేరాను. సమయానికి సరైన చికిత్స తీసుకున్నందువల్లే ప్రాణాలతో బయటపడ్డాను. అయితే, నేను తగిన జాగ్రత్తలు తీసుకుని ఉంటే పాము కాటు నుంచి తప్పించుకునే వాడిని. కాటు వేయడం పాముల సహజ స్వభావం కదా" అని వివరించారు. డా. దోషి మాట్లాడుతూ, "ప్రస్తుతం పల్లెల్లోనూ 108 అంబులెన్స్ సేవలు అందుబాటులో ఉన్నాయి. ఒకవేళ పాము కాటుకు గురైతే వెంటనే దగ్గరలోని ఆసుపత్రికి వెళ్లాలి. వైద్యం కూడా అందుబాటులోనే ఉంది కాబట్టి, పాములను చంపాల్సిన అవసరం లేదు. పాముల విషానికి విరుగుడు ఇచ్చే మందులు అందుబాటులోనే ఉన్నాయి" అన్నారు. పాము కాటుకు గురైన వ్యక్తికి ముందు మానసిక ధైర్యాన్ని ఇవ్వాలి. ఆందోళన పడకోడదు. సాధ్యమైనంత త్వరగా దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి లేదా వైద్యుడి దగ్గరకు వెళ్లాలి. పాము కాటుకు గురైన వ్యక్తిని కదల్చకూడదు. దీని వలన విషం వేగంగా శరీరమంతా వ్యాపించే అవకాశం ఉంది. గాయానికి కట్టు కట్టడం లాంటివి చేయకుండా ఉంటేనే మంచిది.. గుజరాత్ కు చెందిన విపుల్ ఈ మధ్యనే పాము కాటుకు గురై ఆలస్యం చేయడం వలన పరిస్థితి విషమించి, ప్రాణాలు కోల్పోయాడు. అతడి సోదరుడు సాగర్ కోలీ మాట్లాడుతూ, "నా సోదరుడు 12-12.30 గంటల మధ్య పాము కాటుకు గురయ్యాడు. ఓ గంట తర్వాత గానీ మాకు అతడు కాటుకు గురయ్యాడని తెలియలేదు. శ్వాస తీసుకోవడంలో బాగా ఇబ్బంది పడ్డాడు. మేం ఆసుపత్రికి చేరుకోవడానికి రెండున్నర నుంచి మూడు గంటల సమయం పట్టింది. అప్పటికే చాలా ఆలస్యం అయింది. సరైన సమయానికి చికిత్స అంది ఉంటే నా సోదరుడు బతికే వాడు" అని అన్నారు. గుజరాత్ లోని కైలాస్ నగర్ కు చెందిన లాలాభాయి భాటియా తన మేనల్లుడికి పాము కరిచిన ఘటన గురించి వివరించారు. "నా మేనల్లుడు కంజీ భాటియా వయసు 19-20 ఏళు ఉంటుంది. తండ్రితో కలిసి కిరాణా దుకాణం నడుపుతున్నాడు. ఒకసారి దుకాణంలో చేరిన పాము భాటియాను కరిచింది. వెంటనే అతడిని తీసుకుని మాకు 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఆసుపత్రిలో చేర్చాం. సమయానికి చికిత్స అందడంతో అంతా మంచే జరిగింది. నాలుగైదు రోజుల్లోనే అతడు కోలుకున్నాడు. అయితే మేమొక పొరపాటు చేశాం. అతడికి తాగేందుకు మంచినీరు ఇచ్చాం. అలా ఇవ్వకూడదు. అయినప్పటికీ ప్రమాదమేమీ జరగలేదు. ఇప్పుడు అతడు సంతోషంగా ఉన్నాడు" అని ఆ అనుభవాన్ని పంచుకున్నారు.. పాములు ఎక్కువగా సంచరించే ప్రాంతాల్లో ఉండే ప్రజలు పాము కాటుకు గురై, చికిత్స తీసుకోవడం కన్నా, తగినన్ని జాగ్రత్తలు తీసుకుని, పాము కాటు నుంచి తప్పించుకునే ప్రయత్నం చేయాలని స్నేక్ క్యాచర్ వివేక్ శర్మ అభిప్రాయపడ్డారు. "ఇంటి బయట నిద్రించే వారు దోమతెరలను వాడాలి. ఇవి దోమలను నియంత్రించడమే కాదు, పాములు మీరు నిద్రించే చోటుకు రాకుండా కూడా ఉపయోగపడతాయి. ఇది మంచి ఫలితాన్ని ఇస్తుంది. అలాగే చీకటి ప్రదేశాలు, గదుల్లోకి వెళ్లేటప్పుడు చేతిలో ఫ్లాష్ లైట్ ను తీసుకుని వెళ్లాలి. ఆ వెలుగులో చుట్టూ పరిసరాలను గమనించిన తర్వాతే ముందుకు వెళ్లాలి. మూలలు, చీకటిగా ఉన్న ప్రదేశాలను గమనించడం ముఖ్యం. అలాంటి ప్రదేశాలలో చేతులు పెట్టాల్సి వచ్చినప్పుడు చేతికి మందం ఉన్న వస్త్రాన్ని చుట్టుకోవాలి. గార్డెన్, గడ్డి ఎక్కువగా ఉన్న ప్రదేశాలకు వెళ్లేటప్పుడు పెద్ద గమ్ బూట్స్ వినియోగించాలి. ఒకవేళ ఆ సమయంలో చేతుల్లో నుంచి ఏదైనా వస్తువు నేలపై పడితే, వెంటనే నేలపై చేయి పెట్టకుండా, కింద ఏముందో జాగ్రత్తగా పరిశీలించాలి. ఈ జాగ్రత్తలు పాటించడానికి కొత్తగా ఖర్చు చేయాల్సిన పనిలేదు. చిన్న చిన్న జాగ్రత్తలు తీసుకుంటే పాము కాటు నుంచి తప్పించుకోవచ్చు" అని వివేక్ శర్మ అన్నారు.

**పాములు ఫొటో సోర్స్, దేశంలో పాము కాటు ప్రమాదాలు...**

ముంబైకు చెందిన ప్రియాంక కదం పాము కాటు ప్రమాదాలపై ప్రపంచ ఆరోగ్య సంస్థతో కలిసి పనిచేశారు. ప్రస్తుతం ఈమె స్నేక్ బైట్ హీలింగ్ అండ్ ఎడ్యుకేషన్ ఇండియా ఫౌండింగ్ మెంబర్ గా కొనసాగుతున్నారు. ఆమె మాట్లాడుతూ "పాము కాటుకు గురైన వ్యక్తికి వెంటనే చికిత్స అందించాలి. ప్రతి క్షణమూ విలువైనదే. దురదృష్టవశాత్తూ మన దేశంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు, శిక్షణ పొందిన సిబ్బంది, మందులు అందుబాటులో లేవు. ఈ కారణంగా అక్కడి సిబ్బంది బాధితులను జిల్లా ఆసుపత్రులకు తీసుకువెళ్లమని సూచిస్తారు. దూరాన ఉన్న ఆసుపత్రికి చేరుకునే సమయానికి పరిస్థితి విషమించి, వైకల్యం లేదా మరణాలు ఎక్కువగా సంభవిస్తున్నాయి" అని అన్నారు. "జాతీయ ఆరోగ్య పథకంలో పాముకాటుకు ఇచ్చే చికిత్సను కూడా చేర్చాలి. దీని వలన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు తగనన్ని నిధులు అందుతాయి. ఆసుపత్రుల్లో ప్రత్యేక సిబ్బందిని నియమించి, వారికి వేతనం కల్పించాలి. ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, పాము కాటు పట్ల ప్రజల్లో అవగాహన తీసుకురావాలి. అవగాహన కార్యక్రమాలు చేపట్టడం వలనప్రజల్లో పాముల పట్ల ఉన్న మూఢనమ్మకాలు తొలగి, పాము కాటుకు గురైన సందర్భంలో చికిత్స తీసుకోవాలనే స్పృహ పెరుగుతుంది" అని అన్నారు.

## పానీపూరి తింటే క్యాన్సర్ వస్తుందా? పుట్టబోయే బిడ్డకూ ప్రమాదమేనా? తమిళనాడు, కర్ణాటకల్లో తేలిందేంటి?



పానీపూరీలో క్యాన్సర్‌కు కారణమయ్యే రసాయనాలు ఉండొచ్చని ప్రజలను తమిళనాడు ఫుడ్ సేఫ్టీ డిపార్ట్‌మెంట్ హెచ్చరించింది. ఆ రసాయనాలతో పుట్టబోయే బిడ్డ ఆరోగ్యానికీ ప్రమాదమేనని చెప్పింది. ఇటీవల కర్ణాటకలో పానీపూరి, గోబీ మంచూరియన్‌తో సహా ఫాస్ట్ ఫుడ్ శాంపిల్స్‌ను ఆ రాష్ట్ర ఆరోగ్య శాఖ పరీక్షించినప్పుడు 22 శాతం నమూనాలు సురక్షితంగా లేవని తేలింది. సదరు ఆహార పదార్థాల్లో క్యాన్సర్‌కు కారణమయ్యే రసాయనాలు ఉన్నాయని కర్ణాటక ఆరోగ్య శాఖ మంత్రి దినేశ్ గుండూరావు తెలిపారు. "సేకరించిన చాలా ఫుడ్ శాంపిల్స్‌లో నాణ్యత లేదు. వాటిలో క్యాన్సర్ కారక రసాయనాలు ఉన్నాయి" అని మంత్రి తన ఎక్స్ (ట్విటర్) ఖాతాలో పోస్ట్ చేశారు. కర్ణాటక మాదిరే పలు రాష్ట్రాల్లో పానీపూరీ చాలామంది ఇష్టంగా తింటారు. దీంతో కొద్దిరోజుల కిందట తమిళనాడు ఫుడ్ సేఫ్టీ డిపార్ట్‌మెంట్ కూడా ఆ రాష్ట్రంలో విక్రయించే పానీపూరీ నాణ్యతను పరీక్షించడం ప్రారంభించింది. మూడు చక్రాల చిన్న వాహనం నుంచి చిన్న స్టాల్స్, పెద్ద రెస్టారెంట్ల వరకు మెనూ కార్డుల్లో పానీపూరీ స్థానాన్ని సంపాదించుకుంది. ఓ ప్రైవేట్ కంపెనీలో పనిచేస్తున్న ప్రవీణ్ కుమార్‌కు చెన్నైలోని మెరీనా బీచ్‌లో స్నేహితులతో కలిసి సాయంత్రం పానీపూరీ తినడం అలవాటు. "ఏడేళ్లుగా పానీపూరి తింటున్నా. నాకు ఈ రసం అంటే కూడా చాలా ఇష్టం. కారంగా ఉండాలంటే మిరియాల పొడి చల్లాలి. జలుబు చేసినపుడు ఈ రసాన్ని తాగడం అలవాటుగా మారింది" అని ప్రవీణ్ చెప్పారు. కోయంబత్తూరుకు చెందిన దివ్య.. తన తల్లి ఇంట్లో పానీపూరీ చేసినప్పుడే తనకు మొదటగా ఆ రుచి పరిచయం అయిందని చెప్పారు. "అది తిన్నాక పానీపూరీకి అలవాటుపడ్డాను. రెండు వారాలకు ఒకసారైనా స్నేహితులతో కలిసి తింటాను. పూరీ, రసం కలిపి తింటే శరీరానికే కాదు మనసుకు కూడా ఉత్సాహం వస్తుంది" అని ఆమె వివరించారు. "నేను చిన్నపుడు స్కూల్ దగ్గర్లోని షాపులో పానీపూరీ తినడం మొదలుపెట్టాను. ఇప్పుడైతే ఎక్కడికి వెళ్లినా పానీపూరీ కనిపిస్తే తింటాను. ఇది అంత పరిశుభ్రంగానైతే ఉండదు. కానీ రుచిగా అనిపిస్తుంది" అని చారులత చెప్పారు.

అయితే, పానీపూరీలో మూడు రకాల రసాయనాలు కలుపుతున్నట్లు అధికారుల పరిశీలనలో తేలింది. ఈ రంగులు ప్రకాశవంతమైనవి, ఎక్కువ కాలం ఉంటాయి. పుల్లని పానీయంలో 'యాపిల్ గ్రీన్' రంగు, పూరీకి 'సన్‌సెట్ ఎల్లో' రంగు, మసాలాకు టార్ట్రాజైన్ రంగు కలుపుతారు. పూరీతో వడ్డించే పుల్లని పానీయం సాధారణంగా ఆకుపచ్చ రంగులో ఉంటుంది. పుదీనా, కొత్తిమీర, పచ్చిమిర్చి గ్రైండ్ చేసి, చింతపండు నీటితో కలిపి ఈ పానీయం తయారు చేస్తారు. కానీ పానీయం ఆకుపచ్చగా కంటికి ఇంపుగా కనిపించాలని కొన్ని ప్రాంతాల్లో 'యాపిల్ గ్రీన్' అనే రంగు కలుపుతుంటారని చెన్నై జిల్లా ఆహార భద్రతా విభాగం అధికారి సతీష్ కుమార్ చెప్పారు. "అర లీటరు నీటిలో కొద్దిగా కలిపినా ప్రకాశవంతమైన ఆకుపచ్చ రంగును ఇస్తుంది" అని ఆయన తెలిపారు. "పూరీలు తాజాగా, కరకరలాడేలా ఉండటానికి, పసుపు రంగులో మెరిసిపోవడానికి 'సన్‌సెట్ ఎల్లో' రంగును ఉపయోగిస్తారు. మసాలా నారింజ రంగులో కనిపించడానికి 'టార్ట్రాజైన్' అనే రంగు వాడుతారు" అని సతీష్ కుమార్ చెప్పారు.

అలాగే, చింతపండును రాత్రంతా నానబెట్టడానికి బదులుగా తక్షణ పులుపు కోసం కొన్ని లవణాలు కలుపుతారు. యాపిల్ గ్రీన్ డైని బట్టలు, లోహాలకు రంగులు వేయడానికి కూడా ఉపయోగిస్తారు. సబ్బు, షవర్ జెల్ వంటి ప్రోడక్టులలో కూడా వినియోగిస్తారు. సన్‌సెట్ ఎల్లోను శీతల పానీయాలు, సౌందర్య సాధనాలు, ఫార్మాస్యూటికల్స్‌లో కూడా ఉపయోగిస్తారు. ఇది శరీరంపై ప్రమాదకరమైన ప్రభావాలను చూపుతుందని చాలా అధ్యయనాలు చెబుతున్నాయి.

అదేవిధంగా, టార్ట్రాజైన్ అనేది ఆహారం, పానీయాలు, సౌందర్య సాధనాలలో ఉపయోగించే సింథటిక్ పసుపు రంగు. ఎలుకలపై చేసిన ప్రయోగాల్లో ఈ రంగు నాడీ వ్యవస్థపై ప్రభావం చూపుతుందని తేలింది. ఈ రసాయనాలు శరీరానికి హానికరమని, ఎక్కువ కాలం తీసుకుంటే క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఇటువంటి పిగ్మెంట్లు పానీపూరీకి మాత్రమే కాకుండా ఐస్ క్రీం, చాక్లెట్ వంటి అనేక రకాల ఆహారాలలో కూడా కలుపుతారు.

శరీరానికి హాని కలిగించకుండా ఉండేందుకు కొన్ని పాశ్చాత్య ఆహార నియంత్రణ సంస్థలు వీటిని ఎంత మోతాదులో తీసుకోవచ్చో పరిమితులను విధించాయి. ఈ మార్గదర్శకాల ప్రకారం "ప్రతి రోజూ ఒక వ్యక్తి తన శరీర బరువులో కేజీకి 4 నుంచి 7.5 ఎంజీల వరకు ఈ రంగులను తీసుకోవచ్చు. సైడ్ ఎఫెక్ట్ ఉండకూడదంటే శరీర బరువులో కిలోకు 1.4 ఎంజీ మాత్రమే తీసుకోవాలి. ఉదాహరణకు 60 కిలోల బరువున్న వ్యక్తి ఒక రోజులో 60 నుంచి 80 ఎంజీ మోతాదులో ఈ రంగులను తీసుకోవచ్చు" అని డాక్టర్ అదితి చెప్పారు. అంతకుమించి తీసుకుంటే ఆరోగ్య సమస్యలకు దారితీస్తుందని ఆమె హెచ్చరించారు. ఆ రంగులు మోతాదు మించితే కడుపు నొప్పి, వాంతులు, విరేచనాలు, అజీర్ణం, నిద్రలేమి మొదలైనవి తక్షణ ప్రభావాలుగా కనిపిస్తాయని తెలిపారు. "ఈ రసాయనాలను ఎక్కువగా తీసుకుంటే కిడ్నీ, కాలేయం దెబ్బతినవచ్చు. శరీరంలో ఎర్ర రక్తకణాలు, ప్లేట్‌లెట్స్ సంఖ్య తగ్గి కొవ్వు శాతం పెరగవచ్చు. గర్భిణీలు ఈ రంగులు వినియోగించినట్లయితే భవిష్యత్తులో వారి పిల్లలు నరాల పెరుగుదల రుగ్మతలు ఎదుర్కొనే ప్రమాదం ఉంది. ఈ రసాయనాలు జన్యు పరివర్తనాలకు కూడా కారణమవుతాయి, వాటిని అధికంగా తీసుకోవడం క్యాన్సర్‌కు దారితీయవచ్చు" అని డాక్టర్ అదితి వివరించారు. %పానీపూరి విక్రేతలకు శిక్షణచెన్నైలో 1000కి పైగా పానీపూరీ దుకాణాలు ఉన్నాయి. చెన్నై జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి సతీష్ కుమార్ నేతృత్వంలోని బృందాలు 350కి పైగా ఫుడ్ శాంపిల్స్ సేకరించి పరీక్షలకు పంపాయి. చాలామంది పానీపూరీ విక్రేతలు చేతులకు ఎలాంటి గ్లౌవ్స్ లేకుండా తయారు చేసి వడ్డిస్తుంటారని, దీనివల్ల ఇన్‌ఫెక్షన్ వచ్చే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. "పానీ పూరీ అమ్మే వ్యక్తి తన చేతులతో తాకిన మసాలా, పానీలను కస్టమర్లకు వడ్డిస్తే 90 శాతం వరకు ఇన్ఫెక్షన్ వచ్చే అవకాశం ఉంది. ఈ ఆహారాలు వేడిగా వడ్డించరు. కాబట్టి ఆహారంలో ఉండే బ్యాక్టీరియా చనిపోయే అవకాశం ఉండదు" అని సతీష్ కుమార్ చెప్పారు. ప్రజల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకొని పానీపూరీ అమ్మేవారికి తమిళనాడు ఫుడ్ సేఫ్టీ డిపార్ట్‌మెంట్ ప్రత్యేక శిక్షణ ఇస్తోంది. "ఈ రంగులను ఉపయోగించడం వల్ల కలిగే ప్రభావాల గురించి వారికి వివరిస్తున్నాం. కస్టమర్ ఆరోగ్యం దెబ్బతింటే తమ వ్యాపారం కూడా దెబ్బతింటుందని వారు ఆలోచించడం మొదలుపెట్టారు. శిక్షణ పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్ కూడా అందజేస్తాం. ఇప్పటివరకు 70 మందికి శిక్షణ ఇచ్చాం" అని చెన్నై జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి సతీష్ కుమార్ వివరించారు.

## భర్త కోసం సరిహద్దులు దాటి వచ్చిన పాకిస్థాన్ యువతి

ఖండాంతర, దేశాంతర ప్రేమ కథలు కొత్తేమీ కాదు. దాయాది దేశాలు భారత్, పాకిస్థాన్ మధ్య తీవ్ర స్థాయిలో రాజకీయ స్పర్ధలు ఉన్నప్పటికీ... ఇరు దేశాలకు చెందిన యువతీయువకుల మధ్య ప్రేమ వ్యవహారాలు ఎప్పటి నుంచో ఉన్నాయి. తాజాగా, పాకిస్థాన్ కు చెందిన ఓ యువతి భారత్ లో ఉన్న తన ప్రియుడి కోసం సరిహద్దులు దాటి వచ్చేసింది. ఆమె పేరు మెహ్విష్ (25). పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్ కు చెందిన మెహ్విష్ కు గతంలోనే పెళ్లి జరగ్గా, 2018లో భర్త నుంచి విడిపోయింది. అప్పటికే ఆమెకు 12, 7 ఏళ్ల వయసున్న ఇద్దరు కొడుకులు ఉన్నారు. భర్త నుంచి విడాకులు తీసుకున్న తర్వాత కువైట్ లో రవాణా రంగంలో పనిచేస్తున్న రెహ్మాన్ అనే యువకుడితో ఆమెకు సోషల్ మీడియాలో పరిచయం ఏర్పడింది. రెహ్మాన్ స్వస్థలం రాజస్థాన్ లోని బికనీర్. ఇద్దరూ తరచుగా చాటింగ్ చేసుకునేవారు. దాంతో ఆ పరిచయం కాస్తా ప్రేమగా మారింది. దాంతో పెళ్లి చేసుకోవాలని 2022లో నిర్ణయించుకున్నారు. మొదట వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పెళ్లి చేసుకున్నారు. మెహ్విష్ 2023లో మక్కా యాత్రకు రాగా... రెహ్మాన్ కూడా మక్కా వచ్చి ఆమెను శాస్త్ర ప్రకారం పెళ్లాడాడు. ఆ తర్వాత మెహ్విష్ పాకిస్థాన్ వెళ్లిపోయింది. ఇటీవలే ఆమె ఇస్లామాబాద్ నుంచి లాహోర్ వెళ్లి... అక్కడ్నించి వాఘా సరిహద్దుల ద్వారా భారత్ లో ప్రవేశించింది. 45 రోజుల టూరిస్ట్ వీసాపై భారత్ వచ్చిన ఆమెకు రాజస్థాన్ లోని పిథిసార్ గ్రామంలో అత్తవారింట సాదర స్వాగతం లభించింది. సుదీర్ఘ విరామం తర్వాత భర్తను కలుసుకున్న మెహ్విష్ సంతోషం వ్యక్తం చేసింది.

# ప్రపంచ జనాభా
# 1000 కోట్లకు చేరుతుందా?



**అమెరికా:** ఐక్యరాజ్య సమితి విడుదల చేసిన తాజా నివేదిక ప్రకారం ప్రపంచ జనాభా 820 కోట్ల నుంచి దాదాపు 1003 కోట్లకు పెరుగుతుందని అంచనా.ప్రపంచ జనాభా దినోత్సవం (జులై 11) నాడు విడుదలైన 'వరల్డ్ పాపులేషన్ ప్రాస్పెక్ట్స్' ప్రకారం, ఈ భూమిపై మనుషుల సంఖ్య '2080ల మధ్యలో గరిష్ట స్థాయికి చేరుకుని, ఆపై క్రమంగా క్షీణించడం ప్రారంభిస్తుంది.'ఇప్పుడు జన్మించే వ్యక్తులు సగటున 73.3 సంవత్సరాలు జీవిస్తారని, 1995 నుంచి సగటు జీవిత కాలం 8.4 సంవత్సరాలు పెరిగిందని ఈ నివేదిక అంచనా వేసింది.అర్ధ శతాబ్దానికి పైగా, ఐక్యరాజ్య సమితి సభ్య దేశాల జనగణన గణాంకాలు, జనన మరణాల రేట్లు, ఇతర డెమోగ్రఫిక్ సర్వేల సహాయంతో ప్రపంచ జనాభా అంచనాలను రూపొందిస్తున్నాయి. డెమోగ్రఫీ అనేది మానవ జనాభాలో మార్పులను సూచించే గణాంకాల అధ్యయనం."ఈ భూగ్రహం మీద ఉన్న మనుషుల సంఖ్యను కచ్చితంగా లెక్కించడం సాధ్యం కాదు," అని డెమోగ్రాఫర్ జాకబ్ బిజాక్ బీబీసీతో అన్నారు.సౌతాంప్టన్ విశ్వవిద్యాలయంలో ఆర్థికవేత్త అయిన ప్రొఫెసర్ బిజాక్, "జనాభా సంఖ్యను అంచనా వేసేటప్పుడు మీకు కచ్చితంగా ఒక విషయం అర్థమవుతుంది. అదే ఆ సంఖ్య అనిశ్చితి." అన్నారు."కచ్చితమైన అంచనా వేయడానికి మా దగ్గర మంత్రాలు లేవు" అని వాషింగ్టన్ డీసీలోని పాపులేషన్ రిఫరెన్స్ బ్యూరో పరిశోధనా సంస్థలోని జనాభా అంచనా నిపుణులు డాక్టర్ తోషికో కనెడా అన్నారు.కానీ, జనాభా అంచనాలు, భవిష్యత్తు అంచనాల విషయానికి వస్తే జనాభా శాస్త్రవేత్తలు సంఖ్యలను గాలిలోంచి సృష్టిస్తారని దీని అర్థం కాదు."ఇది మన అనుభవం, జ్ఞానం. మనకు అందుబాటులో ఉన్న ప్రతి చిన్న సమాచారం ఆధారంగా కష్టపడి ఆలోచించడం. ఇది చాలా శ్రమతో కూడిన పని." అని డాక్టర్ కనెడా వివరించారు.జనాభా శాస్త్రవేత్తలు ఎప్పటికప్పుడు తమ అంచనాలను సరి చేస్తుంటారు. ఉదాహరణకు, ఈ సంవత్సరం ఐక్యరాజ్య సమితి అంచనా ప్రకారం 2100 నాటికి మనుషుల సంఖ్య ఒక దశాబ్దం క్రితం ఊహించిన దానికంటే 6 శాతం తక్కువ ఉంటుంది.ఇలా తరచుగా సరి చేస్తున్నా, భవిష్యత్తు గురించి నిర్ణయాలు తీసుకోవడానికి ప్రభుత్వాలు, ఇతర విధాన రూపకర్తలకు ఈ జనాభా గణాంకాలు చాలా అవసరం.మరి ఐక్యరాజ్య సమితి తాజా గణాంకాలు మనకు ఏం చెబుతున్నాయి?తాజా ప్రపంచ జనాభా సరళిప్రపంచవ్యాప్తంగా నలుగురిలో ఒకరు, జనాభా ఇప్పటికే గరిష్ట స్థాయికి చేరుకున్న దేశంలో నివసిస్తున్నారని 2024 వరల్డ్ పాపులేషన్ ప్రాస్పెక్ట్స్ చెబుతోంది.126 దేశాలు, ప్రాంతాలలోని జనాభా మరో మూడు దశాబ్దాల పాటు పెరుగుతుంది. వీటిలో భారతదేశం, ఇండోనేషియా, నైజీరియా, పాకిస్తాన్, అమెరికా వంటి ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన దేశాలు కొన్ని ఉన్నాయి.కోవిడ్-19 మహమ్మారి సమయంలో కొద్దిగా క్షీణించిన తర్వాత, అంతర్జాతీయ ఆయుర్దాయం మళ్లీ పెరుగుతోందని ఈ నివేదిక ఒక ఆసక్తికరమైన అంశాన్ని వెల్లడించింది.ప్రపంచవ్యాప్తంగా, ఇప్పుడు జన్మించిన వ్యక్తులు సగటున 73.3 సంవత్సరాలు జీవిస్తారు. 1995తో పోలిస్తే, ఇది 8.4 సంవత్సరాలు పెరిగింది."మరణాల రేటులో మరింత తగ్గుదలతో, 2054లో ప్రపంచవ్యాప్తంగా సగటు జీవిత కాలం 77.4 సంవత్సరాలకు చేరుకుంటుంది." అని నివేదిక పేర్కొంది.

ప్రపంచంలోని వివిధ ప్రాంతాలలో జనాభా పెరుగుదల భిన్నంగా ఉంది. అంగోలా, సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్, డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, నైజర్, సోమాలియా వంటి కొన్ని దేశాలలో, రాబోయే 30 సంవత్సరాలలో జననాల సంఖ్య వేగంగా పెరుగుతుంది. వాటి జనాభా రెట్టింపు అవుతుందని అంచనా.ప్రపంచంలోని కొన్ని ప్రాంతాలలో, జనాభా పెరుగుదలకు వలసలే అతిపెద్ద కారణమని ఈ నివేదిక వెల్లడించింది.

జర్మనీ, జపాన్, ఇటలీ, రష్యా, థాయ్‌లాండ్ సహా - జనాభా ఇప్పటికే గరిష్ట స్థాయికి చేరుకున్న 19 దేశాలలో వలసలు లేకుంటే జనాభా ఇంతకు మునుపే గరిష్ట స్థాయికి చేరుకునేదని, అయితే అది కొంచెం తక్కువగా ఉండేదని గణాంకాలు వెల్లడిస్తున్నాయి.2054 తర్వాత జనాభా గరిష్ట స్థాయికి చేరుకునే అనేక దేశాలలో, వలసలు స్థిరమైన జనాభా పెరుగుదలకు దోహదపడతాయని అంచనా వేస్తున్నారు. వాటిలో ఆస్ట్రేలియా, కెనడా, ఖతార్, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, అమెరికా ఉన్నాయని నివేదిక పేర్కొంది.

"భూగ్రహం మీద జనాభా పునఃపంపిణీ జరిగే విధానంగా వలసలు పెరుగుతున్నాయి," అని ప్రొఫెసర్ బిజాక్ చెప్పారు. "కానీ చాలా దేశాల వద్ద వలసదారులకు సంబంధించిన సమాచారం ఉండదు లేదా దశాబ్దానికి ఒకసారి జనగణన సమయంలో మాత్రమే, పరిమిత పరిధిలోనే ఈ పని చేస్తున్నారు." అని అన్నారాయన.కొన్ని దేశాలు ఇందుకోసం సర్వేలు లేదా జనాభా రిజిస్టర్‌లను ఉపయోగించుకుంటాయని ప్రొఫెసర్ బిజాక్ వెల్లడించారు. "అయితే ఇవి చాలా తక్కువ - ఎక్కువగా యూరప్, ఉత్తర అమెరికా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లాంటి అభివృద్ధి చెందిన దేశాలు." అన్నారు బిజాక్."కొన్ని దేశాలు మొబైల్ ఫోన్ లొకేటర్ల వంటి ప్రత్యామ్నాయ విధానాలను వాడుకోవడానికి ప్రయత్నిస్తున్నాయి. అయితే ఈ ప్రక్రియ అధికారికం కావడానికి ముందు ఇంకా అభివృద్ధి చెందాలి. మనం ఈ డేటాను బాగా అర్థం చేసుకోవాలి." అని ఆయన తెలిపారు.వలసల సరళి, సంతానోత్పత్తి రేట్ల కంటే చాలా వేగంగా మారుతుంది కాబట్టి ఈ వలసలను ట్రాకింగ్ చేయడం చాలా అవసరమని డాక్టర్ కనెడా అన్నారు."ఈ రోజు అత్యల్ప సంతానోత్పత్తి ఉన్న దేశంలోనూ, జనాభా పెరుగుదల రేటు సున్నాకి తగ్గిపోతుందని నేను ఎప్పటికీ ఊహించను. అది అంత వేగంగా మారదు. కానీ ప్రకృతి వైపరీత్యాలు లేదా యుద్ధంలాంటి వాటి వల్ల సంభవించే వలసలతో అది రాత్రికి రాత్రే మారవచ్చు." అన్నారు కనెడా.కానీ అంతర్జాతీయ వలసలను అన్నిటికీ పరిష్కారంగా చూడకూడదని ఐక్యరాజ్య సమితిలో జనాభా సంఖ్యల సమీక్ష విభాగం చీఫ్ క్లేర్ మెనోజీ చెప్పారు."దీర్ఘకాలికంగా అదొక్కటే జనాభా క్షీణతను లేదా ప్రజల జీవిత కాలాన్ని నిర్ణయించలేదు. దీనినే జనాభాలో మార్పులకు సార్వత్రిక, తిరుగులేని 'పరిష్కారం'గా చూడకూడదు." అన్నారు మెనోజీక్రీస్తు పూర్వం 4,000లో మెసొపొటేమియాలోని బాబిలోనియన్ సామ్రాజ్యంలో (ప్రస్తుత ఇరాక్ అని చెప్పవచ్చు) మొట్టమొదటి జనగణనను చేపట్టినట్లు జనాభా శాస్త్రవేత్తలు భావిస్తున్నారు.అప్పటి నుంచి జనగణన సాంకేతికత చాలా అభివృద్ధి చెందింది, కానీ జనాభా శాస్త్రవేత్తల పని సులభతరం అవుతున్నట్లు కనిపించడం లేదు.ప్రభుత్వంపై పెరుగుతున్న అపనమ్మకం, గోప్యత గురించి ఆందోళనలు వంటి సవాళ్లను ఎదుర్కొంటున్న నేపథ్యంలో అమెరికావంటి చాలా అభివృద్ధి చెందిన దేశాలు కూడా కచ్చితమైన డేటాను సేకరించే విషయంలో సమస్యలు ఎదుర్కొంటున్నాయని డాక్టర్ కనెడా చెప్పారు."డేటాపై వెచ్చించే ప్రతి ఒక్క రూపాయి 32 రూపాయల ఫలితాన్ని ఇస్తుంది" అని అన్నారు కనెడా.అభివృద్ధి చెందిన దేశాలలో గణాంకాల సేకరణ సంస్థల బడ్జెట్‌లో కోత పెడుతున్నారని డాక్టర్ కనెడా అన్నారు. ఇక తక్కువ అభివృద్ధి చెందిన, పేద దేశాల విషయానికి వస్తే జనాభా గణాంకాలను సేకరించడానికి అయ్యే ఖర్చులు, ఇతర సమస్యలు పెద్ద సవాలుగా మారాయి. అయినప్పటికీ, "గణాంకాల వ్యవస్థను బలోపేతం చేయడానికి పెట్టే ప్రతి రూపాయి 32 రెట్లు ఎక్కువ ఆర్థిక ప్రయోజనాలను అందిస్తుంది." అని ఐక్యరాజ్య సమితి చెబుతోంది.ప్రపంచంలో అత్యంత దుర్భర స్థితిలో ఉన్న వర్గాల గణాంకాల సేకరణకు ప్రాధాన్యత ఇవ్వాలని ఐక్యరాజ్య సమితి సిఫార్సు చేస్తోంది. "ఉదాహరణకు, యుక్తవయస్సులో ఉన్న తల్లులకు (15-19 ఏళ్ల వయస్సు) సంబంధించి సమగ్రమైన గణాంకాలు లేని ప్రాంతాలే కౌమారదశలో ప్రసవాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలని తెలుస్తోంది."ప్రస్తుత 'వరల్డ్ పాపులేషన్ ప్రాస్పెక్ట్స్' నివేదిక యూఎన్ అధికారిక జనాభా అంచనాలకు సంబంధించిన 28వ ప్రచురణ. 1950 - 2023 మధ్య నిర్వహించిన 1,700 కంటే ఎక్కువ జాతీయ జనగణన ఫలితాలు, రిజిస్ట్రేషన్ వ్యవస్థలు, 2,890 జాతీయ ప్రాతినిధ్య నమూనా సర్వేల ఆధారంగా దీనిని తయారు చేశారు.యూనివర్సిటీ ఆఫ్ వాషింగ్టన్‌లోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ మెట్రిక్స్ అండ్ ఎవాల్యుయేషన్ (%×నవీజు%), వియన్నాలోని ఐఐఏఎస్ఏ-విట్‌జెన్‌స్టెయిన్ సెంటర్‌లు ప్రపంచ జనాభా అంచనాలను రూపొందించే మరో రెండు ప్రధాన సంస్థలు.

# ఈ కీటకాలను తింటే ఆరోగ్యానికి మంచిదా? సింగపూర్ ఏమంటోంది?



మిడతలు, గొల్లభామలు, పేడపురుగులు, బొద్దింకలు సహా 16 రకాల కీటకాలను వండుకుని తినొచ్చని, వాటి విక్రయాలు జరుపుకోవచ్చంటూ సింగపూర్ ఫుడ్ ఏజెన్సీ (ఎస్ఎఫ్ఏ) అనుమతులు ఇచ్చింది.ప్రపంచవ్యాప్తంగా ఇప్పటిదాకా 2,100కిపైగా తినడానికి పనికొచ్చే కీటకాలు ఉన్నాయని పరిశోధకులు గుర్తించారు. ఈ కీటకాల్లో చాలా ముఖ్యమైన విటమిన్స్, ఖనిజాలు ఉన్నాయని చెబుతున్నారు."ప్రొటీన్ వనరుల విషయంలో కీటకాలు విస్మరణకు గురయ్యాయి. పైగా వాతావరణ మార్పులతో పోరాడటానికి ఇదొక మార్గం" అని వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ 2022 నాటి నివేదిక చెబుతోంది."మనిషి తినదగిన కీటకాలు ఆరోగ్యవంతమైనవి. వాటిల్లో మంచి పోషక పదార్థాలు, ప్రొటీన్లు ఉంటాయి. అంతేకాదు, అవి మనకు అందుబాటులో ఉంటాయి. ఎక్కువగా దొరుకుతాయి కూడా" అని పరిశోధకులు చెబుతున్నారు.ప్రపంచంలో కీటకాల సంఖ్య 10 క్వింటిలియన్ (ఒకటి పక్కన 18 సున్నాలు ఉంచితే వచ్చే సంఖ్య) దాకా ఉంటుందని అంచనా.కీటకాల పెంపకం ద్వారా వెలువడే కర్బన ఉద్గారాలు కూడా చాలా తక్కువ. చెప్పాలంటే.. ప్రపంచవ్యాప్తంగా మానవ కార్యకలాపాల వల్ల వెలువడే మొత్తం కర్బన ఉద్గారాల్లో ఒక్క వ్యవసాయం నుంచే 25% విడుదల అవుతున్నాయి.వ్యవసాయంతో పోలిస్తే, కీటకాల సాగు ద్వారా చాలా తక్కువ కర్బన ఉద్గారాలు వెలువడతాయి.నత్తల కూర కోసం ఇక్కడికి లక్షల మెక్సికోలోని కొన్ని ప్రాంతాలలో గొల్లభామలతో చేసిన వంటకాలను వడ్డించే సంప్రదాయం ఉంది.థాయ్‌లాండ్, కంబోడియా లాంటి అగ్నేయాసియా దేశాలలో చీమలు, చిమటలు, సాలీళ్ళను లాగించడం సాధారణమే.భారత్‌లోనూ కొన్ని ప్రాంతాల్లో తొలకరి వర్షాలు పడగానే పుట్టల్లోంచి బయటికి వచ్చే ఉసిళ్లను వేయించుకుని తింటారు.ఇప్పుడీ దేశాల జాబితాలో సింగపూర్ కూడా చేరింది. తమ వంటకాల్లో కీటకాలను కూడా చేర్చుకుంది.చాలా రకాల కీటకాలను ఆహార పదార్థాలుగా ఊహించుకోవడానికే కొందరు ఇష్టపడరు. వెంటనే 'యాక్...' అనే ఫీలింగ్ వస్తుంది. అవి మురికిగా ఉంటాయని, రోగాలను వ్యాప్తి చేస్తాయనే భావన ఉంటుంది.కానీ, 2017 గణాంకాల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 200 కోట్ల మంది ప్రజలు తమ సంప్రదాయంలో భాగంగా కీటకాలను తింటున్నారని ఒక అంచనా. ఇప్పుడిప్పుడే పాశ్చాత్య దేశాల్లో దీని గురించి చర్చ జరుగుతోంది.నెదర్లాండ్స్, ఆఫ్రికాల్లో కీటకాల పెంపకం ప్రారంభమైంది. కీటకాలే అసలైన సూపర్ ఫుడ్ అని మనుషులు తినగలిగే కీటకాల వ్యాపారి షామి రాడియా అన్నారు."కీటకాలు అసలైన సూపర్ ఫుడ్. వాటిల్లో ప్రొటీన్, మినరల్స్, అమైనో ఆమ్లాలు అధికంగా ఉంటాయి. వాటిని తినడంలో అర్థం ఉంది" అని ఆమె చెప్పారు..మాంసాహారం తినడం కంటే కీటకాలను తినడం పర్యావరణానికి మంచిది. వీటికి జీవ వ్యర్థాలను ఆహారంగా ఇవ్వవచ్చు. జంతువుల పెంపకంతో పోలిస్తే.. కీటకాల పెంపకానికి తక్కువ స్థలం, తక్కువ నీరు అవసరం అవుతుంది.సాధారణంగా జంతువులు బలంగా తయారవ్వడానికి ఎక్కువ దాణా లేదా ఆహారం అవసరం.ాహరణకు ఏదైనా జంతువు కేజీ బరువు పెరగాలంటే దానికి 8 కేజీల దాణా అవసరం. కానీ, కీటకాలు అలా కాదు. వాటి రక్తం వేడిగా కాకుండా చల్లగా ఉండటంతో, సగటున 2 కిలోల ఆహారానికి 1 కిలో 'కీటక ద్రవ్యరాశి' వస్తుంది.ఆఫ్రికా, దక్షిణ అమెరికా, ఆసియా దేశాల్లో సుమారు 2,000 రకాల కీటకాలను తింటుంటారు. థాయిలాండ్‌లో అయితే కీటకాల పెంపకం ఓ పరిశ్రమగా అభివృద్ధి చెందుతోంది. 20,000 ఫారాలు ఉన్నాయి. థాయిలాండ్ ఏటా 7,500 టన్నుల కీటకాలను ఉత్పత్తి చేస్తోంది.అయితే ఐరోపా, అమెరికాలలో కీటకాలను తినడానికి చాలా మంది ఇంకా వెనకాడుతున్నారు. అద్భుతమైన రుచి, పర్యావరణ, పోషఖ ప్రయోజనాలు ఉన్నప్పటికీ వాటిపైపు చూడడం లేదు.అయితే యూకేలో కీటకాలు తినాలని భావించే వారు ముందుగా కీచురాళ్లు, మీల్ వార్మ్‌లతో మొదలు పెట్టాల్సి ఉంటుందని యూకేలోని ఆక్స్‌ఫర్డ్ బ్రూక్స్ యూనివర్సిటీకి చెందిన కన్స్యూమర్ సైకాలజీ, మార్కెటింగ్ విభాగాల రీసెర్చర్ ఇంద్రానీల్ ఛటర్జీ సూచించారు. ఎందుకంటే గ్రాస్‌హాపర్స్ కన్నా అవే రెడీగా దొరుకుతాయి."సప్లయ్ చైన్‌లో ఇబ్బందులు ఉన్నాయేమో.. గ్రాస్‌హాపర్స్ లభ్యత తక్కువగా ఉంది. వాటిని ప్రస్తుతం యూకేలో పెద్దయెత్తున పెంచడం లేదు. అందువల్ల వాటిని కొనుగోలు చేయడం కష్టంగా ఉంది" అని ఛటర్జీ వివరించారు. మరోవైపుచాలా దేశాల్లో అడవుల్లాంటి వాతావరణం సృష్టించి వైల్డ్ హార్వెస్టింగ్ పేరుతో విస్తృతంగా కీటకాలను పెంచడంపై ఆందోళన వ్యక్తమవుతోంది.ఇప్పటికే వాతావరణంలోని మార్పులు, తెగుళ్లు, పురుగుమందుల కారణంగా వాటి ఉనికికి ముప్పు ఏర్పడింది. ఇలాంటి సందర్భంలో వాటిని ఆహారంగా వినియోగించుకుంటూ పోతే ఒత్తిడి పెరుగుతుందనే అభిప్రాయాలు కూడా ఉన్నాయి.సీ కుకుంబర్: సెక్స్ సమస్యలను తీర్చే ఈ సముద్ర జీవులకు ఎందుకంత డిమాండ్?2050 నాటికి ప్రపంచ జనాభా 970 కోట్లకు చేరుకుంటుందని ఓ అంచనా. అంతటి జనాభాకు సరిపడా ఆహారం కావాలంటే, ప్రస్తుతం ఉన్న ఆహార ఉత్పత్తి రెట్టింపు కావాలి.మరోవైపు మాంసాహారం మాని, దాని ద్వారా వచ్చే ప్రొటీన్లను ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా తీసుకోవాలని శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు.ఈ నేపథ్యంలో, పురుగులను తినడం.. మీకు ఇబ్బంది అనిపిస్తే కీటకాలని అని పిలుద్దాం. అలా కీటకాలను తినడం ద్వారా భవిష్యత్తులో తలెత్తే ఆహారలోటును భర్తీ చేయొచ్చని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

## 'సీరియల్ కిల్లింగ్స్': ఆ 42 మంది మహిళలను చంపింది ఒకరేనా?





కెన్యాలో సీరియల్ కిల్లర్ అనే ఆరోపణలున్న ఒక వ్యక్తిని అరెస్ట్ చేయడం ఆ దేశంలో ప్రకంపనలు సృష్టించింది.ఆయనను అరెస్టు చేసిన పరిస్థితులపై చాలామంది ప్రశ్నలు సంధిస్తున్నారు.కాలిన్స్ జుమైసీ ఖాలుషా అనే వ్యక్తి 42 మంది మహిళలను చంపినట్లు అంగీకరించారని పోలీసులు చెబుతున్నారు.అయితే, 33 ఏళ్ల కాలిన్స్‌ను నేరం అంగీకరించేలా హింసించారని మంగళవారం కోర్టులో ఆయన తరఫు న్యాయవాది వాదించారు.కాలిన్స్ కేసులో ఇది తాజా ట్విస్ట్. రాజధాని నైరోబీలోని ఒక పోలీస్ పోస్ట్‌కు సమీపంలో ఉన్న వాడుకలో లేని ఒక క్వారీలో ప్లాస్టిక్ కవర్లలో చుట్టిన తొమ్మిది మృతదేహాల అవశేషాలను ఇటీవల గుర్తించారు. ఈ మృతదేహాలన్నీ ఛిద్రమైన స్థితిలో దొరికాయి. 1) పోలీస్ పోస్ట్‌కు కొన్ని మీటర్ల దూరంలోకి ఈ మృతదేహాలు ఎలా వచ్చాయి?ముకురు క్వా న్జెంగా ఏరియాలోని ఒక పోలీస్ పోస్ట్‌కు 100 మీటర్ల దూరంలో ఈ మృతదేహాలు దొరికాయి.పోలీస్ పోస్ట్‌కు చాలా సమీపంలో మృతదేహాలను పడేస్తుంటే పోలీసులు ఎందుకు గుర్తించలేకపోయారని చాలామంది సందేహం వ్యక్తం చేస్తున్నారు.ఈ విషయంలో అధికారుల అలసత్వాన్ని స్థానికులు విమర్శించారు.ఘటనా స్థలానికి సమీపంలోని పోలీస్ పోస్ట్‌కు చెందిన అధికారులను ట్రాన్స్‌ఫర్ చేసినట్లు తాత్కాలిక పోలీస్ చీఫ్ డగ్లస్ కాంజా ప్రకటించారు.ఈ మృతదేహాలను పోలీసులు ఎందుకు గుర్తించలేకపోయారనే అంశాన్ని విచారించారో లేదో తెలియలేదు.అయితే, ఈ అంశంలో పోలీసుల పాత్రపై ప్రాథమిక దర్యాప్తు జరుగుతోందని అధికారులు తెలిపారు.ఈ మృతదేహాలను సాధారణ వ్యక్తి ఒకరు గుర్తించడం స్థానికులను ఆశ్చర్యపరుస్తోంది.కనిపించకుండా పోయిన వారిలో జోసెఫిన్ ఓవినో కూడా ఒకరు. జోసెఫిన్ తమ కుటుంబంలో ఒకరికి కలలోకి వచ్చి మృతదేహాలున్న ఈ ప్రదేశాన్ని గుర్తించడంలో సాయపడిందని ఆ కుటుంబీకులు చెప్తున్నారు.దీనిపైనా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఆ తర్వాత కొంతమంది యువకులకు డబ్బులిచ్చి క్వారీలోని చెత్త కుప్పలోని శిథిలాల్లో వెతికించామని జోసెఫిన్ కజిన్ డయానా కెయా సిటిజన్ టీవీతో చెప్పారు.బాగా కుళ్లిపోయిన స్థితిలో ఉన్న తొమ్మిది మృతదేహాలను శుక్రవారం ఆ క్వారీలో గుర్తించారు. నైలాన్ సంచిలో మృతదేహాలను ఉంచి, తాడుతో కట్టేశారు.ఈ విషయం ప్రజల నుంచి తెలిసిందని తొలుత పోలీసులు చెప్పారు.ఆ తర్వాత ఈ కేసు గురించి ప్రశ్నించినప్పుడు డైరెక్టర్ ఆఫ్ క్రిమినల్ ఇన్వెస్టిగేషన్స్ హెడ్ మొహమ్మద్ అమిన్ మాట్లాడుతూ, "మేం కలలు కనే వాళ్లం కాదు, కలల్ని నమ్మం" అని అన్నారు.మృతదేహాలు కుళ్లిపోయిన స్థితిని చూస్తే, వారిని వేర్వేరు సమయాల్లో చంపి ఉంటారని అర్థమవుతుందని పోలీసులు అన్నారు.కాలిన్స్ రెండేళ్లుగా మహిళలను హత్య చేస్తున్నట్లు ఒప్పుకున్నారని పోలీసులు తెలిపారు.అయితే, ఈ మృతదేహాల అవశేషాలను వారిని చంపేసినప్పుడే పారేశారా? లేదా ఇటీవలే ఇక్కడ వదిలేశారా అనే అంశంలో స్పష్టత లేదు.పోలీసులు చెబుతున్నదానిలో చాలా లొసుగులు ఉన్నాయని హకీ ఆఫ్రికా రైట్స్ గ్రూప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ హుస్సేన్ ఖలీద్ అన్నారు.రెండేళ్లుగా ఎలాంటి అనుమానాలు వ్యక్తం చేయని పోలీసులు, మృతదేహాలు లభ్యమైన మూడు రోజుల్లోపే ఒక వ్యక్తిని అరెస్ట్ చేశారు.కాలిన్స్‌ను ఒక బార్‌లో పట్టుకున్నామని సోమవారం పోలీసులు చెప్పారు.అనుమానితుడి ఇంటి నుంచి స్వాధీనం చేసుకున్నామంటూ పోలీసులు 10 ఫోన్లు, ఒక ల్యాప్‌టాప్, గుర్తింపు కార్డులు, మహిళల దుస్తులను మీడియాకు చూపించారు. అనుమానితుడి ఇల్లు కూడా మృతదేహాలు లభ్యమైన ప్రదేశానికి సమీపంలోనే ఉంది.బాధితుల్లో ఒకరి మొబైల్ ఫోన్‌ను జియో లొకేటింగ్ చేయడం ద్వారా కాలిన్స్ ఆచూకీని గుర్తించామని పోలీసులు వెల్లడించారు. అయితే, ఈ సాక్ష్యాల చెల్లుబాటుపై కాలిన్స్ తరఫు న్యాయవాది అనుమానాలు వ్యక్తం చేశారు.ఇప్పటివరకు ఒకే మృతదేహాన్ని గుర్తుపట్టారు. అది 24 ఏళ్ల రోసెలిన్ ఒంగోగో మృతదేహం.జూన్ 28న పని మీద ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఆమె అప్పటినుంచి కనిపించకుండా పోయారని బీబీసీతో రోసెలిన్ సోదరుడు ఎమ్మాన్యుయేల్ ఒంగోగో చెప్పారు.ముకురులో కొందరి మృతదేహాలు లభ్యమయ్యాయని తెలిసి అక్కడికి వెళ్లినట్లు ఆమె కుటుంబీకులు తెలిపారు.దుస్తులు, హెయిర్ స్టయిల్‌ను బట్టి రోసెలిన్ మృతదేహాన్ని ఆమె కుటుంబీకులు గుర్తించారు.కాలిన్స్ భార్యే అతని మొదటి బాధితురాలని పోలీసులు ఆరోపిస్తున్నారు. ఇతర బాధితులకు చెందిన వస్తువుల్లో ఆయన భార్య గుర్తింపుకార్డు కూడా లభ్యమైందని వెల్లడించారు.జోసెఫిన్ మృతదేహం గుర్తింపు కోసం ఇంకా ఎదురుచూస్తున్నామని బీబీసీతో ఆమె కుటుంబం తెలిపింది.తీహార్ జైలులో కల్వకుంట్ల కవితకు అస్వస్థత, ఆస్పత్రికి తరలించిన అధికారులు, దిల్లీ మద్యం పాలసీ కేసులో ఇప్పటి వరకు ఏం జరిగింది?

**కెన్యాలో మహిళల భద్రత గురించి పోలీసులు ఏం చెబుతున్నారు?**

తాజాగా తొమ్మిది మృతదేహాలు లభ్యం కావడంతో జనవరిలో 20 ఏళ్ల రీటా వేనీ దారుణ హత్య ఉదంతం మళ్లీ బయటకు వచ్చింది.నైరోబీలోని ఒక అద్దె ఇంట్లో రీటా మృతదేహాన్ని గుర్తించారు. ఈ కేసు ఇంకా పరిష్కారం కాలేదు.ఈ కేసు దేశవ్యాప్తంగా పెరుగుతున్న మహిళల హత్యలు, ఇతర హింసలపై నిరసన ప్రదర్శనలకు దారితీసింది.కెన్యాలో 2016-2023 మధ్య 500 మందికి పైగా మహిళల హత్య కేసులు నమోదయ్యాయని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ వెల్లడించింది. తాజాగా క్వారీలోని చెత్తకుప్పలో లభ్యమైన మృతదేహాలన్నీ మహిళలవే.స్త్రీ హత్యలు, మహిళలపై హింసకు సంబంధించిన కేసులను పరిష్కరించడానికి పోలీసులు ఏమి చేస్తున్నారని ప్రశ్నించినప్పుడు, ఈ విషయాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించలేమని పోలీస్ శాఖ అధికార ప్రతినిధి రెసిలా ఒన్యాంగో అన్నారు. అందరి ప్రాణాలను, ఆస్తులను రక్షించడమే పోలీసుల పని అని బీబీసీకి ఆమె చెప్పారు.

## 171 ఏళ్ల క్రితం సముద్రంలో మునిగిన ఓడ.. తాజాగా బయటపడ్డ భారీ నిధి.. విలువెంతో తెలిస్తే షాక్ అవ్వాల్సిందే..

స్వీడెన్ సముద్రంలో మునిగిపోయిన 171 ఏళ్ల నాటి ఓడను డైవర్లు కనుగొన్నారు. ఓడలో దొరికిన వస్తువులను చూసి వారంతా ఆశ్చర్యంలో మునిగిపోయారు. పరిశోధకులు ఆ ఓడలో పురాతన షాంపైన్ వైన్, మినరల్ వాటర్, పింగాణీ వస్తువులను కనుగొన్నారు. 19వ శతాబ్దంలో మునిగిపోయిన ఓడ శిథిలాలు బాల్టిక్ సముద్రంలో దాదాపు 190 అడుగుల లోతులో గుర్తించారు. సముద్రం లోతులో మునిగిపోయిన 171 ఏళ్ల నాటి ఓడను గుర్తించారు పరిశోధకులు. స్వీడన్ తీరంలో దాదాపు 190 అడుగుల లోతులో మునిగిపోయిన ఓడ శిథిలాలను పోలిష్ డైవర్ల బృందం కనుగొంది. ఓడలో షాంపైన్, వైన్, మినరల్ వాటర్, పింగాణీ వస్తువులను వారు కనుగొన్నారు. పరిశోధకులు తెలిపిన వివరాల మేరకు.. బాల్టిక్ సముద్రం అడుగున మునిగిపోయిన ఓడ ఓపెన్ చేయని సీల్డ్ షాంపైన్ సీసాలతో నిండి ఉన్నట్టుగా గుర్తించారు. ఈ నౌక 19వ శతాబ్దానికి చెందినది. ఏళ్ల తరబడి నీళ్లలో మునిగిపోయి ఉన్న ఈ ఓడ ఖరీదైన మద్యం సీసాలతో నిండిపోయి ఉందని పోలిష్ డైవర్ల బృందం తెలిపింది. ఈ ఓడలో 100 కంటే ఎక్కువ షాంపైన్ బాటిళ్లు ఉన్నాయని పరిశోధకులు తెలిపారు. డైవర్లు సముద్రపు అడుగుభాగంలో మునిగిపోయిన ఓడల కోసం కొన్నేళ్లుగా వెతుకుతున్నందున, ఈ ఆవిష్కరణ చాలావరకు యాదృచ్ఛికమని అన్నారు పరిశోధకులు.వందల ఏళ్ల క్రితం సముద్రంలో మునిగిపోయిన ఓడను కనుగొన్న టీమ్ లీడర్ టోమాస్జ్ స్టాచురా ఒక పత్రికా ప్రకటనలో మాట్లాడుతూ.. నీళ్లలో మునిగిపోయిన ఓడ శిథిలాలలో షాంపైన్, మినరల్ వాటర్, పింగాణి పాత్రలు పెద్ద మొత్తంలో ఉన్నాయని చెప్పారు.


## ఎడిటోరియల్

# వరద నీటి వృథా ఇంకెన్నాళ్లు?



మన దేశంలో వాతావరణం విచిత్రంగా ఉంటుంది. అయితే అతివృష్టి లేకుంటే అనావృష్టి. నిన్నమొన్నటి వరకు రుతుపవనాలు కోసం నిరీక్షించి విసిగిపోగా ఇప్పుడు ఎడతెరిపిలేని కుంభవృష్టితో మునిగితేలవలసి వస్తోంది. గత కొన్ని రోజులుగా అసోం, మహారాష్ట్ర, ఉత్తరాఖండ్ , హిమాచల్‌ప్రదేశ్ తదితర రాష్ట్రాలు వర్షాల బీభత్సాన్ని ఎదుర్కొంటున్నాయి. ముఖ్యంగా మహారాష్ట్రలో గత వారం రోజులుగా భారీగా వర్షాలు కురుస్తున్నాయి. ప్రాణనష్టం, ఆస్తుల నష్టం సంభవిస్తోంది. 2019లో రుతుపవనాల వల్ల వచ్చే భారీ వర్షాలు, వరదల కారణంగా దేశం మొత్తం మీద రూ. 57,000 కోట్ల వరకు నష్టం ఏర్పడగా, ఒక్క తమిళనాడులోనే రూ. 26,000 కోట్ల వరకు నష్టం జరిగింది. దాదాపు 13 రాష్ట్రాలు వరద నీటిలో తేలియాడాయి. ఇంత జరిగినా వరద నీటిని మళ్లించి పదిలపర్చుకునే విధానాలు దేశంలో లేకపోవడం పెద్దలోపం. కుంభవృష్టితో రిజర్వాయర్లలో నీరు ప్రమాదస్థాయి దాటిపోతుండడంతో గేట్లు బార్లాతెరిచి వరదనీటిని బయటకు పంపవలసి వస్తోంది. ఆ నీరంతా వృథాగా సముద్రం పాలవుతుందే తప్ప నిల్వ చేసుకోలేకపోతున్నాం.మళ్లీ వేసవిలో నీటి వనరులు ఎండిపోయి అల్లాడిపోవలసి వస్తోంది. ఇప్పుడు భారీగాచేరుతున్న వరద నీటిని నిల్వచేసుకోలేమా? ఈ మేరకు ప్రభుత్వాలు ఎందుకు ప్రయత్నాలు చేయడం లేదు? అన్న ప్రశ్నలు వెంటాడుతున్నాయి. దేశం లో నాలుగు మాసాల వ్యవధిలో 80% వర్షపాతం ద్వారా నీరు సమకూరుతుంది. అయితే వాతావరణ మార్పుల వల్ల రుతుపవనాల సమయంలో చాలా తక్కువ వ్యవధిలో ఎడతెరిపిలేని వర్షపాతం సంభవించి వరదలు ముంచెత్తుకు వస్తున్నాయి. జులై 25 వరకు వరద ప్రవాహం రిజర్వాయర్లలో ఎంత చేరిందో ఎంత బయటకు వృథాగా సముద్రం పాలయిందో పరిశీలిస్తే చాలా వరకు నీటిని ఆదా చేసుకోలేకపోతున్నామన్న ఆవేదన కలగక మానదు. ఉదాహరణకు గోదావరిలో ప్రాణహిత, ఇంద్రావతి, శబరి, సీలేరు నుంచి భారీగా ప్రవాహం రావడంతో ధవళేశ్వరం నుంచి 13.17 లక్షల క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి విడిచిపెట్టవలసి వచ్చింది. 24 వతేదీ వరకు 393 టిఎంసిలు సముద్రం లోకి చేరగా, 25వ తేదీ నాటికి మరో 125 టిఎంసిలు సముద్రం లోకి చేరాయి. తుంగభద్ర డ్యామ్ గేట్లు ఎత్తి 18,746 క్యూసెక్కుల నీటిని బయటకు విడిచిపెట్టారు. సెంట్రల్ వాటర్ కమిషన్ డేటా ప్రకారం ప్రాజెక్టుల ద్వారా నీటి నిల్వ సామర్థ్యం 257 బిలియన్ క్యూబిక్ మీటర్ల (బిఎంసి) నుంచి 325 బిలియన్ క్యూబిక్ మీటర్ల వరకు ఉంటోంది.సగటు వార్షిక వర్షపాతం 3880 బిలియన్ క్యూబిక్ మీటర్లుగా పరిగణిస్తే దాదాపు 2000 బిలియన్ క్యూబిక్ మీటర్ల వరకు వర్షపాతం నీరు నిల్వకాకుండా వృథాగా పోతోంది. దాదాపు 50 ఏళ్ల తరువాత ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో గత మార్చిలో ప్రపంచ నీటి సదస్సులో ప్రాజెక్టుల బలోపేతం పైన, నీటి నిల్వపైన చర్చలు జరిగాయి. నీటి సంరక్షణ, భద్రతపై అమలు చేయాల్సిన కార్యాచరణ పైనా భారత్‌తోపాటు దాదాపు 164 దేశాల ప్రభుత్వాలు ప్రతిపాదనలు సమర్పించాయి. మరి ఈ ప్రతిపాదనలు ఎంతవరకు కార్యాచరణలోకి వస్తాయో ఆలోచించాల్సిందే. భారీ వర్షాల వల్ల ముంచుకొచ్చిన వరద నీటిని క్రమబద్ధీకరించి నిల్వ చేసుకునే ఏర్పాట్లు లోపిస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో 'నీటిని పదిలపరుచు సద్వినియోగించు' అనే లక్షాన్ని నెరవేర్చడానికి ప్రయత్నించక తప్పదు. వర్షాలు, వరదల వల్ల తీర మైదానాలు రీఛార్జి అవుతుంటాయి. అలా రీఛార్జి అయ్యే నీటి కన్నా ఎక్కువగా తోడేస్తే అవి మురికి నీళ్లుగా మారతాయి.అత్యంత విలువైన జలసిరి నశించక తప్పదు. నగరాలు, పట్టణాల్లో, పరిశ్రమల్లో వ్యవసాయంలో అవసరాలకు మించి నీటిని విచక్షణారహితంగా తోడేయడంతో నదులు ప్రవాహం తగ్గి క్షీణిస్తున్నాయి. ఉదాహరణకు తమిళనాడులోని తమిళ బరణి నది తిరునల్వేలి, తూతుకుడి, నగరాల మీదుగా 100 కిమీ పొడవునా ప్రవహిస్తోంది. ఈ రెండు నగరాల జనాభా మిలియన్‌కు పైగా ఉంటుంది. రోజుకు ఒక్కొక్కరికి తలసరి 100 లీటర్ల నీరు అవసరం అవుతుంది. నది ఒడ్డున కట్టడాల ప్రాంతాన్ని మినహాయిస్తే 75 కిమీ వరకే నది ప్రవహిస్తోంది. నదికి రెండు వైపులా కిలోమీటరు పరిధిలో స్వచ్ఛమైన నీటిని పదిలం చేయవచ్చు.ఈ నదీ ప్రవాహప్రాంతం (75కిమీ) 50% వరకు వాన నీటిని గ్రహిస్తుంది. అంటే ఏటా 100 సెం.మీ వంతున వర్షపాతాన్ని గ్రహిస్తుందని చెప్పవచ్చు. రుతుపవనాల సమయంలో వరదకు నీటిమట్టం 4 మీటర్ల వరకు పెరిగి ప్రవాహ ప్రాంత మైదానంలో 3 మీటర్ల లోతున నీరు ఇంకుతుంది. దీని వల్ల 15 నుంచి 50% పరిమాణంలో నీటి లభ్యత చేకూరుతుంది. ఈ విధంగా పట్టణ అవసరాలకు ఈ నీరే ఉపయోగపడుతుంది. కానీ ప్రవాహమైదానంలో కట్టడాలు అక్రమంగా పుట్టుకొస్తున్నాయి. ఫలితంగా నీటి సమస్య ఎదురయ్యే పరిస్థితులు నెలకొంటున్నాయి.

# డిజిటల్ యూనివర్శిటీ ఆవశ్యకత



విద్యా బోధన ఎన్నో రకాలు, ఆ బోధనకు ఎన్నో మార్గాలు. విద్యార్థులు, గురువులు ప్రత్యక్షంగా ఒకరి సమక్షంలో ఒకరుండి చదువు నేర్పడం, నేర్చుకోవడం సాంప్రదాయిక విధానం. అయితే వివిధ కారణాల వల్ల అందరికీ అది సాధ్య పడక పోవచ్చు . పాఠశాలలు అంతటా అందుబాటులో ఉన్నా కాలేజీలు పట్టణాలకు, యూనివర్శిటీలు నగరాలకే పరిమితం. తగిన ఆర్థిక స్తోమత ఉంటే తప్ప పైచదువులు అందుకోలేరు. 2021-22 విద్యా సంవత్సరంలో మన దేశంలో పదవ తరగతి తర్వాత 35 లక్షల మంది పైచదువులకు వెళ్లలేకపోయారని స్కూల్ ఎడ్యుకేషన్ డేటాలో ఉంది. పదవ తరగతి చదివిన విద్యార్థుల్లో వీరు 20% ఉంటారు. రాష్ట్రాల వారీగా చూస్తే ఈ సంఖ్య ఒడిశా, బీహార్‌లలో 40% పైగా ఉంటే, కర్ణాటక, ఎపి, తెలంగాణలో 27% ఉంది. ఉన్నత విద్య, నైపుణ్య శిక్షణ కొరవడితే రాబోయే కాలంలో యువత దేశానికి భారంగా మారే పరిస్థితులు ఉత్పన్నమవుతాయి. అందుకే నూతన జాతీయ విధానం ద్వారా 2030 నాటికి ఈ సంఖ్యను వీలైనంత తగ్గించాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. దీని కోసం విద్యా విధానంలో భారీ మార్పులు అవసరం.విద్యా వ్యాప్తికి ప్రత్యక్ష బోధన సాధ్యం కాని చోట 1980 లలో దూర విద్య ప్రవేశించి డ్రాప్‌అవుట్‌ని తగ్గించే ప్రయత్నం చేస్తోంది. ఓపెన్ స్కూళ్ళు, యూనివర్శిటీల కరస్పాండెన్స్ కోర్సుల ద్వారా ఎందరో ఉన్నత విద్యను అందుకుంటున్నారు. పనులు చేసుకుంటూ ఇంటి వద్ద నుండే వీటిలో ప్రవేశం పొంది వివిధ కోర్సులు పూర్తి చేసి ఉద్యోగాల్లో చేరినవారు, పదోన్నతి పొందినవారు ఎందరో ఉన్నారు. అయితే స్టడీ మెటీరియల్ పోస్టు ద్వారా తెప్పించుకోవటం, అప్పుడప్పుడు కాంటాక్ట్ క్లాసులు హాజరుకావడం, నియమిత కేంద్రాలకు వెళ్లి పరీక్షలు రాయడం జరుగుతోంది. ఎక్కడికి కదలకుండా ఉన్నచోట నుండే ఉన్నత చదువులు పూర్తి చేసే సౌకర్యం ఈ సాంకేతిక విప్లవం కాలంలో సాధ్యపడుతుంది. ఈ విధానానికి డిజిటల్ యూనివర్శిటీలు తోడ్పడుతాయి. ఇది డిజిటల్ యుగం. ఇంటర్నెట్ సౌకర్యం అందుబాటులో ఉండి వీలైనంత తక్కువ ధరలో కంప్యూటర్ టాబ్ కొనగలిగితే కొండల్లో, కోనల్లో ఉన్నా ఎంటెక్ లాంటి ఉన్నత సాంకేతిక విద్య కూడా ఈ రోజుల్లో సాధించవచ్చు.మన కేంద్ర ప్రభుత్వం పోయిన బడ్జెట్‌లోనే కేంద్రీయ డిజిటల్ విశ్వవిద్యాలయం కోసం రూ. 4 కోట్లు కేటాయించింది. ఆ మొత్తంతో ఎలాంటి పురోగతి లేకపోవడంతో తాజా బడ్జెట్‌లో రూ. 100 కోట్లు నేషనల్ డిజిటల్ యూనివర్శిటీ ఏర్పాటుకు అందిస్తోంది. పార్లమెంట్‌లో యాక్ట్ ద్వారా కేంద్రం జాతీయ డిజిటల్ వర్శిటీని నెలకొల్పాలి. అప్పుడే ఆ యూనివర్శిటీ కోర్సులు అందుబాటులోకి వస్తాయి. ఈ ఏడాదిలో ఇది సాధ్యపడవచ్చు. డిజిటల్ యూనివర్శిటీలో కోర్సుల నిర్వహణ, విద్యా బోధన, పరీక్షలు అన్ని డిజిటల్ మాధ్యమంలోనే జరుగుతాయి. ఇన్ఫర్మేషన్, కమ్యూనికేషన్ టెక్నాలజీ ఆధారంగా వర్చువల్ మోడ్‌లో సర్వం సాధ్యపడుతుంది. హబ్ అండ్ స్పోక్స్ దీనికి మూలాధారం. హబ్ అంటే నిర్వహణ కేంద్రం, స్పోక్స్ అంటే ఈ వ్యవస్థను సమన్వయ పరిచే విద్యా సంస్థలు.

కేంద్ర విద్యా శాఖ, ఎలక్ట్రానిక్స్, ఐటి మంత్రిత్వ శాఖల సమన్వయంతో ఇది ఏర్పాటవుతుంది. దేశంలో విశ్వవిద్యాలయాలకు పెద్ద అయిన యుజిసి ఇందులో కీలక పాత్ర పోషిస్తోంది. దేశంలోని ఆన్‌లైన్, డిస్టెన్స్ ఎడ్యుకేషన్‌ను ఆధునీకరించాలనే సంకల్పం యుజిసికి ఉంది. ఆ సంస్థ ముందుకొచ్చిందంటే డిజిటల్ చదువుకు అన్ని రకాల గుర్తింపు లభించినట్లే. ఇప్పటికే దేశ పౌరులకు వివిధ సేవలు అందిస్తున్న కామన్ సర్వీస్ సెంటర్ల ద్వారా ఈ వ్యవస్థను అనుసంధానం చేస్తారు. ఈ కోర్సుల్లో చేరడానికి కనీస విద్యార్హత ఉంటే చాలు. ప్రవేశానికి ఎలాంటి ఎంట్రన్స్ పరీక్షలు ఉండవు. కోర్సు పూర్తికి నిర్ణీత గడువు కాలం ఉండదు. భాషా మార్పు సాంకేతికత అందుబాటులో ఉన్నందున ప్రాంతీయ, మాతృభాషల్లో బోధనను పొందవచ్చు. ఫీజులు తక్కువగా ఉంటాయి. పైగా ఈఎం ఐ విధానంలో కిస్తులుగా చెల్లించే సదుపాయం కల్పిస్తున్నారు.

ముందుగా దేశంలోని ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్‌లో, న్యాక్ గ్రేడింగ్‌లో వందలోపు రేటింగ్ వచ్చిన విద్యా సంస్థలను యుజిసి ఎంపిక చేసి అందులోని బోధనను, కోర్సులను డి యు విద్యార్థులకు అందే ఏర్పాట్లు చేస్తుంది. దీని ద్వారా ఒక గొప్ప విద్యా సంస్థలో అడ్మిషన్ లభించకున్నా అదే కోర్సును డిజిటల్ ప్లాట్ ఫారం ద్వారా పూర్తి చేయవచ్చు. డిజిటల్ యూనివర్శిటీ కోసం యుజిసి కేవలం టాప్ కాలేజీలను ఎంపిక చేస్తున్నందువల్ల ఆయా క్లాసుల్లో విద్యార్థులు వినే లెక్చర్లు వీరికి లభిస్తాయి. తద్వారా డియులో అవే కోర్సుల్లో చేరి ఎంతో మంది నిష్ణాతులు, నిపుణులుగా తయారయ్యే అవకాశం ఉంది. యువతలో నైపుణ్య లేమి అంతరించి ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయి. రోజురోజుకు పెరుగుతున్న నిరుద్యోగితను గణనీయ స్థాయిలో తగ్గించవచ్చు. దేశంలోకి వస్తున్న ప్రపంచ స్థాయి కంపెనీల మానవ వనరుల అవసరాన్ని తీర్చే స్థాయికి యువత ఎదిగే అవకాశం ఉంది. విశాలమైన మన దేశంలో గ్రామీణ ప్రాంతమే ఎక్కువ. పేదరికం వల్ల, రవాణా సౌలభ్యం లేనందువల్ల ఏ మూలాన ఏ ప్రతిభ ఉందో తెలియదు.

అన్ని ప్రాంతాల శక్తిసామర్థ్యాలు బయటకు రావడం ఇప్పటి అవసరం. ఇది డిజిటల్ చదువు వల్లే సాధ్యపడుతుంది. డిజిటల్ యూనివర్శిటీకి కమ్యూనికేషన్ వ్యవస్థ బలోపేతం కావడం ముఖ్యావసరం. దేశంలో 90 కోట్ల మంది ఇంటర్నెట్ వాడుతున్నా భౌగోళికంగా 52% ప్రాంతానికి మాత్రమే ఆ సౌకర్యం లభిస్తోంది. ఇది మరింత విస్తరించవలసి అవసరం ఈ విద్యా విధాన విజయంతో ముడిపడి ఉంది.

బ్రాడ్ బాండ్ శక్తి కూడా పెరిగి నెట్ వేగవంతం కావాలి. ఈ దిశగా కూడా ప్రభుత్వం అవసరమైన నిధులు విడుదల చేసి సమాచార ఛత్రాన్ని విస్తరింపజేసి ఈ చదువుకు తోడ్పడాలి.

ప్రస్తుతం మన దేశంలో రెండు రాష్ట్రాల్లో డిజిటల్ యూనివర్శిటీలు ఉన్నాయి. డియు యాక్ట్ ద్వారా కేరళలో 2020లో ఒకటి ఏర్పాటైంది. దీనిలో 3 ఎంటెక్, 5 ఎంఎస్‌సి, 2 ఎంబిఎ కోర్సులు ఉన్నాయి. 2022లో రాజస్థాన్ ప్రభుత్వం జోధ్ పూర్‌లో రాజీవ్ గాంధీ ఫిన్‌టెక్ డిజిటల్ ఇన్‌స్టిట్యూట్‌ని ప్రారంభించింది. కేంద్రం నిర్వహణలో ఏర్పడే జాతీయ డిజిటల్ యూనివర్శిటీకే జాతి అవసరాలను తీర్చే స్తోమత ఉంటుంది.

# వైరల్ వ్యాధులతో పెనుముప్పు



వివిధ రకాల వైరస్‌లు మనుషుల పాలిట ప్రాణాంతకంగా పరిణమిస్తున్నాయి. కంటికి కనిపించని, మైక్రోస్కోప్ ద్వారా మాత్రమే చూడగలిగే ఈ సూక్ష్మజీవులు కలిగిస్తున్న హాని అంతా ఇంతా కాదు. తరచిచూస్తే ఏటా వైరల్ వ్యాధులబారిన పడి మరణిస్తున్నవారి సంఖ్య లక్షల్లో ఉంటుందంటే ఆశ్చర్యపోనక్కరలేదు. గడచిన శతాబ్దం చివరి నాళ్లలో వెలుగుచూసిన హ్యూమన్ ఇమ్యూనోడిఫిషియన్సీ వైరస్ (హెచ్ఐవి).. ఎయిడ్స్ వ్యాధికి దారి తీసి, ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మందిని కబళించింది. ఈ సహస్రాబ్ది తొలినాళ్లలో వెలుగుచూసిన డెంగీ, చికున్ గున్యా, ఎబోలా వంటి కొత్తరకం వ్యాధులూ వైరస్‌ల పుణ్యమే.ఇక నాలుగేళ్ల కిందట ప్రపంచాన్ని అతలాకుతలం చేసిన కరోనా వైరస్ గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ మహమ్మారి కోరలకు చిక్కుకుని విశ్వమే విలవిల్లాడింది. ఇప్పటికీ దీని ప్రభావం కొనసాగుతూనే ఉందని చెప్పడానికి అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ దీని బారినపడటాన్ని తాజా ఉదాహరణగా పేర్కొనవచ్చు. మానవాళికి సవాల్ విసురుతున్న వైరల్ వ్యాధులను అరికట్టేందుకు ఒకవైపు శాస్త్ర పరిశోధనలు కొనసాగుతూండగానే, మరోవైపు కొత్తరకం వైరస్‌లు కుప్పలు తెప్పలుగా పుట్టుకొచ్చి, రకరకాల వ్యాధులను వ్యాపింపచేస్తున్నాయి.

కేరళను వణికిస్తున్న నిఫా వైరస్, గుజరాత్‌ను అల్లకల్లోలం చేస్తున్న చాందీపురా వైరస్ ఈ కోవలోకే వస్తాయి. అయితే ఈ రెండూ కొత్తగా ఇప్పటికిప్పుడే వెలుగుచూసిన వైరస్‌లు కావు. మొదటిసారిగా మలేసియాలో 1999లో బయటపడిన నిఫా వైరస్ ఆ తర్వాత బంగ్లాదేశ్ లోనూ దర్శనమిచ్చింది.ప్రస్తుతం కేరళలోని మలప్పురం జిల్లాలో బయటపడిన నిఫా.. ఆరేళ్ల క్రితం ఇదే జిల్లాలో ఒక మోస్తరుగా వ్యాప్తి చెందింది.

గబ్బిలాలు, పందుల నుంచి మనుషులకు సంక్రమించే ఈ వ్యాధికి వెంటనే చికిత్స ప్రారంభించకపోతే ప్రాణాలకే ప్రమాదం ఏర్పడుతుంది. గుజరాత్‌లో కలకలం సృష్టిస్తున్న చాందీపురా వైరస్ ది కూడా ఇలాంటి కథే. పదిహేనేళ్లలోపు చిన్నారులకు ఒక రకం కీటకాల (శాండ్ ఫ్లై) ద్వారా సోకే ఈ వ్యాధి కూడా ఉపేక్షించడానికి వీల్లేనిదే. ఇండియాలో ఈ వైరస్ జాడ అరవయ్యేళ్ల క్రితమే బయటపడింది. మహారాష్ట్ర, గుజరాత్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో ఇరవయ్యేళ్ళ క్రితం చాందీపురా వైరస్ కారణంగా 300 మంది చిన్నారులు కన్నుమూసినట్లు రికార్డులు చెబుతున్నాయి. నాగపూర్ జిల్లాలోని చాందీపురాలో ఈ వైరస్‌ను కనుగొనడంతో దీనికి చాందీపురా వైరల్ ఎన్ సెఫలైటిస్‌గా నామకరణం చేశారు. ఒకప్పుడు ఉష్ణమండల దేశాలకు మాత్రమే పరిమితమైన అంటువ్యాధులు ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా పొడసూపుతున్నాయి. వీటిలో వైరల్ వ్యాధులదే అగ్రస్థానం.

ఆసియా, లాటిన్ అమెరికా, ఆఫ్రికా దేశాలలో ప్రాణాంతక వైరల్ వ్యాధులు తీవ్రంగా ప్రబలుతున్నాయి. వీటికి గ్లోబల్ వార్మింగ్ కూడా కారణమని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. వైరస్‌లలో కణ వ్యవస్థ అంటూ ఏదీ ఉండదు. ఆతిథేయిని ఆశ్రయించినప్పుడు మాత్రమే తమ సంఖ్యను పెంచుకునే ఈ అకణజీవులు మొక్కలతో సహా ప్రాణమున్న ఏ జీవినైనా ఆశ్రయించి, వాటి కణవ్యవస్థను హైజాక్ చేయడం వీటి సహజ గుణం. పుట్టల కొద్దీ పుట్టుకొస్తున్న వైరస్‌ల కారణంగా సంక్రమిస్తున్న వ్యాధులను అరికట్టేందుకు ప్రపంచ వ్యాప్తంగా సాగుతున్న పరిశోధనలు కొలిక్కి రావడానికి ఎంతో సమయం పడుతోంది. ఈలోగానే కొత్తరకం వైరల్ వ్యాధులు వెలుగు చూస్తున్నాయి. ప్రస్తుతం ఇండియాలో వెలుగు చూసిన నిఫా, చాందీపురా వైరస్‌లు బయటపడి కొన్ని దశాబ్దాలు గడిచాయి.

వీటిని ప్రపంచ ఆరోగ్యసంస్థ పరిశోధన, అభివృద్ధి విభాగం బ్లూప్రింట్ ప్రాధాన్యత గల వ్యాధులుగా గుర్తించినా, ఇప్పటి వరకూ వీటి నివారణకు మందులు గానీ, నిరోధానికి టీకాలు గానీ కనుక్కోలేకపోవడం పరిశోధనలు వేగవంతం కావలసిన విషయాన్ని నొక్కి చెబుతోంది. ఈ నేపథ్యంలో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అగ్రశ్రేణి వైరాలజీ పరిశోధనల సంస్థల కార్యకలాపాలు ఊపునందుకోవలసిన అవసరం ఉంది.

కరోనా వైరస్ మానవాళికి పెను సవాల్ విసిరిన నేపథ్యంలో కొత్తగా వెలుగుచూస్తున్న వైరస్‌ల భరతం పట్టేందుకు దేశదేశాల్లో పరిశోధనలు సాగిస్తున్న శాస్త్రవేత్తల మధ్య సమాచార మార్పిడి వేగిరం జరగడం వల్ల పరిశోధనలు త్వరితగతిన కొలిక్కి వచ్చే అవకాశం ఉంటుం ది. అప్పటి వరకూ ఆయా వైరస్‌ల వ్యాప్తికి కారణమవుతున్న ఆతిథేయి జంతువులకు దూరంగా మసలుకోవడం, ఒకవేళ వ్యాధి సోకితే తక్షణం వైద్యులను సంప్రదించి నివారణ చర్యలు చేపట్టడమే శరణ్యం.

# పెట్టుబడి దారులకు అలర్ట్.. కొత్త బడ్జెట్‌తో పన్ను విధానంలో మార్పులు..




పార్లమెంట్ లో కేంద్ర బడ్జెట్ ను ప్రవేశపెట్టిన తర్వాత పలు కొత్త నిబంధనలు అమల్లోకి వచ్చాయి. మంత్రి నిర్మలా సీతారామన్ తన ఆర్థిక పద్దులో మినహాయింపులు, సబ్సిడీలు, తగ్గింపులు అమలు చేయడంతో పాటు కొన్నింటికి కొత్త పన్ను విధానాలను రూపొందించారు. ముఖ్యంగా మూలధన లాభాలపై పన్ను విధించే విధానంలో మార్పులు తీసుకువచ్చారు. ఈ కొత్త నియమాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలి. బంగారం, వెండి ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్ (ఈటీఎఫ్ లు), ఈక్విటీ, హైబ్రిడ్ ఫండ్ ఆఫ్ ఫండ్స్ (ఎఫ్ వోఎఫ్ లు), అంతర్జాతీయ పథకాలు వంటికి దీర్ఘకాలిక మూలధన లాభాల (ఎల్ టీసీజీ) పన్ను ప్రయోజనాలకు అర్హత పొందుతాయి.

**ప్రధాన మార్పులు ఇవే..**

కొత్త బడ్జెట్ లో తీసుకున్న ముఖ్యమైన నిర్ణయం హోల్డింగ్ పిరియడ్ తగ్గించడం. లాంగ్ టర్మ్ క్యాపిటల్ గెయిన్స్‌గా బంగారంలో ఇన్వెస్ట్ చేయడానికి కాలవ్యవధిని 36 నెలల నుంచి 24 నెలలకు తగ్గించారు. అలాగే బంగారంపై ఎల్ టీసీజీ లెక్కింపు కోసం ఇండెక్సేషన్ ప్రయోజనాన్నితొలగించారు. మ్యూచువల్ ఫండ్ (ఎమ్ఎఫ్) ఆఫర్లు, ఈక్విటీ లేదా డెట్ ఆధారితమైనవి కాకుండా, 24 నెలలకు పైగా ఉంచనవి ఇప్పుడు 12.5 శాతం దీర్ఘకాలిక మూలధన లాభాల పన్నుకు అర్హత పొందుతాయి. ప్రస్తుతం బంగారం, వెండి ఈటీఎఫ్ లు, ఇండెక్స్ ఫండ్‌లు, ఈక్విటీ ఓరియెంటెడ్, హైబ్రిడ్ ఫండ్ ఆఫ్ ఫండ్స్ (ఎఫ్ఓఎఫ్‌లు), అంతర్జాతీయ పథకాలపై పెట్టుబడిదారుల ఆదాయపు పన్ను స్లాబ్ రేటుపై పన్ను విధిస్తున్నారు. వివిధ రకాల ఆస్తులకు మూలధన లాభాల పన్ను విధానంలో మార్పులు తీసుకువచ్చారు. స్వల్పకాలిక మూలధన లాభాలు (ఎస్టీసీజీ), దీర్ఘకాలిక మూలధన లాభాలు (ఎల్టీసీజీ) కోసం హోల్డింగ్ పీరియడ్ లను మార్చారు. దీనివల్ల ఈక్విటీ, డెట్, బంగారం, మ్యూచువల్ ఫండ్స్, ప్రాపర్టీలో పెట్టుబడులపై ప్రభావం చూపుతుంది.

**కొత్త నియమాల అమలు..**

మ్యూచువల్ ఫండ్ లలో ఈక్విటీకి 35 నుంచి 65 శాతం కేటాయించే పెట్టుబడిదారులు, డెట్, ఈక్విటీ లేదా రెండింటి కలయికతో మూడేళ్ల కంటే ఎక్కువ కాలం పాటు వీటిని కొనసాగించేవారు ఇండెక్సేషన్ ప్రయోజనాలను పొందలేరు. అలాగే బంగారం మూలధన లాభాలపై తీసుకు వచ్చిన కొత్త నియమాలు 2024 జూలై 23 నుంచి వర్తిస్తాయి.గతంలో ఉన్న నిబంధలన ప్రకారం బంగారం, బంగారు ఆభరణాల అమ్మకంపై దీర్ఘకాలిక మూలధన లాభాలను లెక్కించేటప్పుడు ఇండెక్సేషన్ (ద్రవ్యోల్బణ ధర సద్దుబాటు)ను అనుమతించేవారు. ద్రవ్యోల్బణంలో మార్పులను ట్రాక్ చేసే ఇండెక్స్ ప్రకారం సముపార్జన ధరను పెంచడం ద్వారా పన్ను విధించే మూలధన లాభాలను తగ్గించడానికి సూచిక ఉపయోగపడుతుంది.

బంగారాన్ని 36 నెలల పాటు కలిగి ఉంటే దాని అమ్మకంపై మూలధన లాభాలను దీర్ఘకాలికంగా పరిగణించేవారు. 20 శాతం పన్ను విధించేవారు. దేశీయ ఈక్విటీలలోని కార్పస్‌లో 35 శాతం కంటే తక్కువ పెట్టుబడి పెట్టే ఏదైనా ఎమ్ఎఫ్ పథకానికి ఇకపై ఇండెక్సేషన్ ప్రయోజనాలు ఉండవని ప్రభుత్వం తెలిపింది. అటువంటి పథకాలపై బ్యాంకు డిపాజిట్లతో సమానంగా పన్నును తీసుకువచ్చారు.

# వ్యాపారం

## క్రెడిట్ కార్డుతో ఆ పని చేస్తే.. సిబిల్ స్కోర్ పైపైకి.. ఎలా చేయాలంటే..




క్రెడిట్ స్కోర్ అనేది చాలా ప్రాముఖ్యమైనది. ముఖ్యంగా అత్యవసర సమయాల్లో లోన్లు కావాలంటే ఈ క్రెడిట్ స్కోరే కీలకమవుతుంది. అది ఎంత మెరుగ్గా ఉంటే మీకు రుణాలు అంత సులభంగా మంజూరు అవుతాయి. తక్కువ వడ్డీ రేట్లు, అధిక క్రెడిట్ లిమిట్స్ మీకు లభిస్తాయి. ఈ క్రెడిట్ స్కోర్ పెరగడానికి లేదా పడిపోవడానికి అనేక అంశాలు ప్రభావితం చేస్తాయి. వాటిల్లో క్రెడిట్ కార్డు ప్రధానమైనది. మనం క్రెడిట్ కార్డు వాడే విధానం సిబిల్ స్కోర్ పై ప్రభావం చూపుతుంది. ముఖ్యంగా కార్డు పేమెంట్స్. డ్యూ డేట్ మిస్ కాకుండా చెల్లింపులు చేయడం వల్ల స్కోర్ బాగా పెరుగుతుంది. అయితే చాలా మంది డ్యూ డేట్ మర్చిపోతుంటారు. అలా మర్చిపోకుండా ఏం చేయాలి? కచ్చితంగా డ్యూ డేట్ కి పేమెంట్ చేయాలంటే ఎలా? తెలియాలంటే ఇది చదవండి..%రిమైండర్‌లు సెట్ చేయండి.. క్రెడిట్ కార్డు డ్యూడేట్ కి ముందే చెల్లింపులు చేయడం సిబిల్ స్కోర్ పెరగడానికి దోహదం చేస్తుంది. అందుకోసం సాంకేతికను ఉపయోగించుకోవచ్చు. మీ ఫోన్‌లో లేదా ఇమెయిల్ ద్వారా రిమైండర్‌లను సెట్ చేయండి. ఇది చెల్లింపు గడువు తేదీకి ముందే మీకు తెలియజేస్తుంది. ఇది మీ బిల్లు చివరి తేదీని తెలుసుకోవడానికి మీకు సహాయం చేస్తుంది. అప్పుడు మీరు చెల్లింపు చేయడం మర్చిపోలేరు.రిమైండర్‌లు సెట్ చేయండి.. క్రెడిట్ కార్డు డ్యూడేట్ కి ముందే చెల్లింపులు చేయడం సిబిల్ స్కోర్ పెరగడానికి దోహదం చేస్తుంది. అందుకోసం సాంకేతికను ఉపయోగించుకోవచ్చు. మీ ఫోన్‌లో లేదా ఇమెయిల్ ద్వారా రిమైండర్‌లను సెట్ చేయండి. ఇది చెల్లింపు గడువు తేదీకి ముందే మీకు తెలియజేస్తుంది. ఇది మీ బిల్లు చివరి తేదీని తెలుసుకోవడానికి మీకు సహాయం చేస్తుంది. అప్పుడు మీరు చెల్లింపు చేయడం మర్చిపోలేరు.ఆటోమేటిక్ పేమెంట్.. ఇప్పుడు చాలా బ్యాంకులు ఆటోమేటిక్ చెల్లింపులను అందిస్తున్నాయి. మీరు మీ లోన్‌లు, క్రెడిట్ కార్డ్ బిల్లు వంటి మీ క్లిష్టమైన బిల్లు చెల్లింపులను ఆటోమేట్ చేస్తే, ఆలస్య చెల్లింపులు ఉండవు. అప్పుడు మీపై అదనపు ఛార్జీలు, వడ్డీ కూడా పడదు. అయితే ఆటోమేట్ చెల్లింపులు జరగాలంటే మీ కార్డుకు లింకైన అకౌంట్లో ఎప్పుడూ తగినంత బ్యాలెన్స్ ఉండేలా చూసుకోవాలి.ఆటోమేటిక్ పేమెంట్.. ఇప్పుడు చాలా బ్యాంకులు ఆటోమేటిక్ చెల్లింపులను అందిస్తున్నాయి. మీరు మీ లోన్‌లు, క్రెడిట్ కార్డ్ బిల్లు వంటి మీ క్లిష్టమైన బిల్లు చెల్లింపులను ఆటోమేట్ చేస్తే, ఆలస్య చెల్లింపులు ఉండవు. అప్పుడు మీపై అదనపు ఛార్జీలు, వడ్డీ కూడా పడదు. అయితే ఆటోమేట్ చెల్లింపులు జరగాలంటే మీ కార్డుకు లింకైన అకౌంట్లో ఎప్పుడూ తగినంత బ్యాలెన్స్ ఉండేలా చూసుకోవాలి.అధిక ఖర్చులు వద్దు.. క్రెడిట్ కార్డ్ వినియోగాన్ని తనిఖీ చేయండి. మీ బడ్జెట్‌కు మించి ఖర్చు చేయవద్దు. తరచుగా బడ్జెట్‌కు మించిన అధిక ఖర్చుల కారణంగా వాటిని తిరిగి చెల్లించే క్రమంలో ఇబ్బందులకు దారి తీస్తాయి. ఇది క్రెడిట్ స్కోర్‌పై కూడా ప్రతికూల ప్రభావాన్ని కలుగజేస్తుంది. మీ క్రెడిట్ వినియోగ రేషియో 30% వరకు మాత్రమే ఉండాలి.అధిక ఖర్చులు వద్దు.. క్రెడిట్ కార్డ్ వినియోగాన్ని తనిఖీ చేయండి. మీ బడ్జెట్‌కు మించి ఖర్చు చేయవద్దు. తరచుగా బడ్జెట్‌కు మించిన అధిక ఖర్చుల కారణంగా వాటిని తిరిగి చెల్లించే క్రమంలో ఇబ్బందులకు దారి తీస్తాయి. ఇది క్రెడిట్ స్కోర్‌పై కూడా ప్రతికూల ప్రభావాన్ని కలుగజేస్తుంది. మీ క్రెడిట్ వినియోగ రేషియో 30% వరకు మాత్రమే ఉండాలి.

మొత్తం చెల్లించండి.. మినిమం డ్యూ మాత్రమే చెల్లించడం వల్ల మీరు ఇబ్బందులు పడతారు. మీరు మిగిలిన బ్యాలెన్స్‌పై గణనీయమైన వడ్డీని ఆకర్షిస్తారు. వీలైనంత వరకూ మొత్తం డ్యూని సెటిల్ చేయడం అవసరం.మొత్తం చెల్లించండి.. మినిమం డ్యూ మాత్రమే చెల్లించడం వల్ల మీరు ఇబ్బందులు పడతారు. మీరు మిగిలిన బ్యాలెన్స్‌పై గణనీయమైన వడ్డీని ఆకర్షిస్తారు. వీలైనంత వరకూ మొత్తం డ్యూని సెటిల్ చేయడం అవసరం.

# అంతర్జాతీయ క్రికెట్‌లో టీమిండియా నయా సెన్సేషన్ స్పెషల్ రికార్డ్.. రోహిత్, విరాట్‌లకు సాధ్యంకాలే..



టీమ్ ఇండియా యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్‌కు ఈ ఏడాది చాలా ప్రత్యేకమైనది. టెస్టు, టీ20ల్లో భారత్ తరపున అద్భుతమైన ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. అతను ప్రస్తుతం టీమ్ ఇండియాతో కలిసి శ్రీలంక పర్యటనలో ఉన్నాడు. అక్కడ రెండు జట్ల మధ్య మూడు మ్యాచ్‌ల %u%20 సిరీస్ జరుగుతోంది. ఈ సిరీస్‌లోని రెండో మ్యాచ్‌లో యశస్వి జైస్వాల్ భారీ ఫీట్‌ని తన ఖాతాలో వేసుకున్నాడు. ఈ ఏడాది మరే బ్యాట్స్‌మెన్ చేయలేని అద్భుతాన్ని చేసి చూపించాడు.
టీమ్ ఇండియా యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్‌కు ఈ ఏడాది చాలా ప్రత్యేకమైనది. టెస్టు, టీ20ల్లో భారత్ తరపున అద్భుతమైన ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. అతను ప్రస్తుతం టీమ్ ఇండియాతో కలిసి శ్రీలంక పర్యటనలో ఉన్నాడు. అక్కడ రెండు జట్ల మధ్య మూడు మ్యాచ్‌ల %u%20 సిరీస్ జరుగుతోంది. ఈ సిరీస్‌లోని రెండో మ్యాచ్‌లో యశస్వి జైస్వాల్ భారీ ఫీట్‌ని తన ఖాతాలో వేసుకున్నాడు. ఈ ఏడాది మరే బ్యాట్స్‌మెన్ చేయలేని అద్భుతాన్ని చేసి చూపించాడు.
ఈ మ్యాచ్‌లో 7 పరుగులు చేసిన తర్వాత యశస్వి జైస్వాల్ తన 1000 పరుగులను 2024 సంవత్సరంలో పూర్తి చేశాడు. విశేషమేమిటంటే.. ఈ ఏడాది 1000 పరుగుల ఫిగర్‌ను అందుకున్న ప్రపంచంలోనే తొలి బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. అతను తప్ప ఈ ఏడాది ఇప్పటి వరకు ఏ బ్యాట్స్‌మెన్ కూడా 900 పరుగులు కూడా చేయలేకపోయాడు. యశస్వి జైస్వాల్ 1000 దాటాడు. టీమిండియా తరపున టెస్టు, టీ20ల్లో మాత్రమే ఆడే అవకాశం అతనికి లభించింది. అయితే, ఈ రెండు ఫార్మాట్ల ఆధారంగా మూడు ఫార్మాట్లలో ఆడే ఆటగాళ్ల కంటే ముందుండడంలో సఫలమయ్యాడు.(ఈ మ్యాచ్‌లో 7 పరుగులు చేసిన తర్వాత యశస్వి జైస్వాల్ తన 1000 పరుగులను 2024 సంవత్సరంలో పూర్తి చేశాడు. విశేషమేమిటంటే.. ఈ ఏడాది 1000 పరుగుల ఫిగర్‌ను అందుకున్న ప్రపంచంలోనే తొలి బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. అతను తప్ప ఈ ఏడాది ఇప్పటి వరకు ఏ బ్యాట్స్‌మెన్ కూడా 900 పరుగులు కూడా చేయలేకపోయాడు. యశస్వి జైస్వాల్ 1000 దాటాడు. టీమిండియా తరపున టెస్టు, టీ20ల్లో మాత్రమే ఆడే అవకాశం అతనికి లభించింది. అయితే, ఈ రెండు ఫార్మాట్ల ఆధారంగా మూడు ఫార్మాట్లలో ఆడే ఆటగాళ్ల కంటే ముందుండడంలో సఫలమయ్యాడు.ఈ ఏడాదిలో రోహిత్ శర్మ 17 మ్యాచ్‌లు ఆడాడు. ఈ సమయంలో అతను 833 పరుగులు చేశాడు. ఇందులో 3 సెంచరీలు కూడా ఉన్నాయి. అతను 2024 సంవత్సరంలో అత్యధిక పరుగులు చేసిన పరంగా నాల్గవ స్థానంలో ఉన్నాడు. ఈ ఏడాదిలో రోహిత్ శర్మ 17 మ్యాచ్‌లు ఆడాడు. ఈ సమయంలో అతను 833 పరుగులు చేశాడు. ఇందులో 3 సెంచరీలు కూడా ఉన్నాయి. అతను 2024 సంవత్సరంలో అత్యధిక పరుగులు చేసిన పరంగా నాల్గవ స్థానంలో ఉన్నాడు.అదే సమయంలో విరాట్ కోహ్లీ ఈ ఏడాది ఇప్పటి వరకు 11 మ్యాచ్‌లు ఆడి 238 పరుగులు మాత్రమే చేశాడు. ఈ జాబితాలో అతను చాలా తక్కువ పరుగులు చేశాడు. యశస్వి జైస్వాల్, రోహిత్ శర్మ తర్వాత, గిల్ పేరు ఈ జాబితాలో భారత బ్యాట్స్‌మెన్‌గా చేరింది. 2024లో ఇప్పటివరకు 725 పరుగులు చేశాడు. అదే సమయంలో విరాట్ కోహ్లీ ఈ ఏడాది ఇప్పటి వరకు 11 మ్యాచ్‌లు ఆడి 238 పరుగులు మాత్రమే చేశాడు. ఈ జాబితాలో అతను చాలా తక్కువ పరుగులు చేశాడు. యశస్వి జైస్వాల్, రోహిత్ శర్మ తర్వాత, గిల్ పేరు ఈ జాబితాలో భారత బ్యాట్స్‌మెన్‌గా చేరింది. 2024లో ఇప్పటివరకు 725 పరుగులు చేశాడు.ఈ ఏడాది టెస్టు ఫార్మాట్‌లో జైస్వాల్ అత్యుత్తమ ప్రదర్శన చేశాడు. ఇప్పటి వరకు 6 టెస్టు మ్యాచ్‌ల్లో 74.00 సగటుతో 740 పరుగులు చేశాడు. ఇందులో రెండు డబుల్ సెంచరీలు కూడా ఉన్నాయి.

# క్రీడలు

## ఒలింపిక్స్‌లో టెన్నిస్ ఆడిన మొదటి భారతీయ మహిళ.. చీర కట్టులో టెన్నిస్ ఆడిన ఆమె గురించి తెలుసా..!



మెహెర్‌బాయి టాటా మంచి క్రీడాకారిణి మాత్రమే కాదు.. మహిళాభ్యున్నతి కోసం పోరాటం చేయడమే కాదు శారదా చట్టంలో చేయడంలో కీలక పాత్ర పోషించిన టాటా వారి కోడలు గురించి నేటి తరానికి పెద్దగా తెలియదు. అంతేకాదు మరో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే మెహెర్‌బాయి టాటా ఒలింపిక్స్‌తో సహా అన్ని టెన్నిస్ మ్యాచ్‌లను పార్సీ చీర ధరించి ఆడింది. ఆమె టెన్నిస్ లో మాత్రమే కాదు గుర్రపు స్వారీతో పాటు పియానోను కూడా భాగా ప్లే చేస్తారు కూడా. ఒలింపిక్స్‌లో టెన్నిస్ ఆడిన మొదటి భారతీయ మహిళ.. చీర కట్టులో టెన్నిస్ ఆడిన ఆమె గురించి తెలుసా..!పారిస్ లో వందేళ్ల తర్వాత ఒలింపిక్స్ 2024 జరుగుతున్నాయి. ఒలింపిక్స్‌కు ముచ్చటగా మూడోసారి ఆతిథ్యం ఇస్తోంది. 100 మందికి పైగా భారతీయులు పారిస్ ఒలింపిక్స్ లో పాల్గొంటున్నారు. అయితే 1924 పారిస్ ఒలింపిక్స్‌లో జరిగిన ఒలింపిక్స్ లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించిన మొదటి భారతీయ మహిళ గురించి ఒక పోస్ట్ వైరల్ అవుతోంది. ఆమె లేడీ మెహెర్‌బాయి టాటా.. ఒలింపిక్స్‌లో టెన్నిస్ ఆడిన తొలి భారతీయ మహిళ. అంతేకాదు మరో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే మెహెర్‌బాయి టాటా ఒలింపిక్స్‌తో సహా అన్ని టెన్నిస్ మ్యాచ్‌లను పార్సీ చీర ధరించి ఆడింది. ఆమె టెన్నిస్ లో మాత్రమే కాదు గుర్రపు స్వారీతో పాటు పియానోను కూడా భాగా ప్లే చేస్తారు కూడా.అయితే మెహెర్‌బాయి టాటా మంచి క్రీడాకారిణి మాత్రమే కాదు.. మహిళాభ్యున్నతి కోసం పోరాటం చేయడమే కాదు శారదా చట్టంలో చేయడంలో కీలక పాత్ర పోషించిన టాటా వారి కోడలు గురించి నేటి తరానికి పెద్దగా తెలియదు.లేడీ మెహర్‌బాయి టాటాకు క్రీడలపై అమితాసక్తి. ముఖ్యంగా టెన్నిస్ ఆడటం అంటే చాలా ఇష్టం. వివిధ టెన్నిస్ టోర్నమెంట్లలో 60కి పైగా బహుమతులు గెలుచుకున్నారు కూడా. అంతేకాదు ఒలింపిక్స్‌లో టెన్నిస్ ఆడిన తొలి భారతీయ మహిళగా చరిత్ర సృష్టించారు. మరొక ఆసక్తికరమైన విషయం ఏమిటంటే మెహర్‌బాయి టాటా ఏ టెన్నిస్ మ్యాచ్ ఆడుతున్నా పార్సీ చీర ధరించి ఆడేవారు. అంతేకాదు తన భర్త సర్ దొరాబ్జీ టాటా తో కలిసి వింబుల్డన్ సెంటర్ కోర్ట్‌లో టెన్నిస్ మ్యాచ్‌లు వీక్షిస్తూ ఉండేవారు.రతన్ టాటా, టాటా స్టీల్ కంపెనీ గురించి ప్రతి ఒక్కరికీ తెలుసు. అయితే ఉద్యోగులకు జీతాలు చెల్లించడానికి కంపెనీ వద్ద డబ్బు లేని సమయం ఉందని మీకు తెలుసా? ఈ క్లిష్ట పరిస్థితి నుంచి బయటపడేందుకు లేడీ మెహర్‌బాయి టాటా తన సహకారం అందించారు. ప్రసిద్ధ కోహినూర్ వజ్రం కంటే రెట్టింపు పరిమాణంలో ఉన్న తన జూబ్లీ వజ్రాన్ని తాకట్టు పెట్టి కంపెనీని కాపాడింది.లేడీ మెహర్‌బాయి టాటా టాటా స్టీల్ కంపెనీ స్థాపకుడు జామ్‌సెట్‌జీ టాటా పెద్ద కుమారుడు సర్ దొరాబ్జీ టాటా భార్య. ఆమె మొదటి భారతీయ స్త్రీవాద చిహ్నాలలో ఒకరిగా పరిగణించబడుతున్నారు. లేడీ మెహర్ బాయి టాటా బాల్య వివాహాల నిర్మూలన నుండి మహిళల ఓటు హక్కు, బాలికల విద్య , పర్దా వ్యవస్థపై నిషేధం వరకు అనేక పోరాటాలు చేసి మహిళాభ్యున్నతి కోసం పాటుపడింది. చట్టసభల్లోకి మహిళల ప్రవేశం కోసం గళం విప్పిన తొలి మహిళ కూడా ఆమె. ప్రస్తుతం ఒలింపిక్స్ జరుగుతున్న నేపథ్యంలో మెహెర్‌బాయి టాటా ఒలంపిక్స్ లో ఆడుతున్న ఫోటో ఒకటి సోషల్ మీడియాలో చక్కరు కొడుతోంది.

# ఎగిరే జింక-1

**మధిర సుబ్బన్న దీక్షితులు 1930వ దశకంలో రచించిన కాశీమజిలీ కథలు అప్పట్లో ఆబాలగోపాలాన్ని అలరించాయి. తెలుగు సాహిత్యంలో తప్పకుండా చదవాల్సిన గొప్ప గ్రంథాల్లో కాశీమజిలీ కథలు ముఖ్య స్థానాన్ని ఆక్రమించాయి. పన్నెండు భాగాలుగా వెలువడిన ఈ గ్రంథంలోని మూడోభాగం కథలు ప్రస్తుతం మీరు చదువుతున్నారు.**



కుంభకోణం పట్టణాన్ని విజయకేతుడనే రాజు పాలిస్తున్నాడు. ఆయన ఒక్కగానొక్క కొడుకు కందర్పుడు. పేరులోనూ, రూపంలోనూ మన్మథుడే. అతనికి చిన్నతనం నుంచి దేశవిదేశాల్లోని వింతలు చూడాలని కోరిక. కానీ దేశాటనం అంటే మాటలతో పని కాదు.

'తల్లిదండ్రులతో చెబితే వెళ్లనివ్వరు. ఒకవేళ వారు ఒప్పుకొన్నా తక్కువ వ్యవధిలో దేశాలన్నీ చూసిరావడం అసాధ్యం. గట్టిగా ప్రయత్నిస్తే భరతఖండంలోని యాభై ఆరు దేశాలనూ చూడొచ్చు. మిగిలిన వాటిమాటేమిటి?! ఆకాశంలో ప్రయాణిస్తేకానీ చేరుకోలేని ద్వీపాలు, దేశాలెన్నో ఈ భూమండలంలో ఉన్నాయని చెప్పుకొంటారు. వాటిని చూడటం ఎలా?' అనే ఆలోచనలే అనుక్షణమూ కందర్పుడిని బాధించేవి. యుక్తవయసు వచ్చిన తరువాత తన మనసులోని భావాలను ఒక ఉపాధ్యాయునితో పంచుకున్నాడు. కానీ ఆయన సైతం..

"వత్సా! నీ తండ్రి వృద్ధుడు. నువ్వు ఆయనకు సహకరించాలి. రాజ్యభారాన్ని పంచుకుని ప్రజలను న్యాయంగా పాలించాలి. అంతేకానీ వెర్రి ఊహలు చేయకు" అని హితవు పలికాడు.

**కందర్పుడు ఆ మాటలకు అంగీకరించలేదు.**

"ఆచార్యా! విస్తారమైన ఈ భూమిపై మన రాజ్యం ఏపాటిది? మావంటి రాజులు ఎందరు లేరు? మీ ఇంటిలో మాత్రం ప్రజలు లేరా? వారికి మీరు మాత్రం ప్రభువులు కాదా? నా ప్రజలమీద నాకుమాత్రం అంతకంటే అధికారాలేం ఉంటాయి? వీటిపైన నాకు ఆసక్తి లేదు. మనుచరిత్రలో ప్రవరాఖ్యుని చరిత్ర చదివిన కొద్దీ నాకు దేశాటన పట్ల ఆసక్తి పెరిగిపోతున్నది. ఔషధాల వల్ల, యంత్రాలవల్ల మన పూర్వికులు ఇతరులకు సాధ్యంకాని దూరతీరాలకు ప్రయాణించారని కావ్యాలు వర్ణిస్తున్నాయి కదా?! దయచేసి అటువంటి విశేషాలేమైనా మీకు తెలిస్తే చెప్పండి" అని పదేపదే అడిగాడు.

**అందుకు ఆ ఉపాధ్యాయుడు..**

"రాకుమారా! మన నగరంలో మణివర్మ ఉన్నాడు. వారు వంశపారంపర్యంగా యంత్రాలు చేయడంలో, తంత్రాలు పన్ని రూపాలు మార్చడంలో ఆరితేరినవారు. మణివర్మ ముత్తాతకైతే సాక్షాత్తూ విశ్వకర్మ అని పేరుండేది. ఆయన స్వయంగా ఒక కీలుజింకను తయారుచేసుకుని, దానిమీద దేశాలన్నీ తిరిగేవాడట. నా అంచనా నిజమైతే ఆ జింక ఇప్పటికీ మణివర్మ ఇంట్లోనే ఉండి ఉంటుంది" అని చెప్పాడు.

"అయితే పదండి. మణివర్మ ఇంటికి వెళ్దాం" ఆసక్తిగా అడిగాడు కందర్పుడు.

**ఉపాధ్యాయుడు పెదవి విరిచి..**

"మణివర్మ మహామూరుడు. అనుమతిలేనిదే చీమనైనా తన ఇంట్లోకి రానీయడు. తాను ఇల్లు వదిలి బయటికి రాడు. అటువంటివాడి వద్ద నేర్పుగా పని సాధించుకోవాలి" అని చెప్పాడు.

ఆ నిమిషం నుంచి కందర్పుడు అదే పనిలో ఉన్నాడు. ఒకనాడు సామాన్య పౌరునిలా వేషం వేసుకుని బయల్దేరాడు. కంచుకోటలా ఎత్తయిన ప్రహరీ, పటిష్టమైన సింహద్వారం కలిగిన మణివర్మ ఇంటికి కొద్దిదూరంలో నిలబడి వచ్చేపోయేవారిని గమనించసాగాడు. కొంతసేపటికి మణివర్మ ఇంట్లోంచి ఒక వృద్ధుడు బయటికి వచ్చాడు. కందర్పుడు అతనితో మెల్లిగా మాట కలిపాడు. మణివర్మ ఇంటి సంగతులు కొన్ని రాబట్టాడు.

"మణివర్మ కోపదారి మనిషి. భార్యను చీటికిమాటికి కొడుతుంటాడు. మనుమరాలైన సుభద్రను మాత్రమే ప్రేమగా చూస్తాడు. ఎప్పుడూ తన గదిలో ఒంటరిగా ఉండి, శక్తిపూజ చేసుకుంటూ ఉంటాడు. సుభద్ర చక్కటి పూలతోట ఒకటి పెంచుకుంటున్నది. నేను తోటమాలిగా పనిచేస్తున్నాను" అని వృద్ధుడు చెప్పుకొచ్చాడు.

ఆ విషయాలన్నీ పదేపదే తర్కించుకున్న తరువాత, "తాతా! నువ్వు నాకో సాయం చేసిపెట్టాలి. ఆరోగ్యం సరిగాలేదని వంకపెట్టి, నీకు సహాయకునిగా నీతోపాటు నన్ను కూడా పనికి తీసుకెళ్లు" అని కందర్పుడు బతిమాలాడు.

"ఈ సంగతి మణివర్మకు తెలిస్తే తోలు ఒలిచేస్తాడు. ఆయన అనుమతి లేకుండా పురుగైనా ఆ ఇంట్లో కాలుపెట్టలేదు" అని భయపెట్టాడు వృద్ధుడు. అతని చేతిలో వరహాలమూట పెట్టాడు కందర్పుడు. వృద్ధుడి కళ్లు మెరిశాయి. మరునాడు ఇద్దరూ కలిసి మణివర్మ ఇంటికి వెళ్లారు. సుభద్ర తలుపు తీసింది. ముసలాయనతోపాటు కందర్పుడు కూడా లోపలికి ప్రవేశించడం ఆమె గమనించలేదు. కానీ, కందర్పుడు తేరిపార చూశాడు. ఆమె ముఖ కవళికలను

**మనసులో ముద్రించుకున్నాడు.**

వృద్ధుడు మొక్కలకు నీళ్లు తోడుతుంటే.. కందర్పుడు ఓ చెట్టుకింద మట్టిలో పుల్లతో గీస్తూ ఆడసాగాడు. కొంతసేపటికి సుభద్ర వచ్చింది.

"ఏమయ్యా! ఆ ముసలాయన అంతలా కష్టపడుతుంటే నువ్వు మాత్రం సోమరిపోతులా కూర్చున్నావేం?! కూలి తీసుకోవడం లేదా?" అని నిలదీసింది.

"ఏం చేయను మరి.. నాకీ మోటుపని అలవాటు లేదు. తోడుగా ఉండమని తాత పిలిస్తే వచ్చాను. నాకు తెలిసిన పని ఇదొక్కటే" అని కందర్పుడు ఆమె చేతికి ఒక చిత్రపటాన్ని చూపించాడు. అందులో ఒక సుందరమైన ఉద్యానంలో ఆలుమగలు విహరిస్తున్నట్లు గీశాడు.

"ఈ అమ్మాయి బొమ్మ నా పోలికలో గీశావేం?!" అడిగింది సుభద్ర. కందర్పుడు నవ్వి ఊరుకున్నాడు.

"అబ్బాయి బొమ్మ నీ పోలికలో ఉన్నట్లుందేం?!" అని కోపం ప్రదర్శించింది. "అవునా! నాకు తెలియదే.." అమాయకత్వాన్ని నటించాడు కందర్పుడు. ఆమె కోపమూ, అతని అమాయకత్వమూ రెండూ నిజమైనవి కావు. ఆ తరువాత వాళ్లిద్దరి మధ్య చాలా సుదీర్ఘమైన సంభాషణ నడిచింది. కానీ ఆ మాటలేవీ అక్షరాల్లో ఒదగవు. అదంతా ఒట్టి కళ్ల భాష మాత్రమే.

**ఆ భాషకు ముగింపుగా సుభద్ర..**

"నాకు చిత్రలేఖనం నేర్చుకోవాలని చాలాకాలం నుంచి ఆశ. నేర్పించగలవా?" అని అడిగింది.

అందుకు కందర్పుడు ఒప్పుకొని.. అప్పటికప్పుడే ఆమెకు బోధన ప్రారంభించాడు. బొమ్మగీస్తున్న సమయంలో అతని వేళ్లకేసి ఆదమరుపుగా చూసే సరికి రత్నపుటుంగరం తళుక్కున మెరిసింది.

"ఎవరు నువ్వు? ఇంత డబ్బున్న వాడివి కూలిపనికి ఎందుకు వచ్చావు?!" అని నిలదీసింది. "చల్లకు వచ్చి ముంతదాచిపెట్టడం ఎందుకు?! నేను యువరాజు కందర్పుడను" అని చెప్పాడు.

**ఆ మాటలతో నిలువెల్లా కంపించిపోయింది సుభద్ర.**

"యువరాజులవారా? మా ఇంటికి వేంచేశారా?! ఇంతసేపూ నేను మిమ్మల్ని మామూలు కూలివాడిలా పరిగణించానా?!" అని అస్థిమితంగా అటూ ఇటూ తిరుగుతూ తన మనసులోని కలవరపాటును ప్రదర్శించింది. ఉన్నట్లుండి అతని పాదాలకు నమస్కరించింది.

**ఆమెను లేవనెత్తి..**

"అమ్మాణీ! మరేమీ పరవాలేదు. నేను నీ సహాయం కోరి వచ్చాను. మీ తాత సాక్షాత్తూ విశ్వకర్మ అవతారమేనని చెప్పుకొంటారు. మీ ఇంటిలో ఎన్నెన్నో వింత వస్తువులు ఉన్నాయని విన్నాను. వాటిని చూడాలని నా కోరిక. చూపగలవా?!" అడిగాడు కందర్పుడు.

**గుండెల మీద చేయి వేసుకుని..**

"మా తాతకు తెలిస్తే నా తల తీస్తాడు" అని చెప్పింది.

"మనసుంటే మార్గముండదా?! ఇంత దయగల దానివి ఈమాత్రం సాయం చేయలేవా" అంటూ కన్ను గిలిపాడు కందర్పుడు.

**దాంతో మరింత తబ్బిబ్బుపడింది సుభద్ర.**

"ఒక పనిచేయండి. రాత్రి పొద్దుపోయేదాకా ఓపిక పట్టండి. ఆ తరువాత మనం తాత గదిలోకి వెళ్లవచ్చు" అని చెప్పి, కందర్పుణ్ని తన గదిలోకి తీసుకుపోయింది.

అన్ని పనులూ పూర్తిచేసి, తాళపుచెవులు దొంగతనంగా తీసుకువచ్చింది. కందర్పుని తీసుకుని, వింత వస్తువులున్న గదిలో ప్రవేశించింది.

"నేను, మా తాత కాకుండా ఈ గదిలోకి వచ్చిన మూడోవ్యక్తి మీరే" అన్నది సుభద్ర.

"నిజమా!" అంటూ ఆమె భుజాలమీద చేయివేసి, అక్కడున్న విశేషాలన్నీ ఒక్కటొక్కటిగా చూడసాగాడు కందర్పుడు. చివరగా అతడు అన్వేషిస్తున్న తోలుజింక కనిపించింది. దీపపు వెలుగులో పరిశీలించి చూడగా దానిపై ఒక శాసనం ఉంది. అందులో..

'ఈ తోలుజింక కుడిచెవిలోఉన్న బిరడా తీసి, నోటితో గాలి పూరించాలి. అప్పుడిది గుర్రంలా లేచి నిలబడుతుంది. మళ్లీ బిరడా బిగించి, దీనిని అధిరోహించాలి. కుడి, ఎడమలకు ప్రయాణించడానికి దీని చెవులే మీటలుగా పనిచేస్తాయి. నెత్తిమీద ఉన్న సీలను కుడికి, ఎడమకు తిప్పడం ద్వారా పైకి, కిందికి కూడా ప్రయాణించవచ్చు..' అని రాసి ఉంది.

జింకను తిరిగి అక్కడే పెట్టేసి, సుభద్రవైపు తిరిగాడు కందర్పుడు. ఆమె చిబుకాన్ని కుడిచేతి చూపుడువేలితో ఎత్తిపట్టుకుని, చూపులో చూపు నిలిపి..

"నీకు నామీద ఎంత అనురాగం లేకపోతే.. ఇంత విలువైన వస్తువులను నాకు చూపిస్తావు?! దీనికి ప్రతిఫలంగా నీకేం ఇవ్వగలను?! నా ప్రియపత్నిగా చేసుకుంటానని బాస చేస్తున్నాను. నన్ను అంగీకరిస్తావు కదూ!" అన్నాడు.

ఆమె సిగ్గుపడి కన్నులు వాల్చింది. అతడామె అధరాన్ని చుంబించాడు. మరో అడుగు ముందుకు పడకముందే ఇద్దరూ విడివడ్డారు.

"సుభద్రా! మా తల్లిదండ్రులను ఒప్పించి కానీ, నిన్ను చేపట్టలేను. ప్రస్తుతానికి మన ప్రేమచిహ్నంగా ఈ తోలుజింకను నాతో తీసుకుపోతున్నాను. మీ తాతకు అనుమానం రాకుండా ఉండేందుకు అచ్చంగా దీనిలాగే ఉండే మరోజింక తయారుచేయించి పంపిస్తాను" అని చెప్పాడు కందర్పుడు.

ఏదో మత్తు జల్లిన దానిలా ఏమీ మాట్లాడలేక పోయింది సుభద్ర. ఆమె చూస్తుండగానే జింకను పూరించి, గాలిలోకి ఎగిరి చీకట్లో కలిసిపోయాడు. ఎవరికీ తెలియకుండా, ఒక శిల్పిచేత ఆ జింకకు నకలు తయారుచేయించి, సుభద్రకు అందేలా చేశాడు. అనంతరం తన ఉపాధ్యాయునికి ఆ జింకను చూపించి..

"ఆర్యా! మీ అనుగ్రహం వల్ల నేను తలపెట్టిన కార్యం సఫలమైంది. హిమాలయాలకు ఆవల ఉన్న దేశాలను చూసి రావాలని అనుకుంటున్నాను. ఒక్కమాసంలోగా తిరిగివస్తాను. నేను వెళ్లిన తరువాత మా తల్లి దండ్రులు బెంగపెట్టుకోకుండా మీరే చూసుకోవాలి" అని కోరాడు.

మరునాడే చీకటిపొద్దున కొన్ని ఆహార పదార్థాలను మూటగట్టుకుని తోలుజింకను పూరించాడు.

దానిని అధిరోహించి.. 'జయ పరమేశ్వరా!' అంటూ మర తిప్పాడు. వెంటనే జింక ఆకాశంలోకి ఎగిరింది. కందర్పుడు ఉత్తరాభిముఖంగా ప్రయాణించసాగాడు. గరుత్మంతుని కంటే వేగంగా జింక ఎగురుతున్నది. చిన్న కుదుపుకానీ, ప్రయాణపు బడలిక గానీ లేవు. మధ్యాహ్న వేళకు హిమాలయాలకు చేరి, అక్కడ కొంతసేపు విశ్రమించాడు. మళ్లీ జింకనెక్కి మరింత ఉత్తరానికి పోయాడు. హిమాలయాలకు ఆవలివైపు అనేక పర్వతాలు, అడవులు దాటాడు.

మరొక్క జాములో సాయంత్రం కానుందనగా, అశేష జనవాహినితో నిండిన మహాపట్టణాన్ని గగనతలం నుంచి చూశాడు. ఊరి బయటనే కిందికి దిగి, తోలుజింక ఎడమచెవి బిరడా తీయగానే.. గాలిపోయి, కుంచించుకు పోయింది. దానిని చుట్టచుట్టి చంకలో పెట్టుకుని పట్టణంలో ప్రవేశించాడు. పది అడుగులు నడిచాడో లేదో రక్షకభటులు అడ్డం వచ్చారు.


"ఎవరు నువ్వు? ఏ దేశం వాడివి? సుంకం చెల్లించకుండా పట్టణంలోకి రావడానికి వీల్లేదు" అన్నారు.

కందర్పునికి వాళ్ల భాష అర్థం కాలేదు. అతడేదో చెప్పబోయాడు. అంతలోనే.. "వీడు తోలు కూడా తీసుకు వస్తున్నాడు. దీనికి వేరుగా సుంకం కట్టాలి. పదవయ్యా! కొత్వాల్ వద్దకు" అంటూ తోలుజింకను లాక్కుని, మెడమీద చెయ్యివేసి ముందుకు తోశారు.



## ఇకమతులోడి దగ్గర పైసలు కొట్టేయబోయి ఈపు సాపు చేసుకున్న దొంగోడు

ఎ ఒక ఊర్లె ఒక ఇకమతులోడు ఉంటుండె. బమ్మిని తిమ్మిజేసుట్ల.. తిమ్మిని బమ్మిజేసుట్ల ఆనసోంటోడు ఆ సుట్టుపక్కల నూరు మైళ్ల దాంక బాణమేశినా కనిపియ్యడు. ఆల్లింట్ల దేవుని పండుగుందని అత్తగారిని, సుట్టాలను అందరిని విలిశి.. పండుక్కు మ్యాకపిల్లను కొనుక్కద్దమని పక్కూరు సంతకు వోయిండు. ఆడ ఏమి దెల్వనోని లెక్క ఎడ్డెడ్డిగ మాట్లాడుకుంట.. మంచి మ్యాకపిల్లను అగ్వసగ్వకు గొన్నడు. ఈని ఎడ్డీర్కం జూసి.. పాపమని తక్వ ధరకే మ్యాకపిల్లను అమ్మిండు సావుకారి. ఈడు అంగట్లకు అచ్చినప్పటి సంది.. మర్లివోయెదాంక, ఈని కావలే గాశిండు ఓ దొంగోడు. అగ్వల మ్యాకపిల్ల దొర్కిందన్న మురిపెంల ఆడీడ దిరిగి ఆల్శం జేసిండు. ఇంటికి మర్లెవారకు పొద్దుగూక వట్టింది. అడివిలకెల్లి వోవాలె! దొంగలుగిట్ల ఉంటరని జెల్దిజెల్దిన నడువ వట్టిండు. నట్టనడిమిట్లకు వోంగనే, ఈని కోసమే సూత్తున్న దొంగోడు శెట్టు సాటుకెల్లి అచ్చి ఎదురంగ నిలుసున్నడు. నడుముకు బెల్టు, డబ్బాల్‌డబ్బాల లుంగీ, శేతుల గుత్పకట్టె.. ఆన్ని సూడంగనే ఇకమతులోనికి ఇషయం అర్తమయ్యింది. ఇకమతుతోని ఎట్లనన్న తప్పిచ్చుకోవాలని.. "ఏందన్న.. ఈ అడివిల ఏం జేత్తున్నవన్న?" అంట ఎడ్డిఎడ్డిగ అడిగిండు. దానికి ఆ దొంగోడు.. "కనిపిత్తలేదారా? నేను గజదొంగ గంగులును. నఖ్రాల్ జెయ్యకుంట నీకాడున్న పైసలు, మ్యాకపిల్ల, మెడలున్న కంటె, పెయ్యిమీదున్న బట్టలు అన్ని దీశి ఆడవెట్టి.. ఎన్కకు మర్లకుంటవో! లేదంటె గుత్పకట్టె జూశినవ్ గదా! ఇయ్యరమయ్యర జోపుత" అనుకుంట.. సుట్ట ముట్టిచ్చుకొని నిలుసున్నడు. దొంగోడు శేరైతే మనోడు సవశేరాయె.. ఆడు జెప్పినట్టే మ్యాకపిల్లను దించి శెట్టుకు గట్టేశిండు. కీసలకెల్లి ఆయిన్ని పైసలు దీశి కింద వోశిండు. పెయ్యిమీదున్న కంటె.. ఎండి కడెం దీశి ఆని కాళ్లకాడ వెట్టిండు. "అన్నా! సలి వెడ్తాంది.. ఇంట్ల అత్తగారోల్లున్నరు. పెయ్యిమీద బట్టల్లేకుంట వోతె పురాత ఇజ్జత్ వోతది. జర బట్టలుండనియ్యరాదు" అంట బతిమిలాడిండు. 'పుక్యానికె బంగారం, ఎండి, మ్యాక అచ్చినయి.. పాత బట్టలుంటేంది? లేకుంటేంది?' అనుకొని.. "గట్లనే తియ్యి" అని.. అన్ని సదురుకొని ముల్లె గట్టుకోవట్టిండు. అంతట్లకే మన ఇకమతులోడు.. "అన్నా! నువ్వు సూత్తె మంచోని లెక్క గొడుతున్నవ్. సంతకచ్చి ఏం దీస్కపోకుంటె ఎడ్డోడనుకుంటరు. నీ గుత్పకట్టె కొత్తగనె ఉంది గద. నాకియ్యరాదే" అంట ఎడ్డెడ్డిగ అడిగిండు. ఎడ్డోనితోని ఏమైతదని.. "ఇగవటు" అని గుత్పను ఇసిరేశిండు. కట్టె అందుకోంగనే.. మర్లేశి దొంగోన్ని ఇయ్యరమయ్యర జోపుడు వెట్టిండు. "అయ్యా.. అవ్వా.. సత్తిన్రో!" అనుకుంట.. అన్ని ఆన్నే వారేశి, చెంగోబిల్ల అనుకుంట ఉరికిండు తెలివితక్వ దొంగోడు. ఈని ముల్లెనే గాక దొంగోని ముల్లెగూడ సదుర్కోని ఇకమతులోడు అత్తగారోళ్ల ముంగట రుబాబుతోని ఇంటికి జేరిండు.



# ప్రతీ పూట.. అదే పాట!

ఎ అన్ని రుతువుల్లోనూ చలికాలమంటే ఇష్టం. వణికించే వాతావరణంలోనూ అలవాటు ప్రకారం ఉదయం ఆరు గంటలకే నిద్రలేచే వాళ్లం. పుష్య మాసపు చలిగాలి ఒంటికి తాకి, చెవులకు సోకి వెళ్తుంటే.. ఒక్కోసారి హాయిగా అనిపించినా, ఎక్కువసార్లు భయపెట్టేది. మార్గశిరంలో అమ్మ ధనుర్మాస వ్రతాన్ని పాటించేది. తెల్లవారుజామున మూడున్నరకే నిద్రలేచి వెళ్తూ, తను కప్పుకొన్న దుప్పటి తీసి నాకూ, ఇంకొకటి అక్కకూ కప్పేది. పరిచితమైన అమ్మ స్పర్శతో, మరింత వెచ్చగా, హాయిగా.. అమ్మకు దగ్గరగా జరిగి, తన పొట్టలో ముడుచుకుని పడుకున్న అనుభూతి కలిగేది. పదేళ్ల వయసులోనూ మాకు స్వెటర్స్ ఉన్న జ్ఞాపకం లేదు. తల పైనుంచి చెవుల మీదుగా నడుము కిందిదాకా వేలాడేట్టు మెడ దగ్గర ముడివేసి హరికంఠం కట్టేవారు. తెల్లవారుజామునే అన్ని పనులు పూర్తిచేసినా కూడా.. అమ్మలో అలసట కనిపించేది కాదు. నేను, అక్క బడికి వెళ్లేటప్పుడు ఆ నెల రోజులూ బియ్యం, పెసరపప్పు, బెల్లం, మిరియాలు, జీలకర్ర వేసి వండిన పొంగలి తినేవాళ్లం. లేవగానే పెరడంతా తిరుగుతూ.. 'హ! హ!' అనుకుంటూ నోళ్లు తెరిచి, చలికి నోట్లోంచి తెల్లని పొగలు వస్తుంటే ఆనందించేవాళ్లం. అంత చలిలోనూ మా బావినీళ్లు గోరువెచ్చగా ఉండటం ఆశ్చర్యం కలిగించేది. మండువేసవిలో మిట్ట మధ్యాహ్నం పూట బావిలో నీళ్లు చేదితే.. కొత్త కుండలో నీళ్లలా ఎంతో చల్లగా ఉండటం కూడా అబ్బురపరిచేది. చలికాలం సాయంత్రాలు ఇప్పటికీ నానమ్మ బాగా గుర్తుకొస్తుంది. కొంచెం చీకటి పడగానే ఆమె దక్షిణపు మనసాలలో ఉన్న కుంపటి రాజేసేది. అన్నట్టు, ఈ కుంపటి గురించి కొంత చెప్పాలి. అది బొగ్గుల కుంపటి కాదు. మట్టితోచేసిన పూలకుండీ లాంటిది. దానిలో పిడకలు ఉండేవి. ఇంట్లో ఎప్పటికీ నిప్పు ఆరకుండా ఉండటానికి అన్నమాట. రాత్రి నన్నూ, అక్కనూ ఆ కుంపటి ముందు కూర్చోబెట్టుకునేది నానమ్మ. తన చేతులను కుంపటికి కొంచెం పైన పెట్టి ఆ వెచ్చని చేతులతో మా చెంపలను కాపేది. నానమ్మ గొంతు శ్రావ్యంగా ఉండేది. పాటలు పాడుతూ రోజూ ఒకే కథ చెప్పేది. అయినా వినేవాళ్లం. ఓ దేశాన్నేలే రాజుకు ఏడుగురు కూతుర్లు. ఓ రోజు రాణిగారి పూజ కోసం ఏడుగురూ పొన్న పూలు కోసుకుని రావడానికి వెళ్తారు. మిగిలినవాళ్లంతా కలిసి అందరిలోకి ఆఖరి పిల్లను కావాలనే చెట్టు మీద వదిలేస్తారు. అంతలో పులి వచ్చి ఆ పిల్లకేసి గాండ్రించి చూస్తూ ఉంటుంది. పిల్ల ఏడుస్తూ.. 'దింపనైనా దింపు.. మింగనైనా మింగు' అంటుంది. ఆ పులికి రెండోదే నచ్చి అదే చేస్తుంది. ఆ మింగడంలో పిల్ల చిటికెన వేలు కిందపడిపోయి, కొన్నాళ్లకు ఓ జంగమయ్యకు దొరుకుతుంది. దాన్ని శొంఠి కొమ్ము అనుకుని ఇంటికి తీసుకెళ్లి భార్యకు ఇస్తే.. ఆమె దాన్ని సర్కటాల కుండలో వేసి మూతపెడుతుంది. ఓ రోజు తలనొప్పికి శొంఠి కొమ్ము అరగదీసి రాయమంటూ భార్యను అడగగా.. ఆమె వెళ్లి చూస్తే, అందులో ఒక అందమైన అమ్మాయి కనిపిస్తుంది. వాళ్లు ఆ పిల్లను పెంచుకుంటారు. జంగమయ్య తన వీపుపై ఆ పిల్లను కట్టుకుని, జోలెలో అడుక్కు తింటూంటే.. ఆ పిల్లే పాటలు పాడుతుంది. రెడీమేడ్ సింగర్ దొరికిందని అతను సంతోషంగా మరింతగా అడుక్కు తింటాడు. ఓ రోజు రాజమందిరం ముందు నుంచి వెళ్తూ ఉండగా.. ఆ పిల్ల గుర్తుపట్టి, సిన్మా క్లయిమాక్స్ సీన్లో హీరోయిన్‌లా పెద్ద గొంతుతో 'రావా! మొరవినవా!' అంటూ దేవుణ్ని నిలదీస్తూ పాడేసరికి, రాణీగారు గుర్తుపట్టి కోట గుమ్మం దాకా పరుగెత్తి, తన కూతుర్ని తాను తెచ్చుకుంటుంది.